# జ్ఞాన కిరణాలు



## సద్గురు శ్రీనాన్నగారి సహస్ర సూక్తులు



మాకు కూడా పేరాశ ఉంది అనిపిస్తుంది. కృష్ణుడు గీతలో కష్టపడి సాధన చేసి మోక్షం సంపాదించుకోవాలి అని చెప్పాడు. అది final. మాకేమో మీరు కష్టపడకుండా ఇచ్చేయాలి అనిపిస్తుంది. మీరు రాసుకున్న powder చెదరకుండా, ఒంటికి చెమట పట్టకుండా, సర్జరీ లేకుండా ఇచ్చేయాలి అనిపిస్తుంది. సాధన పేరుమీద మీరు effort చేసినప్పుడు ఇంతోకొంత pain వస్తుంది. ఆ pain కూడా ఇవ్వకుండా అక్కడికి తీసుకుపోవాలి అన్నది మా పేరాశ.

- గీతలో పరమాత్మ అంటాడు: 'ఆ బ్రహ్మానందం కోసం మీ చిన్న చిన్న అల్పమైన చిల్లర చిల్లర ఆనందాలు, సంతోషాలు విడిచి పెట్టలేరా?'
- సత్తురూపాయి చెల్లదు అని చెప్పినా కొత్తరూపాయి వచ్చేవరకు సత్తురూపాయి పడేయరు. కొత్తరూపాయి ఇస్తేనే పడేస్తారు. అలాగే సత్యం తనంత తానుగా వ్యక్తం అయ్యేవరకు నిజంకాని దాన్ని నిజం అనుకుంటూనే ఉంటారు.
- భగవంతుడి కంటే మనను ఎక్కువగా ప్రేమించేవారు లేరు.
- శరీరం లో అనారోగ్యం, మనస్సులో అశాంతి ఉన్నవారు 'అచ్యుత, అనంత, గోవింద' అనుకుంటూ ఉండండి.
- యజమాని చెబితేనే కుక్క తప్పుకుంటుంది లేకపోతే ఇంటికి వచ్చిన వారిమీద అరిచి కరిచేస్తుంది. మాయ ఈశ్వరుని చేతిలో ఉంది. మనం మాయ చేతిలో ఉన్నాం. ఈశ్వరుని ఆశ్రయిస్తేనే మాయ దారి ఇస్తుంది.
- ఏది తెలుసుకోవటం వల్ల అన్నీ (జన్మరహస్యం, కర్మరహస్యం) తెలియబడుతాయో అదే బ్రహ్మం. అట్టి బ్రహ్మన్ని తెలుసుకో అర్జునా! అంటాడు పరమాత్మ.
- పెద్ద బండరాళ్ళ వంటి మన వాసనలు ఈశ్వరానుగ్రహం అనే ప్రేమప్రవాహంలో కొట్టుకు పోవాలి కాని మనం ఎంత? మన తెలివెంత?
- శరీరంలో వస్త్రధారణలో ఆడంబరం లేకుండా ఉంటే సరిపోదు. మనస్సులో కూడా ఆడంబరం లేకుండా ఉండాలి. అప్పుడు వాడిని జ్ఞానం వరిస్తుంది.
- భగవాన్ అన్నారు: దేహాభిమానంతో వచ్చిన నన్ను నిరభిమాన స్థితికి తీసుకు వచ్చావయ్యా అరుణాచలా! నువ్వు దేహాన్ని చంపవు; దేహబుద్ధిని చంపి ఆత్మబుద్ధిని, ఆత్మనిష్టను ప్రసాదిస్తావు.
- పేకాట అలవాటు ఉన్నవారు ఇంట్లో ఉందామనుకున్నా ఎవరైనా సైగ చేస్తే పెకాటకు వెళ్లి పోతారు. అలాగే వాసన ఉన్నంతకాలం మనస్సు హృదయంలో ఉండదు; బయటకు వెళ్లి పోతుంది.
- నేను యొక్క వాడకం పెరగటం వల్లే దుఃఖం అశాంతి వస్తున్నాయి.
- లోకంలో ఉన్న ఆకర్షణలన్నీ తట్టుకొని మన కాళ్ళ మీద మనం నిలబడినప్పుడు ఆత్మజ్ఞానం వస్తుంది.
- స్తుతించే వారి పక్కనే నిందించే వారు ఉంటారు. కాబట్టి లోకంతో అనుబంధం తగుమాత్రంగా ఉండాలి.

- ఇతర విషయాలను తెలుసుకునేదంతా సాపేక్షం. మనం ఎవరో మనం తెలుసుకోవటం ఆత్మజ్ఞానం. మనం కాని గొడవలన్నీ బయటకు తోసేస్తే ఉన్నది ఉన్నట్లు తెలుస్తుంది.
- Organization అనేది septic tank వంటిది అన్నారు ఒక మహాత్ముడు. అంటే ఒక organization పెట్టి ఏదో activity create చేయటం వల్ల జ్ఞానం రాదు. ఎవరికి వారు వివేకంతో విశ్లేషించి విచారించి తరించాలి.
- కష్టపడేవాడు దారిద్ర్యం రావాలి అనుకోడు. ధనం కోసమే కష్టపడతాడు. అలాగే ఈ ఆధ్యాత్మిక మార్గంలో అభివృద్ధిలోకి రావటం మానేసి గొప్పల కోసం తిప్పలకోసం తిరగటం అనేది దారిద్ర్యం కోసం కష్టపడటం లాంటిది.
- మనం అందంగా లేక పోయినా beauty parlour కు వెళ్ళితే అందంగా తయారు చేసేస్తారు కాని హృదయ సౌందర్యం కావాలంటే మాత్రం గురువు పాదాలను ఆశ్రయించ వలసిందే.
- గీతలో పరమాత్మ అన్నాడు: ‘ నీ సొంతబుద్ధితో పొరపాట్లు చేసినా పర్వాలేదు’.
- గీతలో పరమాత్మ అన్నాడు: ‘మీరు ఏ బట్టలు కట్టుకొని ఏ ఆశ్రమంలో ఉన్నా రాగద్వేషరహితుడు మామూలు సన్యాసి కాదు, నిత్య సన్యాసి’.
- చెడ్డ స్నేహాలే దారిద్ర్యం. మంచి స్నేహాలే ఐశ్వర్యం.
- రూపాయి కాగితాలతో వచ్చిన చుట్టానికి coffee కాసి ఇవ్వడం ఎటువంటిదో చిల్లర విషయాలకి ఈ మానవ దేహం ఉపయోగించటం అటువంటిదే.
- శంకరాచార్యులు అన్నారు: ‘రాగద్వేషాలు పక్కకు పెట్టి చదివితే శాస్త్రం తన హృదయం మనకు ఇస్తుంది’.
- వాల్మీకి అన్నాడు: ‘రామా నేను రామాయణం వ్రాయటం వల్ల నీకు వైభవం రాలేదు. నీ తేజస్సు, నీ ఓజస్సు, నీ సహనం, నీ కళ్యాణగుణాలు, నీ వైభవం వల్లే నీవు సృష్టికి తెలియబడ్డావు’.
- అద్వైతాన్ని నీ చొక్కా జేబులో కాదు, నీ మనస్సు అనే జేబులో పెట్టుకో. అలా పెట్టుకుంటే వైరాగ్యం వస్తుంది, చెత్త నొల్లుకోవు, reaction లేకుండా జీవిస్తావు.
- తపస్సు అంటే: మనస్సుని క్రమశిక్షణలో పెట్టుకునే ప్రతి పని, గొప్పలకు వెళ్ళకుండా మీ పని మీరు స్వార్థం లేకుండా చేసుకోవడం, అహంభావం వ్యక్తిభావం లేకుండా మాట్లాడటం, అసత్యంతో ఉన్న తాదాప్యం తగ్గించుకోవడం.
- charles dickens అన్నాడు: ‘కష్ట పడితే ఎందుకు రాదు?’ అంటే కష్టపడకుండా ఏది రాదు. ఎంతోకొంత కష్టపడకుండా లౌకిక విషయాలే ఏమి రావు మరి స్వర్గరాజ్యం ఎలా వస్తుంది? అని charles ఉద్దేశ్యం.
- బ్రహ్మనిష్ఠ కలిగినవాడు కళ్ళు మూస్తే వాడిని వాడు చూసుకుంటాడు. కళ్ళు తెరిస్తే మనం ఎవరమో, ఎవరిగా ఉన్నామో చూపిస్తాడు. వాడు దేహం ధరించి ఉండటమే లోకానికి అనుగ్రహం.

- ఆరోగ్యం కోసం హితం చేసుకొని doctor ఇచ్చిన బిళ్ళలు చేదుగా ఉన్నా మింగుతారు కదా. అలాగే మీకు కష్టమైనా భగవంతునికి ఇష్టమైన పనులు ప్రీతిగా చేయండి. అప్పుడు ఆయన మీ క్షోభ స్వీకరించి మోక్షం ప్రసాదిస్తాడు.
- భక్తి పేరు చెప్పి మనమంతా స్వార్థం పెంచుకుంటున్నాం. ఇంతవరకూ ఏ స్వార్థపరుడికి జ్ఞానం రాలేదు, వచ్చే అవకాశం లేదు.
- అభ్యాస వైరాగ్యాలతో అలవాట్లు తొలగించు కోవాలి అంతేగాని పుస్తకాలు చదివి కుస్తీపట్టటం వల్ల అవికూడా కుస్తీ పట్టి మనలను పడగొట్టేస్తాయి.
- ఆసక్తి విడిచి పని చేయాలి. మనలో పాపం లేకపోతే, బుద్ధిలో దోషం లేకపోతే దేనిమీదా ఆసక్తి రాదు.
- మనస్సులో అల్పత్వం, శరీరానికి సోమరితనం - ఈ రెండూ రానివ్వకూడదు. ఇవి ఉంటే ఆధ్యాత్మికం మాట వదిలేయండి, భౌతికంగా కూడా వికాసం రాదు.
- భగవాన్ గోచి పెట్టుకునేవారు. ఆయనకు ఉన్న సుఖం ఎవరికి ఉంది? ధనవంతుడికి ఆ సుఖం ఏది చెప్పండి? ఆయనలా మనం గోచి పెట్టుకుంటే మనకు జ్ఞానం రాదు. అదొక అంతస్థు.
- ఇతరుల కంటే మీలో ఏదైనా ప్రత్యేకత ఉందనుకుంటే అదే మీ పతనానికి పునాది.
- ఆచార్యులవారు అన్నీ మార్గాలకు భాష్యాలు వ్రాసి అద్వైతాన్ని బోధించినప్పటికీ భక్తి మార్గానికి మించిన ఉత్తమ సాధన లేదన్నారు. అయితే స్వస్వరూప అనుసంధానమే నిజమైన భక్తి అన్నారు.
- దేహానికి వచ్చిన రోగాన్ని భరించగలం కాని మనస్సుకు వచ్చిన అశాంతిని భరించలేము. కారణం రోగం కన్నా అశాంతి అంత బలీయమైనది.
- ఎవరైనా తోచినట్లు మాట్లాడుతూ ఉంటే 'నీ మనస్సు నోల్లుకునేదంతా జ్ఞానమా?' అంటారు భగవాన్.
- దేవుడు కల్పించిన గొడవలు కాక దేవుడి పాదాలను పట్టుకొని ఉంటే మనస్సు కల్పించుకున్నవన్నీ నశిస్తాయి.
- మీకు 100 రకాల సిద్ధులు ఉన్నాయి అనుకోండి కాని శాంతి లేదనుకోండి, ఈ సిద్దులన్నీ ఏమి చేసుకుంటారు?
- నీ దేహం ఎక్కడ ఉన్నది అనేది అప్రధానమైన విషయం. ఎక్కడ ఉన్నా జ్ఞానసముపార్జన చేయవచ్చు.
- 'నేను ప్రారబ్ధం అనుభవిస్తున్నాను' అనుకునేవాడు లేకపోతే, ఆ ప్రారబ్ధం మిమ్మల్ని ఏమీ చేయదు.

- సంక్రాంతి దేశమంతా జరుపుకునే జాతీయ పండుగ. సంక్రాంతి రోజు నుండి వెలుగుకి ప్రాధాన్యత పెరుగుతుంది. 'Live in the light of Peace'.
- ఏ ముఖంలో ఏ సరస్వతి ఉంటుందో చెప్పలేము. ఎవరు చెప్పినా మంచి మాటలు వినాలి.
- శ్రవణ, మనన, నిధిధ్యాస, ధారణ లేకుండా ధ్యానం రాదు. దానికి ఒక క్రమం ఉంది. ఆ క్రమంలో వెళితేనే సమాధి స్థితి కలుగుతుంది.
- అసూయ ఎలా పోతుంది? అంటే ఎవరో మనకు అపకారం చేశారు, తిట్టారు, కొట్టారు అనే భావన ఉన్నంతకాలం అసూయ రాకుండా ఉండదు.
- మనస్సు యొక్క స్థూల రూపమే శరీరం. శరీరం మనస్సు అంటూ రెండు లేవు. మనస్సు స్థూల రూపం ధరిస్తే అదే దేహం.
- యోగుల దగ్గరికి, మహాత్ముల దగ్గరికి వచ్చినప్పుడు తీర్పులు చెప్పకూడదు. రాముడి మీద తెర్పులు ఏంటి? మనం వారి దగ్గరికి నేర్చుకోడానికి వెళ్తున్నాం.
- నిజంగా భక్తి ఉన్న వాడికి ప్రాణాయామం తో పని ఏముంది? మనకు ఈశ్వరుని పాదాలయందు భక్తి కుదిరినప్పుడు, పొందవలసిన వస్తువు పొందాలి అనే జిజ్ఞాస కలిగినప్పుడు ప్రాణాయామాలతో పనిలేదు.
- మనకేదన్నా సుఖం వస్తే మనమే జుర్రుకుంటాం కాని దుఃఖం వస్తే అందరికీ పంచిపెడతాం. ఈ గారడీ, ద్వంద్వాలు అన్నీ మనస్సులో ఉన్నాయి.
- knowledge ని wisdom గా మార్చుకోడానికి వివేకం అవసరం. మనం చదివింది అనుభవంలోకి వచ్చినప్పుడే ఆ వివేకం నిలబడుతుంది.
- మనము పెద్దల్ని ఆశ్రయించకపోతే, జ్ఞానం సంపాదించడానికి ఏ ప్రయత్నం చేయకపోతే, మన శరీరాలు ఎద్దు శరీరాలులా పెరుగుతాయి కాని లోపల ఆత్మజ్ఞానం సున్నా.
- సత్యంలో స్త్రీ పురుష బేధం లేదు. ఈ బేధం మనస్సు వచ్చాక వచ్చింది. మనస్సు ఎంత నిజమో అదీ అంతే నిజం.
- మనం artificial గా పైకి వచ్చేద్దామన్నా అది నిలబడదు. natural గా normal గా growth ఉండాలి. అది నిలబడుతుంది.
- గీతాసారం ఏమిటంటే: నేను చేస్తున్నాను అన్న తలంపు లేకుండా చేయమని; ఈ నేను ని పక్కకు పెట్టి చేయమని. అలా నిష్ఠగా చేయగలిగితే, దేహగతమైన నేను యొక్క మూలంలో ఉండగలిగితే, ఆత్మజ్ఞానం కలుగుతుంది.
- భగవంతుడు మన హృదయంలో ఉన్నాడంటే ఏమి అనిపించదు. అదే చనిపోయాక వైకుంఠం వెళ్తామంటే శ్రద్ధగా వింటారు.
- సర్వజ్ఞుడు భగవంతుడు ఒక్కడే. జీవుడు కాదు. మనకు తెలియనిది తెలియదు అని చెప్పాలి.

- పుట్టింది చనిపోతుంది. పుట్టనిది చావదు. అది మన హృదయంలోనే ఉంది. నేను పుట్టాను అనుకునే ప్రతీవాడు చనిపోతాడు. నేను చనిపోతున్నాను అనుకునే ప్రతీవాడు మళ్ళీ పుడతాడు.
- ఏదైతే నేనుగా వ్యక్తం అవుతుందో ముందు దాన్ని doubt చేయాలి. doubt చేయకుండా దాన్ని shake చేయలేము.
- నిమిత్త మాత్రం భవ సవ్యసాచి: 'నేను ఎవరినైతే చంపేసి ఉంచానో, వారినే చంపు ఓ అర్జునా. పని నాది గౌరవం నీది' అన్నాడు పరమాత్మ.
- మనోగతమైన జీవితం అంతా false life ఎందుకంటే మనోగతమైన జీవితాన్ని భూతద్దం పెట్టి చూస్తే అంతా స్వార్థమే. Except Truth everything is created by the mind.
- సూది బెజ్జలోకి ఒంటెను పంపవచ్చు కాని ధనవంతుడికి మాత్రం జ్ఞానం అందించడం కష్టం.
- అద్దంలో ముఖాన్ని ఎలా చూసుకుంటారో, ప్రపంచాన్ని ఉపయోగించుకొని మీ లోపాలను చూసుకోండి. ప్రపంచం ఒక training ground.
- దుఃఖానికి వంద కారణాలు లేవు. దుఃఖ కారణం కతృత్వం. దుఃఖ కారణం నీ లోపలే ఉంది. అహం భావన రూపంలో దుఃఖం ఉంది. అహంభావాన నశిస్తే దుఃఖానికి అస్తిత్వం లేదు.
- అసలు బుద్ధి బాగు చేసుకోవాలని మీ ప్రయత్నం మీరు చేస్తుంటే, ఏ బుద్ధిని ప్రసాదిస్తే ఆత్మజ్ఞానం కలుగుతుందో అట్టి బుద్ధిని ఈశ్వరుడు అనుగ్రహిస్తాడు.
- ప్రపంచ విద్యలన్నీ దేహానికి comfort ఇచ్చేవి. ఆత్మవిద్య ఒక్కటే mind కి control తీసుకొస్తుంది.
- సత్యజ్ఞానాన్ని తెలుసుకోవడానికి ఈ దేహాన్ని ఉపయోగించాలి కాని మనం ఏడవటానికి శరీరాన్ని ఉపయోగిస్తున్నాము.
- ఇతరులు నిన్ను దుఃఖ పెట్టడం లేదు. నువ్వే నీ దుఃఖానికి కారణం. బ్రహ్మం లో Nonsense లేదు. Nonsense అంతా నీ creation.
- జ్ఞానికి ఇతరులు లేరు. అజ్ఞానికే ఇతరులు ఉన్నారు. ego కి ఇతరులు ఉన్నారు కాబట్టి ఇతరులు దుఃఖపడుతున్నారు అంటాం.
- నిజంగా దుఃఖం లేదు. నిజంగా ఉంటే అది నశించదు. అది కల్పితం. మనస్సు నశిస్తే అది కల్పించింది కూడా నశిస్తుంది. దుఃఖం కూడా నీ imagination.
- భగవంతుడు మీద్వారా ఏ పని చేయించాలి అనుకున్నాడో, మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా, మీరు కర్తని అనుకున్నా అనుకోకపోయినా, మీ శరీరం ద్వారా ఆ పని జరిగితీరుతుంది.
- ఇతర మహాత్ములు ప్రయాణం చేసినట్లు మీరు ఎందుకు చేయరు అంటే భగవాన్ అన్నారు: 'నేను ఎక్కడికి వెళ్ళినా నన్ను నేనే చూసుకోవాలి కదా'.

- మురుగనార్ అన్నారు: 'అందరూ ఇది వదిలేశాను అది వదిలేశాను అని వ్రాశారు' అంటే భగవాన్ అన్నారు: అసలు నాదంటూ ఏదైనా ఉంటే కదా వదలటానికి'.
- 'నేను పెళ్లి చేసుకోవద్దు అని మానలేదు. నా ప్రారాబ్ధంలో పెళ్లి లేదు అంతే' అని most natural గా భగవాన్ చెప్పారు.
- నన్ను నేను తెలుసుకోమంటున్నారు. ఎవరిని తెలుసుకోవాలి? అంటే 'నువ్వు ఎవరిగా ఉన్నావో వారిని తెలుసుకో' అన్నారు భగవాన్.
- 'Retire అయ్యాక నన్ను ఎక్కడ ఉండమంటారు' అని ఒకరు భగవాన్ని అడిగితే, భగవాన్ అన్నారు: 'నువ్వు ఎక్కడనుండి వచ్చావో అక్కడే ఉండు. అమృతత్వం అక్కడే ఉంది'.
- మస్తాన్ స్వామీ భగవాన్ బట్టలు బాగా ఉతికేవాడు. 'నీ విద్య నీకు అన్నంపెట్టలేదు కాని నాకు ఉపయోగపడుతున్నది. నువ్వు నా పని చేస్తున్నాను. నేను నీ పని చేస్తాను మస్తాన్' అని భగవాన్ అన్నారు.
- భగవాన్ అన్నారు: ' ఓ అరుణాచలా. నీవు నన్ను ఎలా పట్టుకున్నావు? నేను ఏ సాధనా చేయలేదు. జ్ఞానం ఎవరికో ఇవ్వబోయి నాకు ఇచ్చేశావేమో'.
- 'మా నాన్నకు తద్దినం పెట్టనా?' అని ఒకరు భగవాన్ని అడిగితే భగవాన్ అన్నారు: 'మా అన్న భావం పోతే తద్దినాలు లేకుండానే మీ నాన్న తరిస్తాడు. మా నాన్న అంటున్నావు కదా. ఆ 'మా' పోయేంత వరకు తద్దినాలు పెట్టు.
- రమణ జయంతికి కృష్ణభిక్షు 'మీ జన్మ తిథికి జయమగు గాక' అని పద్యం వ్రాసారు. 'ఇవేమి పద్యాలు? ఇలాంటి శవాలు ఇంకా మోయాలా?' అన్నారు భగవాన్. 'మీ కోసం కాదు మా కోసం' అన్నారు కృష్ణ భిక్షు.
- భగవాన్ అన్నారు: 'ఉన్నదాన్ని స్మరించు. లేనిదాని గురించి ఆలోచిస్తుంటే దేహానికి మనస్సుకి రెండిటికి అనారోగ్యం'.
- భగవాన్ అన్నారు: ' నిన్ను నువ్వు మర్చిపోవడం వల్లే ఈ సమస్యలన్నీ వస్తున్నాయి లేకపోతే ఏమీ లేదు'.
- భగవాన్ ప్రతీ మాట మనలను లోపలికి పంపడానికి మాట్లాడారు.
- యేసుక్రీస్తును ౩౦ రూపాయల లంచానికి పట్టించాడు అని మనం అంటాం కాని భగవాన్ అంటారు: 'వాడిని అందుకే నియమించాడు ఈశ్వరుడు'.
- భగవాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే ఒకటి రెండు సార్లు చెప్పి ఆ తర్వాత ఊరక ఉండేవారు. ఉండి 'ఏమి చేస్తాం వాసన అంత బలీయంగా ఉంది. మనం చెప్పినా అర్థం అవ్వనివ్వదు' అని ఊరకే ఉండి అనుగ్రహించేవారు.
- మనందరం హంతకులమే. మనం ఎవరిమో మనకి తెలీకపోవడమే మనల్ని మనం హత్య చేసుకోవడం.

- ‘ఉన్నదినలుబదిలో మంగళ శ్లోకం లేదేంటి?’ అని శాస్త్రిగారు అడిగితే, ఆయన్నే వ్రాయమన్నారు భగవాన్. ఎదోశ్లోకంలో కల్పుతాను అనలేదు. శాస్త్రిగారు కల్పుతానంటే వద్దనలేదు. ద్వైత సాంప్రదాయకులు దీన్ని భరించలేరు.
- బేధబుద్ధితో పని చేస్తే పుణ్యం వస్తుంది కాని జ్ఞానం రాదు. పుణ్యం వస్తే భోగాలు అనుభవిస్తారు. భోగాలు అనుభావించినప్పుడు వాసన పడుతుంది. ఆ వాసన వచ్చే జన్మకు సిద్ధం అవుతుంది.
- ఈ జన్మలో మన శరీరానికి వచ్చే రోగాలు పూర్వ జన్మల్లో మనం అనుభవించిన భోగాలే.
- భోగానికి ముగింపు ఉంటుంది కాని ఆత్మసుఖానికి ముగింపు లేదు. అది endless, permanent, undiluted happiness.
- అధికారం ఉన్నంతవరకూ Sir Sir madam madam అంటారు. అధికారం పోతే మొహం కూడా చూడరు. వారు పదవిని గౌరవిస్తున్నారు నన్ను కాదు అన్న వివేకం కూడా మనకు ఉండదు.
- జ్ఞాని తానుగా ఉంటాడు. అజ్ఞాని నేనుగా ఉంటాడు. జ్ఞాని ఉపాధి ద్వారా ఊహించలేని హద్దుల్లేని సహజమైన కర్మ జరుగుతుంది. మన రెండు కళ్ళు జ్ఞాని చేసే పని అందుకోలేవు.
- కృష్ణుడు కింది నుంచి పైకి వెళ్ళిన వాడు కాదు, ధర్మస్థాపన కొరకు పైనుంచి కిందికి వచ్చినవాడు. కృష్ణుని తో మనం పోల్చుకోకూడదు. కృష్ణుని మాటే శాసనం. అలా జీవిస్తే మనకు జ్ఞానం కలుగుతుంది.
- మన హిందూ ధర్మంలో పూజ తప్పించి శ్రవణ మననాలకు ప్రాముఖ్యత తగ్గిపోయింది. మన పీఠాధిపతులు జన సామాన్యానికి subject అందిచడం మానేసి ఎంత సేపూ social work చేస్తారేంటి?
- ప్రజలను ఉద్ధరిస్తాను అంటున్నావు. ముందు నిన్ను నీవు బాగుచేసుకో. నీకు ఇతరులు మిగిలితే అప్పుడు ఉద్ధరిద్దువుగాని.
- నీ మనస్సు నీ స్వాధీనంలో ఉంటే సృష్టిలో ఎంతమంది శత్రువులుగా ఉన్నా నీకు అశాంతి తీసుకురాలేరు.
- నిజమైన జ్ఞాని నిన్ను అనుగ్రహిస్తుంటే నీ ప్రక్కన కూర్చున్న వారికి కూడా తేలీకుండా జరుగుతుంది.
- చాలా మందికి జరుగుబాటుతనం వలన కోపం వస్తుంది. అది luxury.
- మనం పుట్టకముందు ఈ లోకాన్ని ఎవరు చూసారో మనం చనిపోయాక కూడా లోకాన్ని వాడే చూస్తాడు.
- కోలకకు శక్తి లేదు. శక్తి ఈశ్వరుడిది.
- కోరిక వల్ల వచ్చే ప్రమాదాలను లోతుగా అధ్యయనం చేస్తే ఆ కోరిక వచ్చినా అది withdraw అవుతుంది. ఆ time కి ఆ కోరిక ఒక్కటే నిజం అనిపిస్తుంది. అందుకే దానిగురించి లోతుగా అధ్యయనం చేయమన్నారు.
- మనకు జ్ఞానం రాదు, శాంతి రాదు అని ఏదో అనుకుంటాం- మనం అనుకునేవే మనకు అడ్డు వస్తున్నాయని మనకు తెలియదు.
- సోక్రటీస్ అన్నాడు: ‘ ఏ మనిషి ఏ తప్పు చేసినా తెలిసుండి చేయడం లేదు. తెలియక చేస్తున్నాడు’.

- ప్రపంచం మనస్సులో ఉంది. మనస్సు హృదయం నుండి వస్తుంది. మనస్సును హృదయంలోకి పంపాలి. దీనికి spiritual background కావాలి.
- సంతోషం వచ్చినా, దుఃఖం వచ్చినా, ఏ నేనుకి వస్తుంది అని ప్రశ్నించుకుంటే ఆ దుఃఖం, సంతోషం తగ్గిపోతాయి.
- బుద్ధుడి చివరి క్షణాల్లో ఆనంద్ తో అంటాడు: 'నువ్వు బుద్ధుని రూపాన్ని వదిలేయి; బుద్ధుని నామాన్ని వదిలేయి. ఆయన పొందిన నిర్వాణ స్థితి పొందటానికి కృషిచెయ్యి'.
- ఎప్పుడూ ఎవ్వరినీ రమణ భక్తులుగా చేద్దామని చూడలేదు. మీరు దుఃఖంలేని స్థితికి వెళ్ళాలని చూశాను. మనం happy గా లేనప్పుడు ఎవరి భక్తులం అయితే ఏంటి?
- బుద్ధుడు అన్నాడు: ' ఆనంద్ నీకు నిర్వాణసుఖం అందకుండా, నన్ను greatman అని అన్నా లాభం లేదు'.
- బుద్ధుడు perfect controller. control తప్పే మాట, ఆలోచన ఆయన life లోనే రాలేదు. ఆయన సవతి తల్లికి, భార్యకు, కొడుక్కు కూడా సన్యాసం ఇచ్చాడు. చివరకు రాజ్యానికి వారసుడు లేకుండా చేశాడు.
- రామతీర్థ అన్నాడు: 'నా shop లో gold తప్పించి ఇంకొకటి దొరకదు. వివేకానంద స్వామి సూపర్ మార్కెట్ లాంటి వాడు. అన్ని సమస్యలకూ పరిష్కారం చూబిస్తారు'.
- రామకృష్ణ మఠం స్థాపించినప్పుడు స్వామీజీ అన్నారు: purity, charity, selfless work, సామాజిక స్పృహ, తోటి మానవుల పట్ల ప్రేమ - ఇవి ఎంత కాలం ఉంటే అంతకాలం ఈ trust నిలబడుతుంది'.
- అంతర్యామిగా ఉండే ఈశ్వరుడు లోపలుండి మనం చేసేపని గౌరవాల కోసం చేస్తున్నామా లేక ఈశ్వరానుగ్రహం కోసం చేస్తున్నామా అని చూస్తూ ఉంటాడు.
- ఎవరి మనస్సు వారికి శిక్ష. మనస్సులో purity లేకపోతే అదే మనకు శిక్ష.
- ఎన్ని తలంపులు వచ్చినా రానివ్వు. దాని మందు నీ దగ్గర ఉండగా భయం ఎందుకు?
- ఈశ్వరునికి భిన్నంగా ఉన్నామనుకోవడం వల్ల మన చేతుల్లో ఏదో ఉందని అనుకుంటున్నాం. మన చేతుల్లో ఏదీ లేదని తెలిస్తే struggle ఆగిపోతుంది.
- కోరిక, కోపం,లోభం- ఈ మూడు నరక ద్వారాలు. మనం ఎప్పుడూ ఇలాగే ఉండాలి అనుకోవడం కూడా తృష్ణే. కోరికనే బుద్ధుడు తృష్ణా అని అన్నాడు.
- మనకు ఇవ్వడానికి ఏమీ లేకపోయినా, well-wishers గా ఉండచ్చు కదా. అలా ఉండటానికి డబ్బు ఎందుకు?
- ప్రపంచంలో ఉన్న మాయ అంతా డబ్బు లో ఉంది. ఎంత డబ్బు ఉన్నా సుఖం లోపల నుండి వస్తుంది కాని డబ్బు లోంచి రాదు.
- చిత్తం యొక్క మూలం తెలియకుండా తత్త్వం తెలియదు.

- జనక మహారాజుకి చదువు రాజ్యం అన్నీ ఉన్నాయి. కానీ అన్నీ ఉన్నాయని ఆయన అనుకోలేదు. వాటితో ఆయనకు తాదాప్యం లేదు. అందుకు ఆయన విదేహముక్తుడు అయ్యాడు.
- సత్త్వగుణం వల్ల బుద్ధిసూక్ష్మత వస్తుంది. సత్త్వగుణం నామం వల్ల వస్తుంది.
- లోపలికి వెళ్లినప్పుడు మనస్సుకు peace అంది, దాన్ని బయటకు వెళ్ళమన్నా అది వెళ్ళదు. దూడని నడిపించటానికి వెనకాల కర్రతో కొట్టచ్చు లేక ఎదురుగా పచ్చగడ్డి చూపించి తీసుకువెళ్ళచ్చు. పచ్చగడ్డి చూపిస్తే సులువుగా వస్తుంది.
- మనకు హృదయ గుహలోకి వెళ్ళడానికే freedom ఉంది.
- మన బుద్ధిని బాగుచేసుకోవాలనే బుద్ధి లేనప్పుడు దారి కనపడదు.
- 50% ఇసుక 50% పంచధార కలిపిపెట్టి చీమలను వదిలేస్తే ఇసుకని వదిలి పంచధార తినేస్తాయి. ఇసుక ఎందుకు ఉంది అని అడుగవు. అలాగే ప్రపంచం ఉన్నంత కాలం మంచి చెడు ఉంటాయి. వాటి గొడవ నీకెందుకు?
- కుటుంబ గౌరవం పాడుచేస్తుందని మీరాబాయి బంధువులు ఆవిడను నిందిస్తారు. అప్పుడు మీరా అంటుంది: ఈ గౌరవం అగౌరవం భగవంతుడు కల్పించిన విషయాలు. నాకు భగవంతుడు కావాలి కాని ఆయన కల్పించినవి వద్దు.
- ఈ చేతికి ఆ చేతి స్పర్శ ఎంత స్పష్టంగా తెలుస్తుందో, నీకు లోచూపు కలిగినప్పుడు గురువు చేసే పని అలా తెలుస్తుంది.
- అసలు గురువు రక్షణలో ఉన్నామని తెలిస్తే భయమేల? ముందు గురువుకు నమస్కారం పెట్టి తర్వాత ఈశ్వరుడికి పెట్టమన్నారు. అది గురువు యొక్క వైభవం. There is no higher truth than Guru.
- సజ్జన సాంగత్యంలో 100 కి 99 శాతం మంచి ఉంది; ఒక్క శాతం చెడ్డ ఉంది- parting లో దుఃఖం వస్తుంది.
- మీకు ఒకవేళ లారీడు దుఃఖం ఉన్నా, subject బాగా అర్థం చేసుకుంటే, ఇప్పుడే ఇక్కడే నించోను కూడా అక్కర్లేకుండా ఆ లారీడు దుఃఖం కాస్త లారీడు సుఖంగా మారిపోతుంది.
- గురువంటే శరీరం కాదు. కనుక శరీరం పోయినా ఆయనతో అనుబంధం continue అవుతుంది. కన్నుమూస్తే మన ఇంట్లోవారికి మనకి అనుబంధం పోతుంది. అవి కుండ సంబంధాలు. అవి dream stuff.
- భగవంతుడికి మనం వేరుగా ఉన్నాం అనే తలంపులోంచి అశాంతి వస్తుంది. ఆ వేరు బుద్ధివల్లే భగవంతుని సంకల్పాన్ని అంగీకరించలేము.
- లోకం, జీవుడు, దేవుడు- ఈ మూడు ఒక ముద్ద అయితే అప్పుడు ఆత్మసుఖం తెలుస్తుంది.

- కొంతమంది కృష్ణభక్తులంటారు: 'మాకు ముక్తి అక్కర్లేదు. భక్తి చాలు. ముక్తి సంగతి తర్వాత చూద్దాం. అసలు భక్తి యొక్క వైభవాన్ని చూడటానికి రెండు నేత్రాలు సరిపోవు'.
- గీతలో పరమాత్మ అన్నాడు: 'మీరు బ్రాహ్మిస్థితి ఇప్పుడే పొందండి. అలాకాకపోతే మీ శరీరం ఏదో ఒకరోజు చనిపోతుంది కదా, ఆ చనిపోయే రోజుకైనా పొందండి. మీరు వచ్చిన పని పూర్తౌతుంది'.
- మీరు గుడి కట్టడానికి డబ్బు కావాలి కాని మోక్షం పొందడానికి ఒక్క పైసా అక్కర్లేదు.
- అర్థం కానివాడికి వాదప్రతివాదాలు. హృదయంలో జ్ఞానం ఉన్నవాడికి వాగుడు ఉండదు. నోట్లో ముద్ద ఉన్నవాడు ఎవడూ వాగడు.
- పుట్టని దానికి (చైతన్యం) దుఃఖం లేదు. పుట్టిన దానికి (దేహానికి) దుఃఖం లేదు. మరి దుఃఖం ఎవరికి వస్తుంది? ఈ రెండిటి మధ్య జీవాత్మ ఉన్నాడు. వాడే సైతాన్. వాడిని శిలువ వెయ్యి.
- భగవాన్ చెప్పినవి చెప్పడం కాదు. ఆ పని చేయడానికి గ్రామోఫోన్ record లు ఉన్నాయి కదా. భగవాన్ చెప్పింది enjoy చేయడం ప్రధానం.
- Information is also service.
- ఒక రూపం నామం support తీసుకొని వెళ్ళేవారు బల్లకట్టు మీదనుంచి కాలువ దాటడం లాంటిది. రూపం నామం support లేని వారు direct గా ఈదుకొని వెళ్ళడం వంటిది.
- 'చావుపుట్టుకలతో సంబంధం లేకుండా, అదృష్ట-దురదృష్టాలతో సంబంధం లేకుండా నిజంగా జీవించాలి అనుకుంటే నిన్ను నీవు పోగొట్టుకో. నీకు నిజంగా ఉండాలని ఉంటే నిన్ను నీవు పోగొట్టుకో' అన్నారు భగవాన్.
- అసూయ వేరు, ఈర్ష్య వేరు. ఇతరుల్లో ఉన్న మంచి గుణాన్ని చెడ్డగా చెప్పడం అసూయ. ఇతరుల్ని చూసి ఓర్వలేక పోవడం ఈర్ష్య.
- ఏ నేనైతే దేహంతో తాదాప్యం పొందుతుందో దాన్ని murder చేస్తే నువ్వు పోవు, నువ్వు మిగులుతావు. అప్పుడు దేవతలు కూడా నిన్ను చూసి అసూయపడే స్థితి పొందుతావు.
- మనం ఏదో ఒకరోజు చనిపోతాం కదా కనుక చావుని కూడా గుర్తుంచుకోవడం మంచిది.





❖ జ్ఞానికి ఏది పగలో అజ్ఞానికి అది రాత్రి. అజ్ఞానికి ఏది పగలో జ్ఞానికి అది రాత్రి. ఇవన్నీ అక్షరసత్యాలు. మన పాడుబుద్ధికి అందవు.

❖ మనం ఏదో పెద్దవాళ్లము అనుకోవడం మన అమాయకత్వానికి, పొగరుబోతుతనానికి గుర్తు. మనం కేవలం నీడలం. నీడను చూసి దానికేవో తెలివితేటలు ఉన్నాయంటే ఎలా ఉంటుంది?

❖ పరిపూర్ణ పురుషుడు, ఏ వెలితి లేనివాడు భగవంతుడు ఒక్కడే. భగవంతుని లో ఐక్యం అయ్యేవరకు ఏదో బాధ వెంటాడుతుంది.

❖ ఏ వాక్యమైతే నీ స్వరూపాన్ని పట్టి ఇస్తుందో అదే ఉపనిషత్తు.

❖ జ్ఞాని మాటలన్నీ immortal words. మన శరీరాలకు చావు ఉందికాని జ్ఞాని మాటలకు చావులేదు. ఆ మాటలు చావులేని వస్తువు నుండి వచ్చాయి కాబట్టి వాటికి కూడా చావు లేదు.

❖ అదృష్టం-దురదృష్టం పుట్టినదానికే గాని పుట్టనిదానికి కాదు. subject అర్థం చేసుకోండి, తరించండి.

❖ జ్ఞానానికి మరో పేరు మంచితనం. మంచితనానికి మరో పేరు జ్ఞానం.

❖ మనం ఒంటరిగా ఉన్నప్పుడు ఒక రకంగా, సమాజంలో ఉన్నప్పుడు ఇంకో రకంగా ఉండటం correct state కాదు.

❖ Socrates ని 'మిమ్మల్ని చూడటానికి చాలామంది వస్తున్నారు ఎందుకు?' అని అడిగితే, ఆయన అన్నారు: 'నాకేమి తెలియదు అన్న సంగతి నాకు తెలుసు. అందుకే నన్ను చూడటానికి అంతమంది వస్తున్నారు' అని అన్నారు.

❖ Plato బాధపడేది ఏమిటంటే: సమాజంలో మంచివారు, సహృదయం సద్బుద్ధి ఉన్నవారు ఎవరూకూడా politics లోకి వెళ్ళటంలేదు. దీనివల్ల దేశం నష్టపోతుంది.

❖ మనకు తెలిసున్నది చెప్పచ్చు. తెలియనిది తెలీదు అని చెప్పాలి. తెలియనిది తెలుసునట్టు నటిస్తే అహంకారం లోపల పని చేస్తుందని అర్థం.

❖ కృష్ణకర్ణామృతం లీలాశుకుడు వ్రాశాడు. మరి రామకర్ణామృతం ఎవరు వ్రాశారు? అని రామకృష్ణప్రభ editor ని అడిగితే ఆయన నాకు తెలీదని ఆరోగ్యంగా చెప్పారు. అలా ఆరోగ్యంగా చెప్పగలగడం spiritual man యొక్క లక్షణం.

❖ హిరణ్యకశ్యపుడు 'దేవుడు ఎక్కడ ఉన్నాడు?' అని అంటే ప్రహ్లాదుడు 'దేవుడు ఎక్కడ లేడు?' అని అన్నాడు.

- భగవంతుడు ఎక్కడో మనం ఎక్కడో- ఇలా ఎంతకాలం ఉంటాం? ఆయన ఎక్కడో ఉన్నంత కాలం వేదన తప్పదు. ఎక్కడో ఉన్న ఆయన మన హృదయంలోకి వచ్చేస్తే చల్లదనం వచ్చేస్తుంది.
- day to day life లో కొంచం సహనంగా ఉండగలిగితే చాలా సమస్యలు మన effort లేకుండానే పరిష్కారం అవుతాయి.
- మహమ్మదీయ మతం మహమ్మద్, బౌద్ధమతం బుద్ధుడు స్థాపించారు. అయితే హిందూమతానికి founder లేడు. అది సనాతన మతం- అదొక జీవన విధానం.
- Goodness మానసిక ఆరోగ్యాన్ని, positive thinking ని, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుంది.
- అంతా భగవంతుడే అనుకుంటే జీవుడికి వికారం రాదు. అందరిలో మనం కూడా ఉన్నాం. అది మరచిపోకూడదు.
- ఒక గురువుగారు శిష్యుడితో ' మరి నేను చెప్తాను. నీకు అర్థం అవుతుందా?' అని అంటే శిష్యుడు అన్నాడు: 'నాకెలా చెబితే అర్థం అవుతుందో అలా చెప్పండి' అని అన్నాడు.
- ఒక realized soul ని ఆశ్రయించి హేళన కోసం కాకుండా, తెలుసుకోవాలన్న కాంక్షతో, వినయంతో, గౌరవంతో అడిగే ప్రశ్న పరిప్రశ్న అంటారు. అలా అడిగినప్పుడే వారికికూడా చెప్పబుద్ధి వేస్తుంది.
- మనం ఆధ్యాత్మిక ప్రయాణంలో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితులలోనూ tension రాకూడదు. నీ మీద పిడుగు పడినా చలించ కూడదు. అప్పుడు ఈశ్వరుడు interfere అవుతాడు.
- విషయానికి శక్తి లేదు. దానికి మనమే ప్రాణం పోస్తున్నాం, బలాన్ని ఇస్తున్నాం.
- 'ఏది నిజం కాదు' అని అనుకోవడం వల్లే అంత అద్భుతంగా ఉంటే, ఇక experience చేస్తే ఎంత బాగుంటుందో? నురగ త్రాగుతున్నాము. నురగ చెబుతుంది coffee రుచి ఎలాగుందో.
- భగవంతుడి మీద అకారణ ప్రేమ కలిగితే మోక్షానికి జానెడు దూరంలో ఉన్నట్లు.
- దేహగతాన్ని మనోగతాన్ని మైనస్ చేస్తే సృష్టిలేదు. తలంపులు లేనప్పుడు వచ్చేదే నిజమైన సుఖం.
- చదువు పూర్తైన తరువాత శిష్యుడు లోకంలోకి వెళ్ళాక ఎలా ప్రవర్తించాలో ఒక ఋషి చెబుతారు. అదే తిత్తరేయోపనిషత్తు. ఆ chapter ఆచార్యుల వారికి చాలా ఇష్టం.

- Truth ని realize చేసేంతవరకు సర్వకాల సర్వావస్థలలో వినయాన్ని విడిచిపెట్టకు. వినయం కూడా సంపదే. నీ సంపద నీవెలా కాపాడుకుంటున్నావో అలాగే వినయాన్ని కాపాడుకో.
- జయం వచ్చినప్పటికంటే అపజయం వచినప్పుడే mind లోపలికి ఎక్కువ withdraw అవుతుంది. అపజయం నీ mind ని deepen చేస్తుంది. అపజయం వలన బాహ్యంగా fail అయినా spiritual గా అభివృద్ధి వస్తుంది.
- Be good అనేది సహజం అవ్వటానికి కొంత ప్రయత్నం అవసరం. ఇవాళ ప్రయత్నం చేస్తే ఇవాళే సహజం అవ్వదు. time కూడా కలిసి రావాలి.
- ఈ goodness, badness ఇవన్నీ సాపేక్షిక పదాలు. ఏ సాపేక్షిక పదానికి కూడా independent existence ఉండదు. ఒక పదార్థం లేక వస్తువు లేక వ్యక్తి మీద ఆధార పడిఉంటాయి. Absolute truth కాదు కేవలం పదాలే.
- భగవాన్ అన్నారు: ఆత్మవిశ్వాసం, ఆత్మజ్ఞానం, ఆత్మసంయనం- ఇవే జీవితానికి అవసరాలు. ఇవి తప్పించి ఎన్ని అవసరాలు తీర్చుకున్నా, ఈ మూడు లేని జీవితం ఎండమావే అవుతుంది.
- తినేది మీరు అయినప్పటికీ అన్నం ఈశ్వరునిదే. జఠరాగ్ని రూపంలో ఉన్నది కూడా ఈశ్వరుడే. ఉన్నది ఆయనే, మనం లేము. ప్రతీదీ తాత్కాలికమే. ఈశ్వరుడు ఒక్కడే సత్యం.
- మన మనస్సు కదలడానికి రెండే కారణాలు- ఒకటి ఇష్టం రెండవది అయిష్టం. ఇవి లేకుండా మనస్సును కదలమన్నా కదలదు.
- ఒకాయనకు కాంగ్రెస్ పార్టీ అంటే ఇష్టం. కాళ్ళు ఇరిగినవి అంటే వారిది ఏ పార్టీ అనేవారు? TDP అంటే సంతోశించేవారు, కాంగ్రెస్ అంటే ఇది TDP వారి కుట్ర అనేవారు. ఇష్టాఅయిష్టాలు అంత బలీయమైనవి.
- Desireless గా ప్రేమించడం ఒక్క భగవంతునికే తెలుసు.
- జయం-అపజయం, గౌరవం-అగౌరవం, సుఖం-దుఃఖం లో భగవంతుడిని చూడాలి. అలా చూసినవాడి మనస్సు అణిగిపోతుంది, ఆత్మాకారం చెందుతుంది.
- మిమ్మల్ని ఎవరైనా తిడుతుంటే తిట్టనివ్వండి. వాడు తిట్టి తిట్టి ఖాళి అయిపోతాడు. కాని మనం మనంగా ఉండం, కలబడిపోతాం. వాడిని slow గా prepare చేసి, calm గా, cool గా, quiet గా సమాధానం చెప్పండి.

- దుఃఖాన్ని వద్దు వద్దు అనకండి. ఈ దుఃఖం వచ్చే నేనెవరని ప్రశ్నిస్తే దుఃఖం నశిస్తుంది. ఎంత పెద్ద గడ్డిమేటు అయినా అగ్గిపుల్లకు లోకువ. దహించిపడేస్తుంది.
- విషాన్ని అమృతంలా చేసుకోవడం సాధన. ఎంత విషం వచ్చినా అడ్డుకోకు. దాన్ని అమృతంలా మార్చుకోవడం భక్తుని యొక్క లక్షణం.
- భగవంతుడు వేరు, ఆయన నామం వేరు కాదు. ఆయన్ని స్మరించటం వల్ల ఏకాగ్రత వస్తుంది. ఏకాగ్రత వల్ల పవిత్రమై చిత్తశుద్ధి కలుగుతుంది. చిత్తశుద్ధి వల్ల ఆత్మజ్ఞానం కలుగుతుంది.
- bear injury, bear insult- that is the highest sadhana. Insult ని bear చెయ్యకపోతే ఆత్మజ్ఞానానికి fit అవ్వరు.
- లోపల వస్తువు సత్ చిత్ ఆనందం. అదే అందం. అది అందానికి అందం. అందమైన ముక్కును సృష్టించిన భగవంతుడు ఇంకెంత అందంగా ఉంటాడో?
- మన మనస్సుతోటి, ఇంద్రియాల తోటి భగవంతునికి సంబంధించిన పనులు చేయాలి. అప్పుడు ఆ ఇంద్రియాలకు మనస్సుకు అంతఃదృష్టి వస్తుంది.
- మీ శరీరాన్ని ముస్తాబు చేసుకున్నా పర్లేదు కానీ దేహంతో తాదాప్యం పొందే తలంపును అలంకరించకు.
- ego base అయి తలంపు వచ్చినా, మాట వచ్చినా cut చేయండి. ego interefere అవ్వకుండా చూసుకోండి.
- నకిలీ నేనుకు చేతనయింది ఆత్మస్తుతి పరనింద మాత్రమే. నేను superior అనుకోవడం. నీ ego superior ఎలా అవుతుంది? రెండుంటే ఎక్కువ తక్కువలు ఉన్నాయి; ఉన్నది ఒక్కటే అయితే ఎక్కువ తక్కువలేంటి?
- శాంతి ఎవరికి వస్తుంది? గతాన్ని తవ్వకోకుండా, అహంభావరహితంగా మమకారరహితంగా, నిస్పృహగా జీవిస్తున్న వాడిని ఆ పరమ శాంతి దానంతటదే వచ్చి ఇక్కడే వరిస్తుంది.
- ఆత్మవిశ్వాసం లేని వాడికి భయం వస్తుంది. వాడిమీద వాడికి నమ్మకం లేనివాడికి వారేమి అనుకుంటున్నారో, వీరేమి అనుకుంటున్నారో అనిపిస్తుంది.
- తన్ను తాను చూచుకున్న వాడికి కాశి అయినా హైదరాబాద్ అయినా ఒకటే.

- ❖ ఎదో మంచి పని చేశావు. అది చేసింది ఎవరు? wrong i . అది గుర్తుంచుకుంటావేంటి? నీవు ఏదైనా మంచిపని చేసినా అది మరచి పోవాలి. అస్తమానం తలపెట్టుకుంటే Wrong i పెరిగిపోతుంది.
- ❖ అశాంతి, దుఃఖం అంతా నేను రూపంలో ఉంది. ఈ నేనునే జీవుడని, మనస్సని, చిత్జడ గ్రంథి అని అంటారు.
- ❖ Arrogant behavior ఉండకూడదు. Impersonal and intelligent behaviour కలిగి ఉండాలి. మన మాటలో చేతలో వ్యక్తిభావన తగ్గించుకోవాలి. మూలతలంపుకు food supply cut చేయాలి.
- ❖ కర్మచక్రం మూల తలంపు మీద ఆధార పడి ఉంది. దాన్ని doubt చేసి, shake చేసి, దాంట్లోనుంచి విడుదల పొందడమే మోక్షం. మూలతలంపుకు శిలువవేస్తే నీ స్వరూపం తెలుస్తుంది.
- ❖ అసలు మనస్సు అనేది లేదు. ఉన్నదానివలె కనిపిస్తుంది. అసలు ముందు ఉందోలేదో చూసుకోండి.ఉంటే సాధన చేసి పోగొట్టుకుందురు.
- ❖ శరీరం గురించి మనం తీసుకునే జాగ్రత్త నేనుని తొలగించుకోవడానికి తీసుకోవడం లేదు.
- ❖ ఆహారశుద్ధి లేకుండా చిత్తశుద్ధి రాదు. ఆహారం, నిద్ర విషయంలో తగుమాత్రంగా ఉండాలి. జూదం, పేకాట ఎటువంటిదో పగటి నిద్ర అటువంటిది.
- ❖ ఎంతసేపూ గతాన్ని తలపెట్టుకోవటమే మన పని. వర్తమానాన్ని వదిలేస్తున్నాం. వర్తమానంలో ఒక సాధన గాని, సత్కర్మ గాని, సహృదయం గాని ఏదీలేదు. మనం వర్తమానాన్ని సద్వినియోగ పరచుకోవటం లేదు.
- ❖ బాహ్యంగా ఎన్ని ఉన్నా, భగవదనుభవం పొందేవరకు జీవుడిని ఏదో ఒక వెలితి, కొరత వెంటాడుతూనే ఉంటుంది.
- ❖ మూలతలంపు మూలంలో భగవంతుడు ఉన్నాడు. మూలతలంపును ప్రశ్నిస్తూ withdraw చేస్తే అది దాని మూలం చూసి నశిస్తుంది. అది పోతే నువ్వు పోవు. నువ్వు ఏదిగా ఉన్నావో అదిగా ఉంటావు.
- ❖ నువ్వు ఉండు. అంతే. I am this, I am that అనుకోకు. అలాగే I am so and so అనుకోకు. ఎలా ఉన్నావో అలా ఉండు. అది సాధించాం, ఇది సాధించాం అనుకోవడమే విషం. ఆ అనే నేనుని తొలగించు.
- ❖ negative thoughts కన్నా positive thoughts మంచివి. positive thoughts వల్ల శారీరిక మానసిక ఆరోగ్యాలు బాగుంటాయి. మీరు మీ కుటుంబానికి సమాజానికి ఉపయోగపడతారు.

❖ 'నేను కర్మ అనుభవిస్తున్నాను' అంటాము ఒకోసారి. దేహంతో తాదాప్యం పొందే తలంపే అలా అంటుంది. Wrong 'i' తో తాదాప్యం వదిలేస్తే అసలు destiny లేదు. ఎటు చూసినా ఆనందమే.

❖ మీరు 100% happy గా ఉంటే దేవుడు వచ్చి మీ ప్రక్కన కూర్చున్నా, మీ ముఖం కూడా ఇటు త్రిప్పాలనిపించదు, చూడాలనిపించదు. ఇష్టం లేక కాదు. మీరు 100% happy గా ఉంటే ఇక సాధన దేనికి?

❖ ఇప్పుడు సాధన చేయకుండా ఉండలేము. సాధకుడు చనిపోతే, 100% happiness వస్తే ఇక సాధన చేయడానికి ఎవరూ కనబడరు. The rest is Silence.

❖ ఇప్పుడు సాధన చేసేవాడు ఉన్నాడు కాబట్టి గబగబా సాధనలు చేసుకోండి. ధ్యానం చేసేవాడు ఉండగానే ధ్యానం చేస్తే కొంత satisfaction వస్తుంది.

❖ ఈశ్వరుని పాదాలను ఆశ్రయించడం కూడా సాధనే. 100 కి 100 శాతం పూర్ణ శరణాగతి రాకపోయినా పాక్షిక శరణాగతి అన్నా practice చేయండి.

❖ ఇల్లు తుడిచినప్పుడు వచ్చే దుమ్ములో చాలా ఎర్రచీమలు, నల్లచీమలు ఉండొచ్చు. వాటిలో ఎన్ని నల్లవి, ఎన్ని ఎర్రవి అని లెక్కపెట్టడం దండుగ. అవి పెంటలో పోసేవే. అలాగే నువ్వు కాని విషయాలకు counting అనవసరం.

❖ ప్రపంచం అంతా ఒక dream క్రింద చూసుకోండి. అది యథార్థం కాదు కదా. మాకు ఇంట్లో కష్టం ఉందని మీరు అడుగచ్చు. ఆ కష్టం కూడా dream అనుకుంటే సరిపోతుంది.

❖ మాకూ ఒకోసారి పిచ్చి పిచ్చి ఆలోచనలు వస్తాయి: సాధన పేరు మీద, మీకేమి pain లేక suffering లేకుండా realization వచ్చేయాలి అనిపిస్తుంది. ఒకవేళ fail అవ్వచ్చు. అది వేరే విషయం.

❖ ఒక్క చైతన్యం తప్పించి ఏది కనిపించినా అది dream stuff. గౌరవాలు. అగౌరవాలు కూడా స్వప్నమే. ఒకోసారి స్వప్నంలో లక్షలు వస్తాయి. ఒకోసారి చిప్పలు వస్తాయి. రెండూ అసత్యమే. మన జీవితంలో వచ్చేవి కూడా అంతే.

❖ cigarrete కాల్చే అలవాటును point out చేయవచ్చు కాని మీకు గౌరవం మీద కాంక్ష ఉందని point out చేయలేము. ఇది మరీ ప్రమాదం. గౌరవం సహజంగా వస్తే పర్వాలేదు. కోరితెచ్చుకుంటే బంధిస్తుంది.

❖ Time కి ఆకలి వేసినట్టుగా మీరు normal గా ఉంటే జ్ఞానం వచ్చేస్తుంది. normal గా వచ్చే దాన్ని రాదేమో రాదేమో అని తలంపులు పెంచేసుకొని అశాంతి తెచ్చేసుకుంటున్నారు.

- మనం అనే నేను 100% false 'i'. దాని source లో మాత్రం truth ఉంది. ఆ false 'i' ని reduce చేయడానికి బండతనం కాదు వివేకం ఉండాలి. దీనికి మామూలు intellect కాకుండా discriminative intellect అవసరం.
- Body పోతే జీవుడికి వాడి కుటుంబసభ్యులతో సంబంధం పోతుందేమోగాని ఈశ్వరునితో సంబంధం పోదు. ఎందుచేతంటే జీవుడు ఈశ్వరుడి వాడు.
- మహాసముద్రంలో బుడగలాంటివాడు జీవుడు. బుడగగా ఉన్నప్పుడూ నీరే. మనం బుడగ రూపం నామం పట్టుకోవడం మానేసి నీరునే చూడాలి.
- అవసరం లేకుండా మాట్లాడటం అహంకారాన్ని పెంచుతుంది.
- మంచి మంచి కోసమే చేయాలి. గుర్తింపు కోరితే అహంకారం పెరుగుతుంది. ఇంట్లోవారివద్ద కూడా వీరందరినీ పెద్దవారిగా చేసినా వీరికి కృతజ్ఞత లేదు అనుకుంటాం. అక్కడ కూడా అలాగ గుర్తింపు కోరుతాం.
- శాస్త్రం అంది: మీకు ఓపిక ఉంటే సాధన చేయండి లేకపోతే లేదు కానీ ఆత్మస్తుతి పరనిందకి వెళ్ళకుండా ఉండండి చాలు. వెళ్తే పునర్జన్మలు పెరుగుతాయి.
- కొంతమంది students కి సమాధానం తెలిసినా వారిని ప్రశ్న అడిగేంతవరకు సమాధానం చెప్పరు. అంటే వారికి అహంకారం తక్కువ ఉన్నట్లు గుర్తు.
- deep sleep లో truth కి దగ్గరిగా ఉన్నాం కాని ఆ ఎరుక మీకు లేదు.
- దేహాన్ని, మనస్సుని, వాక్కుని - ఈ మూడిటిని మనం అహంకారం తగ్గించుకోవడానికి maximum ఉపయోగించుకోవాలి.
- ఉపనిషత్తులో 'సత్యం చెప్పు' అని చెప్తారు. అదే ఉపనిషత్తు 'సత్యం హితకరంగా లేకపోతే చెప్పద్దు' అని కూడా అంది.
- మీకు ఏ తలంపు వచ్చినా అవి మూలతలంపును base చేసుకునే వస్తాయి. వాటికి లోపల వస్తువుకి ఎటువంటి సంబంధమూ లేదు.
- మనస్సు ఉదయించిన చోట మనస్సును నిలబెట్టి ఉంచడం - అదే కర్మ, భక్తి, ధ్యాన, జ్ఞాన యోగాల సారం.

- ఏ పని మోక్షం ఇవ్వదు. పని చేసేటప్పుడు publicity కోరుకోవద్దు. Truth seeker కు publicity వద్దు. అవసరాన్ని బట్టి పని చేయాలి.
- కీర్తి కాంక్ష కామక్రోధాల కంటే ప్రమాదం. early stage లో cancer ని గుర్తించలేము. అలాగే కీర్తికాంక్షను గుర్తించలేము. మంచం పట్టి రేపు చచ్చిపోయేవాడు కూడా 'నా పేరు మీద ఏదో ఒకటి చేయండి' అంటాడు.
- I am so and so లేక I have done this; I have done that అని అనుకోకూడదు. దానివల్ల కూడా బోధకాలు పెరిగినట్లు అహంకారం పెరుగుతుంది. వళ్ళంతా నీరు పడితే దాన్ని బలం అనుకుంటే ఎలాగ?
- ముక్కులో చివరి శ్వాస పోయేవరకు అహంకారాన్ని నమ్మడానికి వీలు లేదు.
- ఒక MLA గారు అన్నారు: 'వాడు ముఖ్యమంత్రి అయ్యాడు కాబట్టి తెలివైనవాడు అంటున్నారు. అదే నేను ముఖ్యమంత్రి అయితే నన్నూ అంటారు'. అది brain లో analysis. దానిని discriminative intellect అంటారు.
- ఇంట్లోనే కాదు బయట కూడా అవసరం లేకుండా మాట్లాడకూడదు. అవసరం అయినప్పుడు మాట్లాడకపోవడం ఎంత పొరపాటో, అవసరం లేనప్పుడు మాట్లాడటం కూడా అంతే పొరపాటు.
- మీ ఇష్టదైవాన్ని ధ్యానించడం వలన, జపం చేయడం వలన ఇతర తలంపులు రావు. Mind కి food supply ఉండక false i నశిస్తుంది.
- False 'i' ని direct గా నీవు ఎవరవు? ఎక్కడ నుంచి వచ్చావు? అని అడగడం విచారణ అంటారు. అలా నీవెవరు అని false 'i' ని ప్రశ్నిస్తే అది దాని మూలంలోకి withdraw అవుతుంది.
- ఈశ్వరుడు ఎక్కడ ఉన్నాడని భగవాన్ని direct గా అడిగితే ఆయన అన్నారు: 'నేను అనే తలంపు ఎక్కడ నుంచి ఉదయిస్తుందో అక్కడే ఈశ్వరుడు ఉన్నాడు. మిగతా గుడులు గోపురాలు నీ మనస్సెంత నిజమో అవీ అంతే నిజం'.
- మనస్సులో, వాక్కులో, expression లో, చేతలో మీ లోపలున్న ఈశ్వరుడు అభివ్యక్తం అవ్వాలి. అప్పుడు అహంకారం వ్యక్తం అవ్వలేదు.
- చుట్టాన్ని వెళ్లిపొమ్మని అనక్కర్లేదు. వాడిని పట్టించుకోక పోతే వాడే వెళ్ళిపోతాడు. అలాగే false 'i' ని పట్టించుకోక పోతే పెచ్చు రాలినట్టు రాలిపోతుంది.

- ❖ చాలామంది ధనవంతులు వారి ధన్నాన్ని భోగాలకొరకు ఖర్చుపెడతారు. అలాకాకుండా ఆ ధనాన్ని వారి అవసరాలకు వాడుకుంటూ, మిగిలింది సమాజం కోసం ఉపయోగిస్తే (publicity కోసం కాక) false 'i' తగ్గుతుంది.
- ❖ స్వామి రామతీర్థ చదువుకునే రోజుల్లో ఎంత పేదవాడంటే kerosene దీపాలు లేక street lights క్రింద చదివేవారు. అలాగే జ్ఞానం కావాలనే కాంక్ష లోపలనుంచి ఉదయిస్తే మీ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు.
- ❖ ఒకావిడ 'కూరలో ఉప్పు తక్కువైనా చెప్పరేంటి?' అని వాళ్ళాయన్ను అడిగితే ఆయన అన్నారు:'నువ్వు తిన్నప్పుడు నీకు తెలుస్తుంది కదా. నేను చెప్పడం వల్ల నీకు కోపం రావచ్చు. నీ అంతట నీకు తెలుస్తే తప్పు repeat చేయవు'.
- ❖ ఒకావిడ అన్నారు: 'నేను teenage లో ఎంత గొప్పగా ఉండేదాన్నో, మా అమ్మాయి teenage లో అంతకంటే గొప్పగా ఉంది'. దాన్ని ఇంగ్లీష్ లో behaviour pattern అంటారు. అది వచ్చినప్పుడు అహంకారం పోతుంది.
- ❖ ఒక్కోసారి బ్రతుకున్న పాము కూడా రోగం వస్తే ఓపిక లేక అణిగి ఉంటుంది. అంతేగాని దాన్ని మంచితనం అనుకోకండి. ఓపికలేక అది కరవడం లేదు. అలాగే పరిస్థితులను బట్టి అహంకారం అణిగి ఉంటుంది.
- ❖ 'అత్తగారు ఎప్పుడు ముసలిది అవుతుందా, అప్పుడు దాని పని చెబుదాం' అని కోడలు అనుకుంటుంది. ఇది కూడా ఒకరకమైన అహంకారం. ప్రపంచం అంతా అహంకారమే. ఎవరి ఇంటికి వెళ్లిచూసినా egoless behaviour లేదు.
- ❖ ఇప్పుడు మనందరం ఉన్నాం. అయినా ఉన్నాం అనుకోవటం లేదు. ఎందుకని? లేమని అనుమానం లేదు కాబట్టి. అలాగే లోపల undying spirit తో total identification రావాలి.
- ❖ నారదుడు అడిగాడు: 'నాకు రాని విద్య లేదు. అయినా దుఃఖం ఎందుకు వస్తుంది?' అంటే సనత్కుమారుడన్నాడు: 'దుఃఖం ఏ వస్తువులో లేదో దాన్ని realize చేసేంతవరకు నువ్వు ఎంత గొప్పవాడివైనా దుఃఖం వచ్చి తీరుతుంది'.
- ❖ ఆ సద్వస్తువు నీ లోపలే ఉంది. అది బయట లేదు. అంతటా ఉన్నది అదే. భిన్నంగా ఉన్నాం అనే భావన బలపడిపోయింది. దాని వల్ల సంఘర్షణ వస్తుంది.
- ❖ ఒక గుమ్మంలోంచి వచ్చాం; మళ్ళీ ఏ గుమ్మంలోంచి బయటకి పోవాలో కూడా ఈశ్వరుడు నిర్ణయిస్తాడు. శరీరం భూమి మీద పడినరోజే ఎప్పుడు చచ్చిపోవాలో కూడా నిర్ణయింపబడి ఉంటుంది.
- ❖ చనిపోయేముందు ఏ తలంపు గాఢముగా ఉందో ఆ తలంపుననుసరించి మన పునర్జన్మలు వస్తాయి.

- కృష్ణునితో సమానంగా యుద్ధం చేయగలిగినా భీష్ముడు వెంటనే ఆయుధాలు కిందపడేసి అంటాడు: 'నన్ను చంపు. ఇది కూడా నీ దయే. నువ్వు పెద్ద పెద్ద కళ్ళు చేసుకొని నన్ను చూడటం నా అదృష్టం. ఇది అందరికీ లభించదు'.

- రంగారావు గారి మనమడు అల్లరి చిల్లరిగా ఉంటే వాడు అల్లరిగా ఉన్నాడని కాకుండా రంగారావు image పోతుందని ఈ దొంగ నేను బాధపడుతుంది. అన్ని వేషాలున్నాయి ఈ దొంగ నేను లో.

- భగవంతుడు ఇచ్చిన gifts మీరు సమాజం కోసం ఉపయోగిస్తే భగవంతుడు మీకు higher birth ప్రసాదిస్తాడు. అంతేకాదు ఆ gifts ఇచ్చిన వాడిని తెలుసుకోవడానికి కావాలిసిన gift ఆయనే ఇస్తాడు.

- కృష్ణుడు భగవంతుడు కదా. గీతలో L.K.G మొదలు M.A వరకు అందరికీ చెప్పాడు. తెలివైనవారికి చెప్పి తెలివితక్కువ వారిని వదిలేస్తే క్లాస్ కి న్యాయం చేసినట్టు కాదు. Average students ని దృష్టిలో పెట్టుకొని చెప్పాలి.

- ఈశ్వరునికి 'సత్యసంకల్పుడు' అని పేరు. అంతా ఆయన సంకల్పం తో నడుస్తుంది. మనకు తెలిసినా తెలియకపోయినా జరిగేది అదే. తెలిస్తే సుఖం. తెలియక పోతే దుఃఖం.

- General గా మనస్సు శాంతిని కోరుకుంటుంది. కాని Body comfort ను కోరుకుంటుంది. దాని లక్షణం అది. దీని లక్షణం ఇది.

- May నెలలోని మామిడి పండులా, December నెలలోని గులాభీలా ఉండాలి. అప్పుడు జ్ఞానం వచ్చేస్తుంది. brain లోని అన్ని కోణాలు వికసించితే వాడు roses in December. Skin కాదు, mind వికసించాలి.

- దొంగ నేను లోని చెడ్డ ఏమిటంటే- అది వ్యక్తం అవ్వడానికి ప్రయత్నిస్తుంది. నిండుకుండ తొణకదు. లోపల నీరు నిండా లేకపోతే తోణుకుతాయి.

- 'ఉద్యోగం ఎందుకు చేయడంలేదు?' అని ఒకరిని అడిగితే, ఆయన భార్య అంది: 'మా ఆయన చాలా noble man. బాగా కష్టాల్లో చూసేవారు లేకపోతే ఈయనే వారిని చూస్తారు. దేవుని దయకు పాత్రులయ్యే ఉద్యోగం చేస్తున్నారు'.

- Intelligence, లోపల brain కూడా అహంకారం యొక్క creation.

- కొందరికి సమాజంలో గౌరవం బాగా ఉన్నా అది ఇతరులకు ఉపయోగించరు. దాన్ని అలాగే store చేసి పనికి వచ్చినప్పుడు ఉపయోగిస్తారు. ఏనుగు చచ్చినా బతికినా ఏనుగే. అలాగే కొందరికి పదవి ఉన్నాలేకున్నా అంతే విలువ.



- నీ భక్తి నిజమైతే నీకు వివేకం కలుగుతుంది, శాంతిగా జీవించగలవు. సుఖానికి అమ్మ ఎవరు? శాంతి. అంటే శాంతి లేనిదే సుఖం రాదు. మరి శాంతికి అమ్మ ఎవరు? పవిత్రత. ఆ పవిత్రత కోసమే అన్నీ సాధనలు.

- Let noble thoughts come to me from all the directions- తలంపు ను పట్టే మాట చేత ఉంటాయి. అన్నీ వైపులనుంచి మంచి తలంపులు నాలో ప్రవేశించేలా అనుగ్రహించు అని వేదం చెబుతుంది.

- నాలుగు వేదాల సారాన్ని గీతలో బోధించాడు.అందుచేత ఎవరి చేతిలో గీత ఉంటే వారి జేబులో నాలుగు వేదాలు ఉన్నట్లే. ఒకో శ్లోకం ఒకో బంగారు కాసు.

- గీత పొడువునా ఆసక్తి లేకుండా పని చేయమంటాడు. అలా పనిచేస్తే B.P, tension రావు. ఈ శరీరం మనస్సుదే. మనస్సులో వచ్చే ప్రతి తలంపు ప్రభావం శరీరం మీద పడుతుంది. అందుకే Face is index of mind అంటారు.

- నీకు అసూయ ఉంటే ఎంత దాచుకుందామన్నా దాగదు. నీ కళ్ళు, ముఖం చెప్పేస్తాయి. Shakespeare Othale అనే డ్రామా లో: ' కారణం లేకుండా అసూయ కోపం వస్తుంటే అది వాడి స్వభావం' అని అంటాడు.

- గీతలో కృష్ణుడు అన్నాడు: 'మీ పిల్లలను చదివించండి కాని వాడేదో ప్రధానమంత్రో, కలెక్టరో అవ్వాలి అనుకుంటే అదొక ఉద్రేకం. మీ duty మీరు చేయండి. ఆసక్తి రహితంగా చేయండి'.

- మీ పిల్లల మీద ఎంత ప్రేమ ఉన్నా తెలియనివ్వకూడదు. అలాగే భక్తి ఎంత రహస్యంగా ఉంటే అంత మంచిది. కొంత మందికి ఎంతో భక్తి ఉంటుంది కాని వారి ఇంట్లో ఎవరికీ తెలియదు.

- కష్టపడి నేర్చుకుంటే అన్ని విద్యల్లాగే ఆత్మజ్ఞానం కూడా వస్తుంది. రాదు, రాదు అనుకోకండి. అన్నీ విద్యలకంటే ఆత్మజ్ఞానం వల్ల వచ్చే శాంతే నిజమైనది.

- ఇవాళ ఏదైనా మంచిపని చేస్తే రేపు సమాజం మరచిపోతుంది. అందుకే సమాజం గుర్తించాలని ఏ పనీ చేయకు. అయితే నువ్వు పవిత్రుడవు అవ్వటానికి ఆ పని సహకరిస్తుంది. ఆ పవిత్రత ఆత్మజ్ఞాన సముపార్జనకు సహకరిస్తుంది.

- మనం ఇతరులను manage చేయటం నేర్చుకున్నాం కాని మనలను మనం manage చేసుకోవడం నేర్చుకోలేదు. మీ factory ఎలా manage చేసుకుంటున్నారో అలా మీ mind ని manage చేస్తే ఈ జన్మలోనే మోక్షం పొందుతారు.

- దారినపోయేవాడి మాటలు కాదు, ఈశ్వరుని మాటలు ప్రమాణంగా తీసుకో.

❖ త్రికరణశుద్ధి అవసరం. వాక్కు, చేత, తలంపు- ఈ మూడు నియమించుకో. ఇవే నీకు పుణ్యమైనా పాపమైనా సంపాదించేవి. సాధన విషయంలో అశ్రద్ధ, అవినయం పనికిరావు.

❖ శ్వాస, మనస్సు రెండూ ఆత్మలోనుంచే వస్తున్నాయి. అందుచేత శ్వాసను పరిశీలుస్తూంటే మనస్సు ఆత్మలో లయిస్తుంది. దాని source మనకు తెలుస్తుంది. అపుడు చైతన్యం తనంత తానుగా వ్యక్తం అవుతుంది.

❖ గీతను బోధించింది personal i కాదు. అది Cosmic I, Universal I. గీతను విశ్వాత్మ బోధించింది, జీవాత్మ కాదు. వ్యక్తిగతమైన నేను గనుక గీతను బోధించి ఉంటే ఎప్పుడో తుంగలో కలసిపోను.

❖ 'భగవంతుడి పట్ల నీకు ఉన్న విశ్వాసం భక్తి నిజమైతే ఆవు దూడపుట్టిన వెంటనే మలినం నాకినట్లు, భగవంతుడు నీ రాగద్వేషాలను నాకుతాడు' అని వైష్ణవులు చెబుతారు.

❖ మాయలో ఉన్నంతవరకూ ఒక జైలు లోంచి మరొక జైల్లోకి షిఫ్ట్ అవుతూ ఉంటావు. చచ్చిపోవటం పుట్టటం అంటే ఒక జైల్లోంచి మరొక జైల్లోకి మార్చడం. భగవంతుని పాదాలు ఆశ్రయించనంత వరకు మాయ దారిఇవ్వదు.

❖ భక్తులు ఎంత తెలివైనవారంటే మేము ఎవరినైనా 'భగవంతుని దయ మీకుంటుంది' అని అంటే 'ముందు మీరు దయ చూపించండి. తర్వాత అది ఎలాగో వస్తుంది' అనే గట్టికారులు ఉన్నారు.

❖ కొంతమంది ఇంట్లో నాలుగు గోడలమధ్య కూర్చొని 'మేం మంచివాళ్ళం, మేం మంచివాళ్ళం' అని అనుకుంటూ ఉంటారు. అది నిజమైతే మీకు జ్ఞానం ఎందుకు రావటంలేదు? చిన్నమాట అంటే పడలేరు, జ్ఞానం ఎలా వస్తుంది?

❖ మీరు నిజంగా పవిత్రులైతే లోకంలో అపవిత్రత కనపడదు. మీ లోపల ఉన్నదే బయట కనిపిస్తుంది. ధర్మరాజుకు ఒక్క చెడ్డవాడు కూడా కనబడలేదట; దుర్యోధనునికి ఒక్క మంచివాడు కూడా కనబడలేదట.

❖ ఎవరైనా భగవాన్ తో వారు అలా అన్నారు, వీరు అలా అన్నారు అంటే భగవాన్ అనేవారు: 'వారెవరు? వారేమైనా జ్ఞానమా? వారులేరు, వీరులేరు. అనేవారు, పడేవారు రెండూ అసత్యమే, ఎందుకు ఈ గొడవలు పుల్లయ్య?'

❖ భగవాన్ అక్షరమణమాలలో అన్నారు: ' ఓ అరుణాచలా; లోపల నువ్వు ఉన్నావు కదా. నా బుద్ధి ఏకం కాకపోతే ఒకటిగా ఉన్న నువ్వు నాకు వ్యక్తం కావు. అందుచేత గుణంగా పాలించి గురురూపంగా, ఆత్మగా వ్యక్తం అవ్వు'.

❖ భగవాన్ కు గురువు లేడు అనుకుంటాం. ఆయనకు గురువు అరుణాచలుడే. అర్జునుని అదృష్టం ఏమిటంటే ఈశ్వరుడే గురువుగా లభించాడు. అంతే కాదు అర్జునుని రథం కూడా తోలినందుకు ఆయనకు పార్థసారథి అనే పేరు వచ్చింది.

❖ కృష్ణుడు అంటాడు: 'ఓ అర్జునా; ఈ planet మీద ఇప్పుడు ఉన్నవారు ఎటువంటివారో, భవిష్యత్తులో ఎటువంటి వారు వస్తారో నాకు తెలుసు, నీకు తెలియదు. ఆ తెలియడం తెలియకపోవడమే మన ఇరువురి మధ్య బేధం'.

❖ Madras triplecane center గోడమీద వివేకానంద చెప్పిన మాటలు ఒకటి రాశారు: 'అర్జునుడికి కృష్ణుని మీద ఎంత భక్తి ఉందో, మీకూ అంత భక్తి ఉంటే, మీ రథాన్ని కూడా కృష్ణుడు తోలుతాడు'.

❖ subject proper గా అర్థం చేసుకుంటే ఇప్పుడే ఇక్కడే శాంతి సుఖం అందుతుంది. శాంతిసాగరంలో ఊగిసలాడుతూ ఉంటారు. 'ఎప్పుడో వస్తుంది అనుకున్నది ఇప్పుడే వచ్చేసిందేంటి?' అని అప్పుడు అనిపిస్తుంది.

❖ మీరు విశ్వాసహీనులు కాకండి. ఎప్పుడూ సమానంగా ఉండండి. అదే సాధన. అంతేకాని ఆదివారం ఒకలా సోమవారం ఒకలా ఉండకండి.

❖ అహంకారం మదగజం లాంటిది. ఏనుగు ఒక్క సింహానికే లొంగుతుంది. అలాగే నీ అహంకారం కేవలం గురువనుగ్రహం వల్ల నశిస్తుంది. నీ సాధన, ప్రయత్నం, వివేకం తో పాటు గురువనుగ్రహం అవసరం.

❖ 'మీరు కొత్త కారు కొనుక్కున్నారు సంతోషం' అని నాన్నగారు ఒక doctor తో అంటే ఆయన అన్నారు: 'ముందు నేను శాంతిగా ఉండేటట్లు అనుగ్రహించండి. శాంతి లేకుండా నా కారు, సంపదలు నన్ను సుఖపెట్టలేవు'.

❖ గురువంటే ఆ శరీరం, ఆ కనిపించే కాళ్ళు చేతులు అనుకుంటున్నావా? ఆయన ఒక్క చూపు చాలు. ఆ కళ్ళద్వారా చూసేది ఆత్మే. ఆ ఒక్క చూపుతో నీ అహంకారం గజగజలాడి గడగడలాడి పత్తాలేకుండా పోతుంది.

❖ భక్తిలో వైభవం ఎక్కడ ఉందంటే హద్దుల్లేని, పరిమితుల్లేని ఆ ప్రేమ ప్రవాహంలో నీలో ఎంత dust ఉన్నా అంతా కొట్టుకు పోతుంది. అది భక్తి యొక్క వైభవం.

❖ స్వయంగా కృష్ణుడే చెప్పాడు: 'కేవలం నా శరీరమే చూస్తూ, నాలో ఉన్న చైతన్యాన్ని గుర్తించకపోతే నన్ను అగౌరవపరచినట్లే'. అందుచేత భగవంతుడిని ఏదో ఒక శరీరానికి పరిమితం చేయకూడదు.

❖ కృష్ణుడికి పట్టువస్త్రాలంటే చాలా ఇష్టం. యుద్ధానికి కూడా అందంగా decorate అయ్యి వెళ్ళేవాడు. అందుకే కృష్ణుడికి 'decorated God' అనే పేరు వచ్చింది.

❖ 'ఎందుకూ పనికి రానిది అహంకారం. దానికన్నా పెంట మెరుగు' అన్నారు భగవాన్.

- మనం గంగా నదిలో స్నానం చేస్తాము కాని నిజమైన గంగ, నిజమైన తీర్థం మన హృదయంలోనే ఉంది. నీ సద్బుద్ధే నిజమైన గంగాజలం, నీ సహృదయమే నిజమైన తీర్థం.

- మనం newspaper లోని మాటలు నమ్ముతాము కాని ఈశ్వరుడు చెప్పిన వాఖ్యం నమ్మము. కారణం మన బుద్ధిలో ఉన్న దోషం నమ్మనివ్వదు. అంతేకాని ఈశ్వరుడు చెప్పిన మాటలు అబద్ధం కాదు.

- నీలో ఉన్న ఒక్కో గొప్ప గుణం ఒక్కో పవిత్ర నదితో సమానం. ఆ great and good qualities రమ్మంటే రావు. సంపాదించుకుంటే వస్తాయి కాని రమ్మంటే రావు.

- గీతలో పరమాత్మ అంటాడు: 'ఊరికే చేతులు ఆడించు. పని నాది గౌరవం నీది'. కాని మనం ఎవరో చేసిన పని కూడా నేనే చేసానంటాము. భగవంతుడు 'పని నేనే చేస్తాను, గౌరవం నేనే ఇస్తాను' అంటున్నాడు. అది దైవీలక్షణం.

- సహృదయం సద్బుద్ధి ఉన్నవారి వద్ద మనకు ఇష్టంలేకున్నా సరదాగా కూర్చున్నా సరిపోతుంది. మన వాసనలు నశించిపోతాయి.

- నమ్రత కలిగి, అహంభావ రహితంగా ఉంటే మీరు ఎక్కడున్నా ఒక్కటే. అహంభావ రహితుడు కాలానికి దేశానికి అతీతంగా ఉంటాడు. వాడికి ఏమి matter కనపడదు. అదే వైకుంఠమ్ అదే మోక్షం.

- కృష్ణుడు అంటాడు: 'మనకు ఇన్ని జన్మలు ఎందుకు? పవిత్రత కోసమే. బహుజన్మల కృషి వల్లగాని నువ్వు పవిత్రుడివి కాలేవు'.

- పుట్టింది చనిపోతుంది. చనిపోయిన శరీరం తిరిగి పుడుతుంది. ఆ గొడవ నీకెందుకు? నువ్వు ఎక్కడ ఉండాలో అక్కడ ఉండు. ఆత్మగా ఉండు. Be as you are. దేహం నేను అనే తలంపుకు ఆహారం లేకుండా చూసుకో.

- గడపే దాటలేకుండా ఉండి, హిమాలయాలు దాటి వెళ్ళిపోతాను అని చెప్పేవాడి మాటలు ఎలా ఉంటాయో అహంకారపు మాటలు అలా ఉంటాయి. అహంకారపు మాటలు పట్టించుకోకండి. బియ్యంలో బెడ్డల్లా ఏరి పడేయండి.

- కృష్ణుని మురళీనాథం ఓంకారమే. ఆ మురళీనాథం వినేసరికి సకల జీవరాశులకు ఒక విధమైన స్థిరత్వం వచ్చేసేది.

- తిరుపతిలో భక్తులు 'వేంకటేశా వేంకటేశా' అని అనరు. గోవిందా గోవిందా అని అంటారు. గోవిందుడు అంటే కృష్ణుడే. కృష్ణుడు సర్వదేవతాస్వరూపుడు. అందుచేత కృష్ణునికి నమస్కరిస్తే అందరి దేవతలకు నమస్కరించినట్లే.

- చదువుకునే రోజుల్లో కష్టపడితే జీవితాంతం సుఖపడవచ్చు. చదువుకునే రోజుల్లో సుఖపడితే తర్వాత జీవితాంతం కష్టాలే పడాలి. కష్టపడి సుఖపడవచ్చు కాని సుఖపడి కష్టపడలేము.
- అతిమంచితనాన్ని లోకం భరించలేదు. Socrates కి విషం ఇచ్చి చంపారు. 'I to die, you to live. ఇదే ఈశ్వర నిర్ణయం అయితే నేను ఇష్టంగా విషం పుచ్చుకుంటాను' అని Socrates విషం పుచ్చుకున్నాడు.
- అర్హతలేకుండా అవార్డ్ ఇస్తే favour చేసినట్టు. అర్హత ఉండి అవార్డ్ ఇస్తే జస్టిస్ చేసినట్టు.
- ఇంగ్లీష్ లో 'Be as you are' అనే పుస్తకాన్ని తెలుగులో అనువదిస్తే 'నువ్వు ఎలా ఉన్నవో అలా ఉండు' అని పేరుపెట్టాలి. కాని ఈ పేరు ఎసగా ఉందని రెండు రోజులు ఆలోచించి 'నీ సహజ స్థితిలో ఉండు' అని పెట్టారు.
- నాన్నగారు అన్నారు: 'ఎందరో మహానుభావులు అనే పాట నాకు చాలా ఇష్టం. ఆ పాట ఏదో కాలక్షేపం గురించి పాడించలేదు. మీరందరూ మహానుభావులు,మహాత్ములు,యోగులు, ఋషులు, ప్రవక్తలు అవ్వాలని పాడించాము'.
- భక్తి అంటే అమాయకత్వం కాదు. నీ భక్తి నిజమైతే నీకు వివేకం కలుగుతుంది, శాంతిగా జీవించగలవు.
- భగవంతుడిని నమ్మితే సొమ్ము, నమ్మకపోతే దుమ్ము. కృష్ణుడు అన్నాడు: 'నీకు నేనే గతి, నేనే సర్వస్వం. అందుచేత నా స్మరణ విడిచిపెట్టకు'.
- కృష్ణుడు అన్నాడు:'నేను చెప్పినట్లు నీవు చేస్తూంటే, నాకు శరణాగతి చెందిఉంటే, ఈ జన్మలో మోక్షం రాకపోయినా, మరుసటి జన్మలో మోక్షసుఖాన్ని అనుగ్రహిస్తాను; నీవు చేసిన మంచి ఆధ్యాత్మికబలంగా నీకే తిరిగి వస్తుంది'.
- B.P పడిపోయినట్లు sudden గా మన ఆలోచనాస్థాయి పడిపోతుంది. పరమాత్మ అన్నాడు: 'ఓ అర్జునా! కాలప్రభావం వల్ల, ప్రకృతి వికారాల వల్ల, హెచ్చుతగ్గుల వల్ల నీ ఆలోచనాస్థాయి పడిపోకుండా చూసుకో'.
- నీకు సన్మానాలు రావచ్చు లేక అవమానాలు రావచ్చు. నీ దేహ ప్రారబ్ధాన్ని బట్టి నిన్ను నిందిచవచ్చు లేదా స్తుతించ వచ్చు. అన్ని పరిస్థితులలో నీవు సమానంగా ఉండు.
- World is another form of God.
- సాయంత్రం  నిద్రపోయేముందు ఈ రోజు మనం mercy acts ఎన్ని చేశాము, cruel acts ఎన్ని చేశాము అని చూసుకోవాలి. అది కూడా సాధనలో ఒక భాగమే.

- శరీరం ఏదో ఒకరోజున చనిపోతుంది కాని life continue అయిపోతుంది. అందుచేత మనం జాగ్రత్తగా ఉండాలి.
- మీకు suffering పూర్తి అయిపోతే rebirth రాదు. ఒకవేళ suffering ఉన్నా నోటితో లేదని చెబితే కుదరదు. అంతర్యామి లోపల ఉండి చూస్తున్నాడు. ఆ అంతర్యామి అనుకోవాలి లేదని.
- ఈ మధ్య ఒకరన్నారు: ' ఎవరైనా చెప్తూంటే వింటున్నాను కానీ లోపలనుంచి జ్ఞానం పొందాలనే దాహం రావట్లేదు'. అంటే పూర్వజన్మల పుణ్యబలం తక్కువ ఉంటే రాదు. అలాగని వినటం మానవద్దు.
- మనకు caring, sharing, kindness - ఈ మూడూ లేవు. మన అనారోగ్యాన్ని cover చేసుకోడానికి యెహోవా యెహోవా అని అంటాము.
- రాధ అంది: 'బాగా పెద్ద పెద్ద తపస్సులు చేసి, శరీరాన్ని మనస్సును ఎండబెట్టేసి, ఏ stage ని పొందుతున్నారో, నేను కృష్ణుని ప్రేమించి అదే స్థాయి పొందుతున్నాను. Pure love వలన అది సాధ్యమైంది'.
- మనకు లోకవాసన కూడా జ్ఞానం రానివ్వదు. అందరూ మనలను మెచ్చుకోవాలి అని అనుకునే మనిషికి ఇక జ్ఞానం రాదు. దాన్ని లోకవాసన అంటారు.
- Fear ని feed చెయ్యకండి. దానికి రోజూ అన్నం పెట్టకండి. అప్పుడు జ్ఞానం slow గా natural గా వస్తుంది.
- బయట ఏదో గొప్పపనులు చేయటం వలన పుణ్యం రావచ్చు గాని మోక్షం వచ్చేయదు. Proper understanding ఉండటం ముఖ్యం.
- ఒక భక్తురాలు 'దేవతలు కనిపిస్తున్నారు' అని అంటే నాన్నగారు అన్నారు: 'కనిపిస్తే కనిపించనివ్వండి. ఎవరికి కనిపిస్తున్నారో వారిని చూసుకోండి'.
- అనుకునేవాడు జీవుడు. నిర్ణయించేవాడు ఈశ్వరుడు. ఏదో మనస్సు ఉంది కాబట్టి అనుకుంటాం.
- మోక్షం అంటే ఈ శరీరం ఉండగానే కాదు శరీరం పోయాక కూడా దుఃఖం రాకూడదు. ఒక కోటి రూపాయలు పెట్టి కిడ్నీ కొనుక్కోవచ్చు కాని దుఃఖరహిత స్థితిని పొందలేరు.
- అనుకరణ వద్దు. ఎవరి పద్ధతిలో వారు చూసుకోండి. లేకపోతే సున్నలం.
- అక్కర్లేని గొడవలు వదిలేయండి. subject మాత్రమే తీసుకోండి.

- మీ ఇంట్లో మీరుండి దుఃఖరహిత స్థితి పొందగలిగితే మంచి వారితో కూడా మీకు సహవాసం అక్కర్లేదు. చేతినిండా డబ్బులుండగా bank లో అప్పులెందుకు?

- మీరు మోక్షాన్ని కోరుకోకుండా మంచి జన్మలు కోరుకుంటే అవి వస్తాయి కాని జ్ఞానం మటుకు రాదు. ఆ మంచి జన్మల తోపాటు దుఃఖం కూడా వచ్చేస్తుంది. భగవంతుడు కూడా వాళ్ళు అడిగింది ఇచ్చేశాను కదా అని వదిలేస్తాడు.

- సంపదను అభివృద్ధి చేసుకోవాలనుకోవడంలో తప్పులేదు. అది సంసార పద్ధతి. కాని మరణానంతరం మన కూడా వచ్చే మనస్సు యొక్క స్థాయి పెంచుకోవాలి అని ఎవరూ అనుకోరు.

- ఒక doctor గారు సుఖం అంటే ఏమిటి అని అడిగితే నాన్నగారు: 'మీరు ఉన్నారా?' అని అడిగారు. 'నేను ఉన్నాను' అని ఆయన బదులిచ్చారు. 'మీరుంటే సుఖం తెలీదు, మీరు లేనప్పుడు సుఖం తెలుస్తుంది' అని అన్నారు నాన్నగారు.

- నువ్వు దుఃఖ పడుతున్నప్పుడు ఈ రూపాలు పేర్లు ఏమి చేసుకుంటావు? చాలా పెద్ద hospital లో వైద్యం చేయించుకున్నాను అని నీవు అనచ్చు కాని రోగం తగ్గకపోతే ఆ hospital ఎంత పెద్దదైతే మాత్రం లాభం ఏమిటి?

- సంసారం అంటే మనుష్యులు కాదు; సంసారం అంటే స్వార్థం. స్వార్థం ఉంటే సంసారం ఆపుచేయలేము.

- ఉపనిషత్తుకు దయ ఉండదు. మీరు ఆలోచించి చేసుకోండి అని చెప్పదు. ఇలా చేయండి అని merciless గా dictate చేస్తుంది. coma కూడా మార్చనివ్వదు. రాజ్యాంగం మార్చవచ్చు కానీ దాన్ని మార్చలేము.

- మధ్వాచార్య సాంప్రదాయంలో మీరు ముఖ్య ప్రాణానికి ఏమన్నా పూజ చేయించుకుంటారా? అంటారు. ముఖ్యప్రాణం అంటే ఆంజనేయస్వామి అని అర్థం.

- ఉపనిషత్తు అంటుంది: 'ఎవరికన్నా ఒక అరటిపండు ఇవ్వాలనుకున్నప్పుడు అది అశ్రద్ధగా, అమర్యాదగా, అగౌరవంగా ఇవ్వకూడదు'. అంత శక్తివంతంగా ఉంటాయి ఋషివాక్కులు. అవన్నీ మంత్రాలే.

- Acquired Knowledge is not the way to God Realization. Naturality is the way to God Realization.

- భయానికి కారణం ద్వితీయం. దేహవాసన లేని వాడికి ద్వితీయమే లేదు. దేహవాసన లోంచే ద్వితీయం పుడుతుంది. రోగం అంతా అక్కడే ఉంది.

- నీకు realization వచ్చాక ఇంతవరకు విన్న విషయాలు, చూసిన విషయాల మీద ఆసక్తి పోతుంది. అపుడు చూడటానికి వినడానికి ఏమీ మిగలదు. అంతటా నీరు దొరుకుతూంటే ఇక చెరువుల చుట్టూ తిరగడం ఎందుకు?
- 'పూజలు చేయించుకుంటే బుద్ధిలోని దోషాలు పోతాయా?' అంటే నాన్నగారు అన్నారు: 'లోపల cancer ఉంది, పైన కొబ్బరి నూనె రాస్తే పోతుందా?'.
- ఇవాళ సంతోషంగా ఉంది. రేపు దుఃఖం వస్తుంది అంటే ఎందుకో అది మనం చూసుకోవాలి. నదిలో నీరు ఎలా ప్రవహిస్తుందో అలా మనకి సుఖం ప్రవాహంలా ఉండాలి. break అవ్వకూడదు.
- మనకు నరకం అంటే భయం. కాని బుద్ధుడు అన్నాడు: 'నరకంలో ఉన్నవారిని బాగుచేయడానికి అవసరమైతే నరకంలో కూడా శరీరం తీసుకుంటాను'.
- భగవంతుడు సాకారానికి నిరాకారానికి అతీతంగా ఉన్నాడు. అంటే ఇట్టివాడు అని చెప్పడానికి వీలు లేనివాడు అని అర్థం.
- భయం, కోపం, కోరిక- ఈ మూడు దుఃఖానికి కారణాలు. కారణం లేకుండా భయం ఎందుకు వస్తుంది? అంటే దానికి x-ray అవసరం - భయానికి కారణం ద్వైతం. అద్వైతానుభవం కలిగే వరకు భయం వస్తుంది.
- ఆధ్యాత్మిక అనుభవాలన్నీ మనస్సుకే కదా! చైతన్యానికి అనుభవాలు ఏమిటి? ఆధ్యాత్మిక అనుభవాలు వచ్చాయి అనుకుంటే అజ్ఞానంలో ఉన్నట్టే.
- కళ్ళుఉన్నా కళ్ళు లేని వాడితో సమానంగా, చెవులున్నా చెవిటివాడితో సమానంగా ఎవడున్నాడో వాడు సన్యాసి.
- 100% దుఃఖం నశిస్తే rebirth ఉండదు. rebirth వచ్చిందా దుఃఖం వచ్చేస్తుంది.
- వారు అలాఉన్నారు, వీరు ఇలాఉన్నారు అని నువ్వు అనుకుంటూ ఉంటే నీకు సుఖం లేదని అర్థం. నీకు సుఖం ఉంటే ఇతరుల గొడవ ఉండదు.
- మనకి birth అంటే ఇష్టం; death అంటే ఇష్టం ఉండదు. కాని birth వచ్చినప్పుడు death కూడా వచ్చేస్తుంది. నీకు ఇష్టమైంది నువ్వు కోరుకున్నప్పుడు నీకు ఇష్టం లేనిది (చావు) కూడా వచ్చేస్తుంది.
- నీ bliss cup ఫుల్ గా నిండాలి. సగం కాదు, full అవ్వాలి. కారకపోయినా పర్వాలేదు కాని అది full అవ్వాలి. That is realization.

- ఉపనిషత్తుల్లో ఏమి చెప్పారంటే: ' మీకు ఏమన్నా రోగం వస్తే అది శాశ్వతంగా cure అయ్యే పద్ధతి చూసుకోండి'.
- Shakespeare శరీరానికి సంబంధించిన అందం గురించి చెప్పాడు కాని William Words Worth శరీరానికి సంబంధించిన సౌందర్యం కంటే మనస్సుకి సంబంధించిన సౌందర్యం గురించి చెప్పాడు.
- ఎవరి ప్రపంచంలో వారుంటే ఇక సమాజానికి ఎవడు ఉపయోగపడుతాడు? సృష్టికి ఏదన్నా ఉపయోగపడాలంటే నీ తలకాయలో ఉన్న గొడవ వదిలి పెట్టు.
- కోరిక తీర్చుకోవడం వల్ల వచ్చేది సుఖం కాదు దాన్ని pleasure అంటారు.
- ప్రతీ మనిషికి ఏదో ఒక ప్రపంచం ఉంటుంది. మనందరమూ పిచ్చోళ్ళమే. ఈ పిచ్చి ఎంతకాలం ఉందో అంతకాలం పునర్జన్మ తప్పదు.
- స్నేహితులను, పుస్తకాలను ఎన్నుకోవచ్చు కాని చుట్టాలను ఎన్నుకోలేము.
- మా దగ్గర సుఖంగా ఉండలేక పోతున్నారంటే ఆ పొరపాటు మాదే, మీది కాదు. అంటే మీకు ఇవ్వవలసిన ఆప్యాయతను మేము ఇవ్వడంలేదు.
- సుఖం ఎప్పుడు వస్తుందంటే నీ బుద్ధి శుద్ధి అవ్వాలి- అప్పుడే సుఖం వస్తుంది.
- నీవు దీపం అయిపోతే నిన్నుబట్టి అందరూ దీపాలు వెలిగించుకుంటారు. ఉన్న దీపాలను ఆర్పివేయకూడదు. మన దీపాన్ని అక్కడికి తీసుకెళ్ళి వెలిగించుకోవాలి.
- నువ్వు బాగుపడాలంటే నీ తలకాయలోని disturbance దాటాలి. అప్పుడు లక్షలాదిమందికి ఉపయోగపడతావు. నీవు ఉపయోగపడాలి అని అనుకోనక్కర్లేదు. అలా కర్తృత్వం పెట్టుకోనక్కర్లేదు.
- Enjoyment వేరు, perfection వేరు. మనం enjoyment బాటలో నడిచి perfection ఆశిస్తాం. కాని వాటికి పొంతన కుదరదు.
- మనము బయట వెతుకున్నే ఆనందం లోపల వెతికితే enlightenment వచ్చేస్తుంది.
- మన మనస్సు అటూ ఇటూ తిరుగుతుంది అంటే happy గా లేమని అర్థం. Hyderabad లో ఒక రకంగా, vizag లో ఇంకోలా, రోజుకోరకంగా ఉంటే మనస్సులో తేడా ఉన్నట్లు గుర్తు. మనం Universal అవ్వాలి.

- మనకు సత్యం తెలియకపోయినా సత్యం కాని దానిని సత్యం అనుకుంటే ప్రమాదంలో పడతాము. అంటే రోగం chronic అయిపోతుంది. tablets కి తగ్గిపోయేది surgery పడుతుంది.
- శ్రద్ధ ఉంటేనే శ్రాద్ధాలు పెట్టండి. వారిమీద ఎంతోకొంత ప్రేమ ఉండాలి. ఎవరన్నా ఏమన్నా అంటారని పెట్టకూడదు.
- ఎప్పుడు కూడా పనికిరాని వస్తువులు ఇతరులకు ఇవ్వకూడదు. మనమిచ్చిన పనికిరానివన్నీ మన నోటితోనే తినిపిస్తారు.
- నిన్ను నీవు బాగు చేసుకోవాలి. ఎవరో వచ్చి బాగుచేస్తారని కనిపెట్టుకోకు. ఆ ప్రయత్నంలో దైవసహాయం వస్తే తీసుకో. రాకపోయినా నీ ప్రయత్నం నీవు చేసుకో.
- శాంతికి విలువ కట్టినవారు ఇంతవరకు ఈ సృష్టిలో ఎవరూ లేరు. డబ్బు పెట్టి కొనుక్కోలేనిది శాంతి ఒక్కటే. వెల లేని దాన్ని వెలకట్టి ఎలా కొంటారు?
- ఉపనిషత్తు అంటుంది: 'త్యాగి కానివాడు జ్ఞాని కాలేడు. జ్ఞానికాని వాడు సుఖి కాలేడు. సుఖి కానివాడికి జన్మ ఆగదు'.
- నువ్వు పాటలు బాగా పాడుతావు అంటే సంతోషం, పొంగు వస్తాయి. ఆ పొంగేది ఎవరు? నేను ఆ మాట అనకముందు ఎలా ఉన్నావో అన్నాక కూడా అలాగే ఉంటే truth ని receive చేసుకోడానికి fit అయినట్టు.
- మనకు అశాంతి ఉంది. ఈ సమస్యను పరిష్కారం చేసుకోవడం మానేసి స్వర్గానికి వెళ్తాం అంటారేంటి? మనకు లోపల శాంతి దొరికితే ఇంద్రుడే వచ్చి స్వర్గానికి రమ్మంటాడు.
- మన హృదయాలో ఆనందం ఉంది. మనకు తెలిసినా ఉంది. తెలియక పోయినా ఉంది. మనం ఉన్నామని అనుకోవడం వల్ల తెలియడంలేదు.
- ఇంటి మీదున్న attachment వల్ల ఇల్లు జాగ్రత్త అని పదిసార్లు అంటారు. ఆ మాటలు serious గా తీసుకోకండి. విన్నా విననట్టు వదిలేయాలి.



❖ attachment ని ప్రేమ అనుకుంటాం కాని ప్రేమ వేరు attachment (కోరికతో కూడిన ప్రేమ) వేరు. ప్రేమ నిన్ను బంధించదు. attachment బంధిస్తుంది. ప్రేమ దేవుడు, వెలుగు కాని attachment చీకటి తెస్తుంది.

❖ సర్వ జీవరాశుల యందు ఉన్న ప్రాణమే శివుడు. సర్వజీవరాశుల యందు సమముగా వ్యాపించిన వాడు శివుడు. అట్టి జీవరాశులందు భూతదయ లేనివాడు దైవద్రోహి.

❖ నీకు మనస్సనేది ఉంటే అది పరమాత్మకు అర్పించు.

❖ ధనంతో పొందలేని ఆనందం సంతృప్తి, ధ్యానం తో పొందవచ్చు. దేనియందూ ఆలోచన లేకుండా మౌనంగా ఉండటమే ధ్యానం.

❖ శరీరం నశించినా మనం చేసిన మంచి ఎప్పుడూ నశించదు. 'మనం చేసిన మంచి మనకే తిరిగి వస్తుందని తెలిస్తే మంచి చేయకుండా ఎలా ఉండగలవు' అని అన్నారు భగవాన్. మంచి చేసిన వాడికి దుర్గతి లేదు.

❖ మనిషిలో మంచితనం పెరిగితే వాడు మహనీయుడు అవుతాడు.

❖ తేనె రుచిచూసిన చీమ ఆ తేనె మొత్తం తానే తాగేయాలనే తపనతో ఆ తేనేలో పడి మరణిస్తుంది. ఆశ అనే తేనె లో మనిషి యత్నం కూడా అంతే.

❖ అజ్ఞాని దైవం నాకు ఏమిఇచ్చాడు అనుకుంటాడు. జ్ఞాని నాకు మానవ జన్మ ఇచ్చిన దైవానికి నేనేమి ఇవ్వగలను అనుకుంటాడు.

❖ మనస్సు ఇంద్రియాలతో కలిస్తే భోగి. మనస్సు ఆత్మలో కలిస్తే యోగి.

❖ జన్మించటం ఒక దుఃఖం, వృద్ధాప్యం ఒక దుఃఖం, జ్ఞానం లేనివాడికి జన్మంతా దుఃఖం.

❖ భగవంతుడు మానవ జన్మ ప్రసాదించినది కేవలం సర్వసుఖాలను అనుభవించటానికి కాదు. దైవం గురించి తెలుసుకొని జ్ఞానమార్గంలో పయనించటానికి.

❖ స్త్రీ కి నిజమైన భర్త ఎవరంటే- నిజమైన శాంతే స్త్రీ కి భర్త. భర్త కు నిజమైన భార్య ఎవరంటే- నిజమైన శాంతే పురుషుడికి భార్య.

❖ సంసారంలో ఏదో ఒకటి వస్తా ఉంటాయి. మన శాంతిని కాపాడుకోవడమే నిజమైన సాధన.

- ఎంతో పుణ్యబలం ఉంటేగాని భగవాన్ చెప్పిన మాట మనకు అర్థం కాదు. That is final.

- నీకు నిజం తెలియకపోయినా నీవు ఆరాధించే దేవతా పురుషునికి తెలుసు. ఆ నిజం దగ్గరికి నిన్ను పంపేవరకు ఆయన విడిచిపెట్టడు. ఇప్పుడే కాదు రాబోయే జన్మలో కూడా విడిచిపెట్టడు.

- గురువు ఏ స్థాయిలో ఉన్నాడో ఆ స్థాయికి శిష్యుడు వచ్చేంతవరకు గురువు శిష్యుడిని విడిచిపెట్టడు. శిష్యుడుకంటే గురువే ఎక్కువ కష్టపడాలి.

- అసత్యంలోంచి సత్యాన్ని వేరుచేయగలగడం వివేకం. ఆ పరిశీలనా శక్తి ఉంటే సాధనలతో పనిలేదు. దుఃఖం కలుగచేసే వస్తువు మనకు ఆనందాన్ని ఇస్తుంది అనుకుంటే మనకు వివేకం లేదని అర్థం.

- ప్రపంచంలోని ఏ వస్తువు మీద మనస్సు వాలక పోవడం వైరాగ్యం. అవి నిజంకాదని తెలుస్తాఉంటుంది. అవి నిజం అనుకుంటే మనస్సును ఎంత ఆపుచేసినా అది వెళ్లిపోతుంది. నిజం కాదని అర్థమైతే మనస్సును తోలినా అది వెళ్ళదు.

- ఒక్క స్వరూప సుఖం తప్పించి, ఆత్మసుఖం తప్పించి, ఏ సంతోషం వచ్చినా దుఃఖంగా మారిపోతుంది.

- సత్పురుషుల మంచికర్మ, దుష్టుల చెడ్డకర్మ కలిస్తేనే అవతారం వస్తుంది. అవతార పురుషునికి 'నేను' అనే భావన ఉండదు కాబట్టి వ్యక్తిగత ప్రారబ్ధం ఏమీ ఉండదు. వారిది సమిష్టి ప్రారబ్ధం.

- రావణాసురుడు సీతమ్మను తీసుకుపోతుంటే అందరూ దుఃఖించారు కాని బ్రహ్మదేవుడు సంతోషించాడు. ఎందుకంటే వాడు సీతమ్మను పట్టుకెళ్ళటం లేదు, వాడి మరణాన్ని పట్టుకెళ్తున్నాడు అని సంతోషించాడు.

- 'పాములు, దుష్టులు ఉన్నచోట తిరగకండి, జాగ్రత్తగా ఉండండి' అని వాల్మీకి అన్నాడు. పాములు మిమ్మలను కరిసేస్తాయి. అలాగే దుష్టులకు మీరు ఏమీ అపకారం చేయనక్కర్లేదు, వాళ్ళే అన్యాయం చేసేస్తారు.

- స్వభావాన్ని జయించాలి అంటే ఇతరులతో కాదు నీ లోపలున్న నేనుతో పోరాడాలి.

- నిన్ను నీవు పరిశీలించుకునే కొలది చైతన్యస్థాయి పెరుగుతుంది. జ్ఞానం వస్తుంది. ఇతరులను పరిశీలించే కొలది అజ్ఞానంలో పడిపోతావు. చీకటిలోకాల్లోకి వెళ్లి పడిపోతావు.

- ఎంతో సత్కర్మ చేసుంటేగాని, ఎంతో పుణ్యబలం ఉంటేగాని మనస్సుని పరిశీలించుకోలేము.

- ❖ భైరవిబ్రాహ్మణికి రామకృష్ణుని అంతస్తు తెలుసు. ఆవిడ ఇంటికి వెళ్ళినప్పుడు రామకృష్ణుడు అరుగు మీద కూర్చొని ఏదో తింటూంటే RK ని లోపలికి రమ్మంది. ఎందుకు? అని అడిగితే, మీరు లోపలికి వస్తే మా ఇల్లు కాశి అవుతుందనంది.
- ❖ జ్ఞాని అజ్ఞానికి అర్థంకాడు. అజ్ఞాని వీడి అజ్ఞానాన్ని తీసుకు వెళ్లి జ్ఞాని మీద ఆరోపిస్తాడు. కృష్ణుడు అవతారపురుషుడని మొట్టమొదట గుర్తించింది భీష్ముడు. ఈయన జ్ఞానే. ఆయనా జ్ఞానే.
- ❖ ఏ విషయంలోనూ worry అవ్వకుండా ఉండడం అతిపెద్ద సాధన. పేడలో ఉన్న వస్తువులు, మట్టిలో కలిసిపోయిన వస్తువులు ఎలా ఉంటాయో worry పడటం వలన మీ మనస్సు ప్రకృతిలో కలిసిపోతుంది.
- ❖ మనిషికి గాని, పంచభూతాలకు గాని స్వతంత్రమైన ప్రవృత్తి లేదు. ఈశ్వరుడు ఎక్కడ కూర్చోమంటే అక్కడ కూర్చోవాలి. కనిపిస్తున్న ప్రపంచానికి అధ్యక్షుడు ఈశ్వరుడు.
- ❖ అర్జునుడు అడిగాడు: 'మనిషికి ఇంతోకొంత అలా చేయడం తప్పు అని తెలుస్తోంది. అయినా ఎందుకు తప్పు చేస్తున్నాడు?' అంటే కృష్ణుడు 'కామక్రోధాల వల్ల తప్పులు చేస్తున్నారు' అన్నాడు.
- ❖ ఎప్పుడు గాలివాన వస్తుందో, ఎప్పుడు భూకంపం వస్తుందో, ఎప్పుడు ముక్కులో గాలి తీయాలో ఈశ్వరునికి తెలుసు.
- ❖ తార వాలితో అంటుంది: 'నదికి వరద వచ్చినప్పుడు నీరు ఎంత వేగంగా ప్రవహిస్తుందో, నీ కోపం అంత వేగంగా ఉంది. కోపం ఎక్కువగా ఉండటం వలన రాముడు దేవుడని నీకు తెలియటం లేదు'.
- ❖ సత్యం నీ హృదయంలోనే ఉంది. మనస్సు బయటకి వెళితే బాడి చేసుకుని వస్తుంది, అదే లోపలికి వెళితే పవిత్రం అవుతుంది. అంతేకాదు ఏదైతే ఎప్పుడూ ఉందో అది ఎరుకలోకి వస్తుంది.
- ❖ బ్రహ్మజ్ఞానిలో, వినయంగల పురుషునిలో, కుక్కలో, ఆవులో, ఏనుగులో, కుక్కమాంసం తినే చండాలునిలో ఎవరైతే ఏకవస్తువుని చూస్తున్నారో- వాడు పండితుడు.
- ❖ జ్ఞానులు ఏదైతే జ్ఞానం జ్ఞానం అంటారో దాన్నే భక్తులు శరణాగతి అంటారు. జ్ఞానం అన్నా శరణాగతి అన్నా ఒకటే.
- ❖ ఒక భక్తుడు: 'దేహము, మనస్సు వల్ల ఏదైనా ప్రయోజనం ఉందా?' అని అడిగితే భగవాన్ అన్నారు: 'నీ హృదయంలోని సత్యాన్ని తెలుసుకోడానికి అవి ఎంతవరకు ఉపయోగపడితే అంతవరకే వాటి ప్రయోజనం'.
- ❖ నిద్రలో స్వప్నం వస్తుంది. అలాగే అజ్ఞానంలో జన్మలు వస్తాయి.

- భగవంతుడు ఎంత నిజమో ప్రపంచం అంత అబద్ధం. ప్రపంచం సత్యం, దేవుడు సత్యం అని రెండు సత్యాలు ఉండవు. దేవుడే సత్యం. నీ అజ్ఞానం వలన దేవుడే ప్రపంచం కింద కనిపిస్తుంది, అంతే.
- ఈ మనస్సుకి మేత ఏమిటంటే రూపం, నామం. మన రూపంతో నామంతో తాదాప్యం వదిలేస్తే మనస్సు natural గా చచ్చిపోతుంది.
- గాఢ నిద్రలో శరీరం ఉందని నీవు అనుకోవటం లేదు. మెలుకువ వచ్చాక, మనస్సు వచ్చాక అనుకుంటున్నావు. పగలు పీడించుకొని తింటున్నాడు, రాత్రులు పోతున్నాడు. ఈ మనస్సుగారు ఎవరు? అని నీవు విచారణ చేయి.
- మౌనం బంగారం; శబ్ధం రాగి, వెండి. మౌనం మిమ్మల్ని హృదయంలోకి తీసుకెళ్ళినంత వేగంగా శబ్ధం తీసుకెళ్లదు. కాని మనకు మౌనం ఇష్టం ఉండదు. శబ్ధం అంటే ఇష్టపడతారు.
- మనస్సు ఎక్కడైతే అణిగిపోయిందో అక్కడనుంచే మౌనం వస్తుంది. మౌనం బోధించినట్లు శబ్ధం బోధించలేదు. శబ్దానికి నోరు కావాలి కాని మౌనానికి నోరు అక్కర్లేదు.
- నన్ను నేను ప్రేమించుకుంటాను కాని ఇతరులను ప్రేమించను. ఇతరులను ద్వేషిస్తాను కాని నన్ను నేను ద్వేషించుకోను. మీరు నేను ఒకటే అని తెలియకపోవడం వల్ల ద్వేషించటం జరుగుతుంది.
- మనందరం ఒకటే. ఒకటి అన్న సంగతి అనుభవంలో లేదు. మనందరం ఒకటే అని తెలిసే వరకు శవాలు మోస్తూ ఉండవలసిందే. అబేధస్థితి రావాలి.
- కోపం వచ్చినప్పుడు బుద్ధి పని చేయదు. విరోధి ఎంత అపకారం చేస్తాడో అంత అపకారం చేసి వెళ్ళిపోతుందంట కోపం.
- సుగ్రీవుడు రామునితో అంటాడు: 'నీకేదైనా కష్టం, దుఃఖం లేక బాధ వస్తే అవి నాకే వచ్చింది అనుకుంటాను; నువ్వు కూడా నా విషయంలో అలాగే అనుకో. నేను నీకెంత శ్రద్ధగా పనిచేస్తానో, నా పని కూడా అంత శ్రద్ధగా చేసిపెట్టు'.
- భిన్నత్వం ఉన్నంత కాలం నన్ను చూస్తే మీకు భయం మిమ్మలను చూస్తే నాకు భయం.
- నేను అనే తలంపు మనస్సు అట్టడుగున ఉంది. మూలంలో ఎక్కడో లోపల ఉంది. నేను అనే తలంపు పెట్టుకుని చేస్తే పుణ్యం గాని, పాపం గాని ఎత్తుకి ఎత్తు అనుభవించాలి.
- కల్పించిన గొడవలు వదిలేస్తే ఉన్నది ఉన్నట్లుగా తెలుస్తుంది. దేహాత్మబుద్ధి ఉన్నంత కాలం సాధన చేయాలి.

- భగవాన్ అంటారు: 'సత్పురుషుల సహవాసం ఎటువంటిది అంటే వంటచేస్తారు, ఆకువేస్తారు, ముద్దకలిపి పెడతారు. నువ్వు మింగటం అనే పనిచేస్తే సరిపోతుంది'.
- తాను ఏ స్థితిలో ఉన్నాడో ఆ స్థితిని పొందింప చేసేంతవరకు ఒక బోయవాడు జంతువును ఎలా వెంటాడుతాడో తన స్వరూపాన్ని ఇచ్చేవరకు గురువు అలా వెంటాడుతాడు.
- స్మశానంలో బంధువులతో స్నేహితులతో సంబంధం తెగిపోతుంది కాని తెగని సంబంధం ఒక్కటే -అది గురువుతో ఉన్న సంబంధం.
- భగవద్గీతలో పరమాత్మ అన్నాడు: 'ఆత్మదాకా వెళ్ళద్దు. నీ మనస్సును విషయాలకు అప్పజెప్పేబదులు బుద్ధికి అప్పజెప్పండి. బుద్ధిలో reason ఉంటుంది. మనస్సును బాగుచేసుకునే క్రమంలో పెడుతుంది'.
- తెలివితక్కువ వాళ్ళు దేహంతో, తెలివైనవారు మనస్సుతో తాదాప్యం పొంది పాడైపోతున్నారు.
- బుద్ధి అంటే driver. driver బాగోగులు చూస్తాం లేకపోతే accident కి గురిఅవుతాం. కార్ driver ను ఇంత బాగా చూసుకుంటే బుద్ధి అనే driver ను ఇంకెంత బాగా చూసుకోవాలి?
- కోరికలు తీరితే ఎంతోకొంత శాంతి వస్తుంది కాని గురువనుగ్రహం వలన వచ్చే శాంతి లౌకికమైన శాంతి వంటిది కాదు. కోరికల మీద వేటి మీదా ఆధారపడని శాంతి గురువనుగ్రహం వల్లనే సాధ్యం.
- Life is work - అయితే work లోని secret తెలుసుకొని చేస్తే మనస్సు అణిగిపోతుంది.
- ఆలోచన ప్రధానంగా జీవించండి. మిగితావన్నీ విడిచిపెట్టండి. శాంతచిత్తంతో మీ వంతుకు వచ్చిన పనిని చేసుకోండి. పాత వాసనలు పోతాయి. కొత్తవి రావు. అప్పుడు బుద్ధి బాగుపడి reason వస్తుంది.
- శారీరిక అనారోగ్యం కంటే మానసిక అనారోగ్యం తో బాధపడేవాళ్ళే ఎక్కువ. రోగం ముందు మనస్సులో పుట్టి తర్వాత శరీరం మీదకు వస్తుంది.
- 'నీకున్న అవకాశాలను సమాజానికి ఉపయోగించకపోతే ఎవరో కాదు నువ్వే పెద్ద దొంగవు' అన్నాడు పరమాత్మ.
- జ్ఞానం అమాంతంగా కలగదు. అంచెలంచెలుగా అభివృద్ధి చెందాలి. దానికి సత్పురుషులను ఆశ్రయించాలి.

- కొంతమంది కలిసిరాదంటే చిన్నపనైనా చేయరు. మా ఇంటికి వస్తే మాకేమి తెస్తావు? మీ ఇంటికి వస్తే మాకేమి ఇస్తావు? వెయ్యి కోట్లు ఉన్నా ఈ బాపతి జనం కూలివాళ్ళతో సమానం అన్నాడు పరమాత్మ.
- సాంఖ్యయోగం, కర్మయోగం - ఈ రెండు మార్గాల్లో ఏ మార్గంలో ప్రయాణించినా పొందే గమ్యం ఒక్కటే. కాదు వేరు అని ఎవరైనా చెబితే చంటిపిల్లల మాటలు అనుకోండి అని పరమాత్మ చెప్పాడు.
- శాస్త్ర జ్ఞానం వేరు విజ్ఞానం వేరు. విజ్ఞానం అంటే అనుభవజ్ఞానం.మనకు శాస్త్రపాండిత్యమే కాని అనుభవజ్ఞానం లేదు. థియరీయే కాని ప్రాక్టికాలిటీ లేదు.
- అమెరికన్స్ పని దగ్గర బద్ధకించరు అందుకే ఐశ్వర్యవంతులయ్యారు. కృష్ణుడు చెప్పింది మనకంటే వాళ్ళే ఎక్కువ పాటిస్తున్నారు. వాళ్ళు అలసిపోతున్నాం అంటారు కాని పని మానరు.
- ఉపనిశత్తులన్నీ గురుశిష్యులు చెట్లకింద కూర్చొని చెప్పుకున్నవి కాని గీత అలా చెప్పింది కాదు. భీకరయుద్ధ మధ్యంలో చెప్పింది. అలా చెప్పటం ఒక్క పరమాత్మకే సాధ్యం అయింది.
- ఏదో శాస్త్రాలు చదివేస్తే జ్ఞానం ఎలా వస్తుంది? పిల్లలు కూడా పాఠాలు కంఠస్థా పడుతున్నారు కదా. గీత చదివి ఏదో నేర్చేసుకోవడం కాదు. దాన్ని ఆచరించాలి, జీవించాలి.
- పేరు, ప్రతిష్ట, కీర్తి పదవుల కంటే ఆకాశంలో మెరుపులు నయం కనుక ఇవేమీ ఆశించకుండా నీ duty నువ్వు చెయ్యి.
- భగవంతునికి దూరమయ్యే కొద్ది లోకానికి దగ్గరౌతాం. లోకానికి దూరమయ్యే కొద్ది భగవంతునికి దగ్గరౌతాం. అందుచేత ఈశ్వర ప్రీత్యర్థం మన duty మనం చేయాలి కాని లోకంతో ఎక్కువ అనుబంధం పనికి రాదు.
- జీవుడికి స్థానం హృదయమే. హృదయంలోంచి జారటమే మనస్సు, అదే జీవలక్షణం. ఈ జీవలక్షణాలు పోగొట్టుకోకుండా జనన మరణ చక్రంలోంచి బయటకు రాలేము.
- మహమ్మద్ ప్రవక్త అంతటి వాడిని ఎవరైనా ఏమైనా అడిగితే: 'అల్లా సమాధానం చెబితే మీ ప్రశ్నకు సమాధానం చెప్పగలను లేకపోతే నేనేమి చెప్పగలను?' అనేవాడట. ఇంక మనమెంత?
- లోకం పని ఒక్కటే చూస్తుంది కాని ఈశ్వరుడు ఏ ఉద్దేశ్యంతో ఆ పని చేస్తున్నావో చూస్తాడు.
- కర్మని యోగంగా చేయటం ధర్మం. దీనివల్ల పొందేది బ్రహ్మం.

- మనకు ఏ క్షణానికి ఏ తలంపు వస్తే ఆ తలంపు ఒక్కటే నిజం అనిపిస్తుంది. అదే మాయ. వివేకంతో కూడిన వైరాగ్యం కలిగిన వాడు ఈ మాయలో పడడు.

- 'కర్మయోగం ద్వారా ధర్మాన్ని ఆచరిస్తే మోక్షం యొక్క రుచి అందుతుంది' అన్నాడు బుద్ధుడు. సముద్రం నీరు ఉప్పుగా ఉండటం ఎంత సహజంగా తెలుస్తుందో ధర్మాన్ని ఆచరించేవాడికి నిర్వాణసుఖ రుచి అంత సహజంగా తెలుస్తుంది.

- బజారు తిండి తగ్గించాలి లేకపోతే శారీరిక, మానసిక ఆరోగ్యం పాడై బుద్ధి స్థిరత్వాన్ని కోల్పోతుంది. హోటల్ కి వెళ్ళకుండా వండుకొని తినే పురుషుల వద్ద క్రమశిక్షణ ఉంటుంది. ఆహారశుద్ధి లేకుండా బుద్ధిశుద్ధి అవ్వదు.

- కారణం కనిపిస్తుంటే అది నిజమైన ప్రేమ కాదు. ఆ కారణం తీరాక ప్రేమపోతుంది. భగవంతుని మీద ప్రేమ ఉండాలి కాని కారణం కనపడకూడదు. అప్పుడు భక్తి యోగం అవుతుంది. ఆ నిష్కామభక్తి కి భగవదానుభావం కలుగుతుంది.

- Nobody is everybody's అని శాస్త్రంలో ఉంది. మనోదేహాలకు అతీతుడైనవాడు nobody. వాడు అందరి వాడు అవుతాడు. everybody చేత ప్రేమించబడతాడు. ఉదాహరణకు గాంధీ, లింకన్ అటువంటివారు.

- కర్మకు కారకుడవౌతే అది మంచి పని అయినా నిన్ను బంధిస్తుంది అన్నాడు పరమాత్మ.

- దేహానికి అతీతులైన వారిగురించి తీర్పులు చెప్పకండి. వాళ్ళ దగ్గరికి వెళ్లి నేర్చుకొని తరించండి. కృష్ణుడి మీద judgements చెబుతూంటే గీత మనకు ఏమి అర్థం అవుతుంది?

- సజ్జనసాంగత్యం సహజమైన గాలి వంటిది, కృత్రిమమైనది కాదు. అది పూర్వపుణ్యం లేకుండా లభించదు. దానికి ఎంతో సత్కర్మ ఉండాలి. సజ్జనసాంగత్యం లో పునర్జన్మ హేతువులన్నీ కాలి బూడిద అవుతాయి.

- ఏటిగట్టు వంకర వంకర్లుగా ఉన్నా నీరు వంకరగా ఉండదు. మన రూపాలు, మనస్సులో గుణాలు ఎలా ఉన్నా అంతర్యామిగా ఉన్న ఈశ్వరుడు ఒక్కడే. వాడిని చూసేవాడికి రాగద్వేషాలు నశిస్తాయి.

- ఒకాయనకు కాంగ్రెస్ party అంటే ఇష్టం. కాళ్ళు ఇరిగినవి అంటే ఏ party అనేవారు. తెలుగుదేశం అంటే సంతోషించేవారు. కాంగ్రెస్ అంటే ఇది తెలుగుదేశం వారి కుట్ర అనేవారు. ఇష్టాఅయిష్టాలు అంత బలీయమైనవి.

- ఉపదేశసరంలో వస్తుంది: అష్టరూపాల్లో ( ఐదు పంచభూతాలు, సూర్యుడు, చంద్రుడు, జీవుడు) ఉన్నది ఈశ్వరుడే.

- తినేది మీరైనప్పటికీ జఠరాగ్ని రూపంలో ఉన్నవాడు కూడా ఆయనే. మనం లేము. ఈశ్వరుడు ఒక్కడే సత్యం.

❖ 'ఆత్మ విశ్వాసం, ఆత్మ జ్ఞానం, ఆత్మ సంయమనం - ఇవే జీవితానికి అవసరాలు. ఇవి తప్పించి ఉదయం లేసిన మొదలు ఎన్ని అవసరాలు తీర్చుకుంటున్నా ఈ మూడూ లేని జీవితం ఎండమావే అవుతుంది' అన్నారు భగవాన్.

❖ జీవితానికి ధనం, భోగభాగ్యాలు, సంపదలు, ఐశ్వర్యం ముఖ్యం అనుకుంటాం. కాని వీటికంటే జ్ఞానం పొందాలనే లక్ష్యం కలిగి ఉండటమే ముఖ్యం అని గుర్తించగలిగేలా సజ్జనసాంగత్యం నిన్ను prepare చేస్తుంది.

❖ రజో, తమో, సత్త్వ- ఈ మూడు గుణాల్లోనే మాయంతా ఉంది. గుణ రహితునికి గాని బ్రహ్మజ్ఞానం కలుగదు. రజో తమో గుణాల్లోంచి బయటకు రావాలంటే సత్త్వగుణం లో ఉండి ధర్మాన్ని ఆచరించాలి.

❖ మా అరుగుమీదకు వచ్చేవారిలో నూటికి 5 మంది ముముక్షువులైతే మిగితా 95 మంది మానసిక అనారోగ్యంతో బాధపడేవారు. మాది ఆసుపత్రే. మీ అనారోగ్యానికి ఫలానా ఆకర్షణ కారణం అని చెప్పేసి వారిని పంపుతాం.

❖ రజోగుణస్తుడు కోరికతో పనిచేస్తాడు. తమోగుణస్తుడికి శరీరం, మనస్సు రెండూ సోమరితనానికి అలవాటు పడుంటాయి. సత్త్వగుణస్తుడికి మంచి ఏదో చెడు ఏదో తెలుస్తూ ఉంటుంది కాని మంచిని ఆచరించలేకపోతాడు.

❖ భగవంతుడు అంతర్యామి, సర్వసాక్షి, సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు. మరో 5 నిమిషాల్లో ఏ తలంపు వస్తుందో మనకు తెలియదు కాని ఒక గంట తర్వాత మనకు ఏ తలంపు వస్తుందో భగవంతుడు చెప్పగలడు.

❖ మనంతట మనం స్నానం చేయొచ్చు లేక ఎవరైనా మనలను చెరువులో గెంటినా స్నానం జరుగుతుంది. అలాగే వివేకవంతుడు, వివేకహీనుడు ఇద్దరూ మంచి పనులు చేయొచ్చు కాని భగవంతుడు లోపలి భావన చూస్తాడు.

❖ సాధనలో మీకు సందేహాలు వస్తుంటే 700 శ్లోకాలలో ఏదో ఒక శ్లోకం నీ సందేహాన్ని నివృత్తి చేస్తుంది. మనస్సులో వచ్చే ప్రతీ బలహీనతకు తగిన విధముగా diagnosis గీతలో చెప్పబడింది.

❖ గీతలో చెప్పిన విధంగానే లోకాలన్నీ పరిపాలిస్తున్నాను. అదే నా constitution అని చెప్పాడు పరమాత్మ. అసలు ఒక చిన్న భగవద్గీత పుస్తకము table మీద పెట్టుకుని రోజు ఒక పుష్పం అర్పించి నమస్కరించినా చాలు మనం తరిస్తాం.

❖ గుళ్ళో ఉన్న దేవుడిని మనం మోసం చేయచ్చును ఎందుచేతనంటే మనం కల్పించిన దేవుడే కాబట్టి. ఇక్కడ హృదయంలో ఉన్నవాడిని మనం మోసం చేయలేము కారణం వాడిని మనం కల్పించలేదు కాబట్టి మోసపోడు.

❖ కొంతమంది చాడీలు చెప్పి సంతోషిస్తా ఉంటారు. అలా సంతోషించే వారు రెట్టింపు కు రెట్టింపు వడ్డీతో సహా దుఃఖాన్ని అనుభవిస్తారు. మాటలో గాని చేతలో గాని హింసా ప్రవృత్తి ఉంటే దుఃఖం అనుభవించి తీరాలి.

- ఆచార్యులవారు అన్నారు: 'ఈ ప్రపంచంలో అన్నిటికన్నా కష్టమైన పని డబ్బు సంపాదించడం లేక చదువుకోవడం కాదు; మనస్సు చేతిలో మనం ఉండకుండా మనస్సును మనచేతిలో ఉండేలా చూసుకోవడం అతి కష్టమైన పని'.
- 'ఎవరితోనైనా స్నేహం చేయబోయే ముందు పదిసార్లు ఆలోచించు. ఒకవేళ ఆ స్నేహం వదిలివేయవలసొస్తే 100 సార్లు ఆలోచించు' అన్నారు ఆచార్యులవారు.
- మీ చీరకు రవికుల గుడ్డ తీసుకునేటప్పుడు matching చూసుకుంటారు. అలాగే మీ మాటకి పనికి matching ఉందో లేదో చూసుకోండి. అలా కుదరకపోతే నోరుమూసుకొని కూర్చోండి.
- ఇచ్చేవారిలో పవిత్రత, వినయం లేనప్పుడు వారు ఏదైనా ఇచ్చినా స్వీకరించకండి. దానిని మర్యాదగా తిరస్కరించండి. లోపల యోగ్యత ఉంటే వారు అరటిపండు ఇచ్చినా సంతోషంగా స్వీకరించండి.
- మీరు ఎవరితోనూ పోల్చుకోవద్దు. పోల్చుకుంటే పాపం వస్తుంది. మీ పిల్లలకు సమానంగా పంచిపెట్టినా బాగుపడేవారుంటారు, పాడైపోయేవారుంటారు. మన చేతివేళ్ళే సమానంగా లేవు. కనుక ఇతరులతో పోల్చుకోకు.
- ఇతరులను అనుసరించవద్దు. మీ సంసారాన్ని బట్టి, మీ పద్ధతిని బట్టి ఉండండి.
- ఒక professor గారు అన్నారు: 'ఇండియా లో ఉన్న ధనవంతులు ప్రజల దగ్గర 100-200 కోట్లు పుచ్చుకొని ఏదో ఒక వంపుపెట్టి తిరిగివ్వటంలేదు. కనుక ఇండియాలో ఎవ్వరూ ధనవంతులు లేరు. అందరూ పేదవాళ్ళే'.
- ఇప్పటి ధనవంతులకు ఎంత ధనం ఉన్నా సంతృప్తి ఉండటం లేదు. సంతృప్తి లేనివాడు ప్రతివాడు పేదవాడే. ఎంత డబ్బున్నా తృప్తిలేనప్పుడు నీకు జ్ఞానం ఏమిటి? నీ మనస్సు అంతర్ముఖం ఎలా అవుతుంది?
- ఇక్కడ నుంచి మనం కాశి వెళ్ళాలి, కాశి ఎలా వెళ్ళాలో తెలుసుకుంటాం కానీ ఇంట్లో గడప దాటం అనుకోండి- ఈ భక్తి గ్రంథాలు చదివినా మోక్షకాంక్ష లేనివారు అటువంటివారే. మోక్షం పుస్తకాల్లో లేదు, నీ హృదయంలో ఉంది.
- ఇంగ్లాండ్ వెళ్ళాలి కాని ఇండియా సరిహద్దులు దాటము అంటే ఆ మాటకు అర్థంలేదు. అలాగే జీవుడికి వాడి రూపము, నామము సరిహద్దులు. ఈ సరిహద్దులు దాటకుండా ఏ మార్గంలో పయనించినా ఆత్మజ్ఞానం కలుగదు.
- తిరువళ్ళువరు అన్నారు: 'మీకు ఎంత జ్ఞానం ఉన్నా, మీరు ఎంతటి చైతన్యస్థాయి అందుకున్నా, ఎంత కాలం జీవించుంటే అంతకాలం సత్కర్మ విడవకండి. నీరు ఒంటిని కడిగినట్లు సత్కర్మ మనస్సుని కడుగుతుంది'.

❖ ఒక భక్తుడు భగవాన్ని అడిగాడు: 'నాకు మోక్షం ఎప్పుడు వస్తుంది?' అంటే భగవాన్ అన్నారు: 'నీ కర్మ ఖర్చు అయ్యాక వస్తుంది. కర్తృత్వంతో పని చేస్తున్నప్పుడు ఆ కర్మ ఖర్చు అవ్వకుండా నీకు జ్ఞానం ఎలా వస్తుంది?'

❖ ఉన్నదాన్ని ఉన్నట్లుగా తెలుసుకోవటమే జ్ఞానం. అట్టిజ్ఞాని మాత్రమే నా స్వరూపాన్ని పొందుతాడు అన్నాడు పరమాత్మ. అక్కడికి సంతృప్తి చెందక 'వాడు నేను ఒక్కటే. వాడికి పెట్టిన నమస్కారం నాకే చెందుతుంది' అన్నాడు.

❖ నీవు ఎవరికి ఏ ఉపకారం చేసినా అది అంతర్యామిగా ఉన్న నారాయణునికే అందుతుంది. నారాయణుడు అంతర్యామిగా లేకుండా ఒక్క శరీరం కూడా భూమి మీదకు రావటానికి వీలులేదు.

❖ 'ప్రతీ మనిషికి వాడి మనస్సు చపలంగా ఉంటుంది. అంతకంటే చపలమైనది ధనం. అటువంటి కొంపలు, వ్యక్తులు, కంపెనీలు మార్చే ధనాన్ని చూచి నువ్వు సుఖపడదాము అనుకుంటున్నావా పిచ్చివాడా' అన్నారు ఆచార్యులవారు.

❖ ధనం ఉంటే ఉండనివ్వండి. దానితో తాదాప్యం చెందితే దేహాభిమానం పెరుగిపోతుంది. ఆస్తి మాది అనుకోకండి, దేవుడిది అనుకోండి.

❖ సృష్టిలో నువ్వు ఏ పని చేసినా దేవుడికి పూజచేస్తున్నాను అని చేస్తే నీ శరీరం ఇక్కడ తిరుగాడుతున్నప్పుడే ఆత్మ సుఖాన్ని, ఆత్మ శాంతిని, ఆత్మ జ్ఞానాన్ని ఇక్కడే ఇప్పుడే అనుభవించవచ్చు.

❖ సత్కర్మ నిశ్శబ్దంగా చేస్తుంటే మనస్సు దేహం చుట్టూ తిరగడం మానేసి దాని స్వస్తానానికి అది వెళ్ళిపోతుంది. అంటే నీ మనస్సు హృదయాభిముఖంగా ప్రయాణం చేస్తుంది. నీకు అంతర్ దృష్టి కలుగుతుంది.

❖ ఎప్పుడైనా అవమానం వస్తే సహించటం నేర్చుకో. అలా నేర్చుకుంటే లౌకికుల మాటలు ఎలా ఉన్నా నీ హృదయం యొక్క లోతులు పెరుగుతాయి. నీ హృదయం యొక్క సౌందర్యం పెరుగుతుంది.

❖ సాధన పేరు మీద మీకు దెబ్బలు తగలకుండా, ఇబ్బందులు లేకుండా మిమ్మల్ని గమ్యానికి చేర్చటానికి చూస్తున్నాం. ఈ సాధన మేము చేస్తున్నాం, tire అయిపోతున్నాం అనే భావన లేకుండా గమ్యానికి తీసుకెళ్ళటానికి ప్రయత్నిస్తున్నాం.

❖ కారుని ఎదరికి నడపడం కంటే వెనక్కి నడపడం కష్టం. అలాగే నీ మనస్సుని బాహ్యాముఖానికి పంపడం తేలికే కాని అది ఎక్కడనుంచి వచ్చిందో అక్కడికి తోలుకెళ్ళడం కష్టం.

❖ 'జీవకోటి పట్ల ఎవడైతే తన సహృదయాన్ని చూపిస్తున్నాడో, తనను తాను ఎలా ప్రేమించుకుంటాడో అలా ఇతరులను కూడా ఎవడైతే ప్రేమిస్తున్నాడో, వాడు మాత్రమే పూజార్హుడు' అన్నారు ఆచార్యుల వారు.



- వర్షం వచ్చినప్పుడు భూమి తడిచినట్లు, ఎవరైతే తన దయతో, తన అనుగ్రహంతో ఈ ప్రపంచాన్ని తడుపుతున్నాడో వాడు మాత్రమే పూజార్హుడు.

- గీతలో పరమాత్మ అన్నాడు: 'నాకు ఇష్టంలేని పనులు ఎవరైనా చేస్తూంటే వాళ్ళతో సహవాసం నెమ్మదిగా, జాగ్రత్తగా, నిష్ఠూరాలు లేకుండా వదులుకోండి. 'ఎందుకు వదులుకున్నాను?' అనే తలంపు లేకుండా వదులుకోండి'.

- మీ చిన్న చిన్న కిరోసిన్ oil దీపాల్లాంటి తెలివితేటలతో భగవంతుడిని కొలవకండి. ఆయనంతట ఆయనే పట్టుబడాలి. 'బ్రహ్మం ఎవరికి తెలియబడాలి అనుకుంటే వారికి మాత్రమే తెలియబడుతుంది' అని ఉపనిషత్తులో ఉంది.

- భగవాన్ అన్నారు: 'ఈశ్వరుని దయే ఈశ్వరుణ్ణి స్మరింపచేస్తుంది. మీకు తెలియకపోవడం వల్ల ఈశ్వరుని దయలేదని అంటున్నారు'.

- బెంగ అసత్యం లోనుంచి వస్తుంది. సుఖం సత్యం లోనుంచి వస్తుంది. సత్యసాక్షాత్కారం అయ్యేంతవరకు బెంగలు పెట్టుకోవడం మానము.

- గురునానక్ అన్నారు: 'నాకు వెయ్యి కోట్లు ఉందని అనుకుంటారు. నువ్వు చచ్చేటప్పుడు ఇంట్లోంచి గుండుసూది కూడా పట్టుకెళ్ళలేవు. మరి బెంగదేనికి? సంతోషం దేనికి?'

- డబ్బుందని గర్వం తెచ్చుకుంటే డబ్బు కూడా రాదు కాని గర్వం కూడా వచ్చేస్తుంది. ఆ గర్వం పోగొట్టుకోడానికి 100 జన్మలు సాధన చేయాలి. ఏదో సంపాదించావు. ఎవడో తింటాడు. నీ మాట ఏమిటి? నీవేమైనా పవిత్రుడయ్యావా?

- అనుకునేది మన సంకల్పం. జరిగేది ఈశ్వర సంకల్పం. ఇందులో పొంగిపోయేది లేదు, కుంగిపోయేది లేదు. ఎందుకు బెంగపెట్టుకుంటున్నామంటే తెలియనితనం వల్ల.

- నీ హృదయం లోంచి శాంతి వస్తుంది కానీ నువ్వు కల్పించుకున్న గొడవల్లోంచి శాంతి రాదు. ఈ అరాచకానికి, అశాంతికి దేహం నేను అనే బుద్ధి కారణం.

- ఒళ్ళు కాలిపోతూ ఉంటే thermometer నోట్లో పెట్టుకోవడం ఎందుకు? జ్వరం అని తెలుస్తోంది కదా. అలాగే pleasure, pain లోపలికి తీసుకుంటే నీకు అజ్ఞానం ఉన్నట్లే.

- సృష్టిలో బెంగపెట్టుకునేదంటూ లేకపోయినా ఏదో ఒక కారణంతో బెంగ పెట్టుకుంటావు. సృష్టిలో మీరు పొంగిపోయే విషయం కాని దుఃఖపడే విషయం కాని ఏమీలేవు. అంతా మీ మనస్సు కల్పితమే.

- నీ జీవితంలో జరిగే  సంఘటనలు, ప్రపంచంలో జరిగే సంఘటనలు నిజం కాకపోయినా, నిజం అనుకోవడం వల్ల వాటి ప్రభావం మీ మీద పడుతుంది. దీనికి కారణం మీ దేహబుద్ధి.
- తల్లిగర్భం లో నుంచి బయటకు వచ్చిన మొదలు స్మశానానికి వెళ్ళేవరకు ఎవరి జీవితంకూడా uniform గా వెళ్ళదు. Leo Tolstoy అనే రచయిత 40 గదులున్న మేడలో పుట్టినా చనిపోయేటప్పుడు రైల్వే platform మీద పోయాడు.
- Tolstoy అన్నాడు: 'మీ ఇంట్లో చిన్న నిప్పురవ్వ వదిలేస్తే ఇల్లు తగలపడిపోవచ్చు'. అలాగే వాసనలు చిన్నవని వదిలేస్తే, అవి పునర్జన్మలకు కారణాలుగా పెరిగి మీ కొంప ముంచేస్తుంది.
- లోపల దుష్టబుద్ధి పెట్టుకుని పైకి మంచివాడిగా నటిస్తే 'నిన్ను నీవు ఎందుకు మోసం చేసుకుంటున్నావు?' అని తిట్టేవారు రామకృష్ణులు.
- శాస్త్రంలో 'ఇతరులను హింస పెట్టకండి' అని ఉంది. ఇతరులను హింసించడం ఎంత పాపమో మిమ్మల్ని మీరు హింస పెట్టుకోవడం కూడా అంతే పాపం. నిన్ను నీవు హింసించుకున్నా దేహబుద్ధి పెరుగుతుంది.
- ఇష్టమున్నది జరిగితే ఒరిగేది లేదు; ఇష్టంలేనిది జరిగితే పాడైపోయేది లేదు. ఇష్టమైనది మంచి, ఇష్టంలేనిది చెడు అని అంటాము- అవి జీవలక్షణాలు.
- భగవంతుడు చూసేది ఏమిటంటే మీకు ఇష్టమైన సంఘటనలు వచ్చినా, ఇష్టంలేని సంఘటనలు వచ్చినా, మీరు సమానంగా ఉంటున్నారా లేదా అని. అలా లేకపోతే సున్నా.
- సృష్టిలో బెంగపెట్టుకోతగినవిషయం ఏదీ లేదు. ఉన్నది ఈశ్వరుడే, నీవు లేవు. మీకు ఇష్టంలేని పనులు ఈశ్వరుడు చేస్తుంటే- అది మనకు సద్బుద్ధి కలుగచేయడానికే చేస్తున్నాడు.
- లోకం మన బాహ్యసౌందర్యాన్ని చూస్తుంది కాని ఈశ్వరుడు మన హృదయసౌందర్యాన్ని చూస్తాడు.
- కళ్ళతో మంచి దృశ్యాలు చూడాలి, చెవులతో మంచి మాటలు వినాలి, చేతులతో మంచి పనులు చేయాలి- ఎందుకు? అంటే mind source లో ఎక్కువ సేపు ఉండటానికి.
- అరుణగిరికి ఒక పేరుంది: 'చంపక చంపెడి మందు'. అరుణాచలాన్ని చింతించగా చింతిచగా అది మీ శరీరాన్ని చంపదు. మీ శరీరంతో ఉన్న తాదాప్యాన్ని చంపుతుంది.

- ❖ దేహవాసన (దేహమే నేను అనుకోవడం), లోకవాసన (గౌరవాలు ఆశించడం), శాస్త్ర వాసన (భగవంతుడిని హృదయంలో వెదకకుండా శాస్త్రంలో వెదకడం)- ఏ రకమైన కోరిక వచ్చినా వీటిలోనుండే వస్తాయి.
- ❖ అరుణాచలానికి 'శాంతిమలై' అనే పేరుంది. అంటే శాంతినిచ్చే కొండ అని అర్థం. మనస్సులో అరుణగిరి రూపాన్ని స్మరించగా స్మరించగా శాంతిని ప్రసాదిస్తుంది.
- ❖ భగవాన్ కొండ గురించి అన్నారు: 'అది చేసుకునే పని చేసుకుపోతుంది. తాను చేసే పని ఇతరులు గుర్తించాలి అనుకోదు. కొండ అనుగ్రహం వస్తుంటే మీ పక్క వారికి కూడా తెలియదు'.
- ❖ అక్షరమణమాలలో భగవాన్ అన్నారు: 'ఓ అరుణాచలా! నువ్వు silent గా work చేస్తావని భక్తులతో చెబుతున్నాను. అలా చెప్పడం కూడా నీకు ఇష్టం ఉండదు. నీకు ఇష్టంలేని పని చేస్తున్నందుకు నన్ను క్షమించు'.
- ❖ భగవాన్ అన్నారు: 'అరుణాచలా! నాకు doctor వి నువ్వే, మందు నువ్వే. మందులు రాసిచ్చి అక్కడికి ఇక్కడికి వెళ్లి రమ్మనకు. అద్దం చేసే పనిచేసి వదిలేయకు. x-ray చేసే పనిచేసి వదిలేయకు. వైద్యునిలా నా రోగాన్ని తొలగించు'.
- ❖ రామకృష్ణుడు అన్నాడు: 'ఒక దొంగకి పక్క గదిలో బంగారం ఉందని తెలిస్తే, ఇంట్లో వారు ఎప్పుడు పడుకుంటారా, మనం ఆ బంగారాన్ని ఎప్పుడు దొంగిలిద్దామా అని ఉంటుంది. భగవంతుని పట్ల భక్తుని ప్రేమ అలా ఉండాలి'.
- ❖ బాహ్యంగా ఎవ్వరైనా అన్నం పెట్టవచ్చు, బట్టలు ఇవ్వవచ్చు కాని mind control మాత్రం ఒక్క గురువు గాని, దేవుడు గాని ఇవ్వాలి. అది ఈశ్వరునికి లేక గురువుకు మాత్రమే సాధ్యం.
- ❖ mind నీ brain లో ఎంత natural గా ఉంటుందో అంత natural గా నీ హృదయంలో ఉండాలి. కాని పూర్వజన్మ వాసన అలా ఉండనివ్వదు. mind హృదయంలోకి withdraw అయితేగాని రాత్రి నిద్రరాదు. ఇంతకీ దొంగ మైండే.
- ❖ భగవాన్ సిద్ధాంతం ఏమిటంటే: ఒక్క బ్రహ్మం తప్పించి అన్నీ తలంపులే. చచ్చిపోవడం, పుట్టడం అన్నీ తలంపులే. మేము బాగున్నం అంటారు బాగోలేదు అంటారు. బాగుండడం, బాగోలేకపోవడం రెండూ తలంపులే.
- ❖ భగవాన్ అన్నారు: 'ఓ అరుణాచల, భౌతికమైన అగ్ని ఈ దేహాన్ని కాల్చి బూడిద చేయక ముందే నీ జ్ఞానాగ్ని పంపించి నా జీవలక్షణాలను కాల్చి బూడిద చెయ్యి'.
- ❖ ఈ వాక్యాన్ని మంత్రంలా పట్టుకుని వ్రేలాడండి: నేను ఉంటే అంతా ఉంది. నేను లేకపోతే ఏమీ లేదు. ముందు వచ్చిన నేనుని తెలుసుకోకుండా రాముడు కనిపించాడన్నా, ఆ నేనెంత అబద్ధమో ఆ కనిపించిన దేవుడు అంతే అబద్ధం.

❖ తులసీదాస్ భార్య తులసీదాస్ తో అంది: 'మీకు నా మీద సహజంగా ప్రేమ ఉంది. నా వైపు ప్రవహిస్తున్న ప్రేమను రాముని వైపు ప్రవహింపచేస్తే చాలు అంది'. ఈ ఒక్క వాక్యమే సరిపోయింది. తులసీదాస్ జ్ఞాని అయిపోయాడు.

❖ అసూయ గురించి ఉదాహరణగా పీతల కథ: 10 పీతలను ఒక బుట్టలో పెడితే అందులో ఒక పీత పైకి రావడానికి చూస్తుంటే ఇంకోటి క్రిందికి లాగేస్తుంది. ఒక పీతకు ఇంకో పీతకు పడదు. అలాగే ఆ బుట్టలోనే తిరుగుతూ ఉంటాయి.

❖ మద్రాస్ మైలాపూర్ లో కార్ వెనకాల కార్ వస్తానే ఉంటాయి. రోడ్డు కనిపించదు. అలాగే మనస్సు మూలం చూద్దామన్నా తలంపు వెనకాల తలంపు వచ్చేస్తుంటే ఆ తలంపులే నిజమనిపిస్తాయి.

❖ రామకృష్ణుడు అన్నాడు: 'నీటిలో పడవ ఉండవచ్చు కాని పడవలోకి నీరు రానివ్వకూడదు'. అలాగే బయట ౧౦ గొడవలు ఉండవచ్చు కాని వాటిని లోపలకు రానివ్వకు.

❖ నేను అనేది ఒక ఫీలింగ్. అది నిజంకాదు. దాన్ని withdraw చేయకుండా ఏదో సాధన చేసేస్తే జ్ఞానంరాదు.

❖ చనిపోయినప్పుడు దుఃఖం వస్తుంది. శరీరం దుఃఖపడదు. ఈ నేనే దుఃఖపడుతుంది. ఎందుచేతంటే ఈ శరీరం నాది అనుకుంటుంది.

❖ Plato అన్నాడు: 'అన్నిటి కంటే అత్యంత వేగమైనది కాంతి. అంతకంటే speed గా ప్రయాణం చేస్తుంది చెడ్డ'.

❖ నువ్వు మంచి చేసినప్పుడు పిట్టగోడ కూడా దాటదు. ఎంత చాకిరీ చేసినా గుర్తింపు లేదని దొంగ నేను చెబుతుంది. నువ్వు చేసే మంచి ఎవరూ చెప్పుకోవటం లేదని ఆ మంచిని వదిలేస్తావు. అదే మాయ.

❖ నేను అనేది ఎక్కడినుంచి వస్తుందో దాన్ని అక్కడికి withdraw చేయడమే సాధన. ఉప్పుబొమ్మ నీటిలో వదలగానే ఎలా కరిగిపోతుందో అలా నేననే తలంపు withdraw అవ్వగా హృదయంలో కరిగిపోతుంది.

❖ భగవాన్ అన్నారు: 'అందరూ గజఈతగాళ్ళే. ఎవరూ గజం కదలరు'. అంటే ఈ నేను ని involve చేయకుండా సాధనలు చేస్తారు. ముందు దొంగ నేనుని బయట గొడవల నుంచి separate చేయండి.

❖ అరుణాచలం teaching ఏమిటంటే: రాత్రి నిద్రలో body తో ఎలా విడిపోతున్నావో, అలా జాగ్రదావస్థలో body తో విడిపోవాలి.

❖ కృష్ణుడు గీతలో అన్నాడు: 'మీ సాధనలకు ఈ దొంగ నేను పోదు. దాన్ని నా పాదాల దగ్గర పడేయండి'.

- కొంతమంది ముసలివాళ్లకు రోగం రాదు. లోపల అవయవాలన్నీ శిథిలం అయిపోయి పనిచేసే శక్తి కోల్పోయి చనిపోతారు. అలాగే ఈశ్వరుని సంకల్పాన్ని గౌరవిస్తుంటే నీ mind అలా చనిపోతుంది.

- ఏదన్నా ఒకపని అసాధ్యం అనుకుంటే, భగవంతుడు 'ఊ' అంటాడు- అది అయిపోతుంది. ఆయన అసాధ్యాన్ని సాధ్యం చేయగలడు. ఆయనకు ఏదైనా సాధ్యమే.

- పెద్దపనులు అక్కర్లేదు ఈశ్వరానుగ్రహం లేకుండా చిన్న అలావాటును కూడా అధిగమించలేరు.

- మినహాయింపులు లేకుండా ఈశ్వర సంకల్పాన్ని గౌరవించటం నేర్చుకుంటే నీ ప్రయత్నం లేకుండానే realization వచ్చేస్తుంది.

- మీకు జ్ఞానం వచ్చే యోగం లేకపోతే అసలు ఈశ్వరుడి చింతనే కలుగదు.

- భగవాన్ని ఎవరైనా మీ అనుగ్రహం కావాలి అని అడిగితే భగవాన్ అనేవారు: 'నా అనుగ్రహమే వాడిని ఇక్కడికి తీసుకు వచ్చింది. అది తెలియక అలా అడుగుతున్నాడు'. ఈశ్వరుని అనుగ్రహం ఉంటే గురువు అనుగ్రహం ఉన్నట్టే.

- చెట్టు రొబ్బలు కొట్టినా వర్షం పడితే తిరిగి చిగురిస్తుంది. అలాగే దేహబుద్ధి వేరుతో సహా నశిస్తేగాని అది చనిపోయింది అని చెప్పలేము.

- Impersonal life వల్ల మనోనాశనం అవుతుంది. మనోనాశనం అవ్వకుండా refined soul అవ్వరు. Refined soul కి ఎవరి మనస్సులో ఏముందో తెలుస్తుంది అయినా ఏమీ అనుకోరు.

- Seeing wrong in another is one's own wrong. ఇతరులలో దోషం చూస్తే నీలో ఆ దోషం ఉన్నట్లే.

- మనకు action తక్కువ, reaction ఎక్కువ. మనం భక్తులం కాకపోయినా, భక్తులని చెప్పుకుంటే చాలు, అలా తయారయ్యాము.

- గురువు చేసే పని బయటకు కనపడదు, అది లోపల జరుగుతుంది. ఆయన సమక్షంలోనే నెమ్మదిగా మీ wrong habit లోంచి విడుదల చేస్తాడు. మిమ్మలను ప్రేమించకుండా ఉండలేక ప్రేమిస్తాడు.

- కృష్ణుడు అన్నాడు: 'నీ mind ని నీవు బాగుచేసుకున్నా సరే లేక నాకు ఇచ్చేస్తే నేను బాగుచేసి పెడతాను'. భగవంతుడు మనకు choice ఇచ్చాడు. నీ ఇష్టం అన్నాడు.

- ఒకోసారి భగవంతుడు మనం అనుకునేవి కొన్ని కొన్ని జరుగనివ్వడు. ఎందుకంటే అది జరిగితే మనం పాడైపోతామని.
- కృష్ణుడు అన్నాడు: 'నాకు పండుగాని, ఆకుగాని, నీరుగాని ఏదైనా ఇయ్యి'. మనకు ఇవ్వడం అలవాటు చేయడానికి అలా అన్నాడు. అలా ఇవ్వగా ఇవ్వగా నీకు తెలియకుండానే నీ mind ఆయనకు ఇచ్చేస్తావు.
- Holy Company లో మీకు తెలియకుండానే మనస్సు చిరిగిపోతుంది.
- ఎదుటివారి కళ్ళతో నిన్ను చూసుకోకు. నీ కళ్ళతో నిన్ను చూసుకొని నీ అలవాట్లలోంచి బయటికి రా.
- నేను అనేది సన్యాసి కాదు, సంసారి కాదు. ధనవంతుడు కాదు, పేదవాడు కాదు- అది సైతాన్. ఆ 'నేను' ని మినహాయించి ఏదో నిగ్రహించుకోవాలని చూస్తాం, ఒకటి లేని సున్నలుగా మిగులుతాం.
- నీ mind ని నువ్వు బాగుచేసుకో అని నీ మనస్సే చెబుతుంది. యజ్ఞం చేసుకో, పూజ చేసుకో, పుణ్యం చేసుకో అని చెబుతూ అదే ముస్తాబు అవుతుంది.
- కొంతమందికి భగవంతుడు కష్టాలు పంపిస్తాడు. ఎందుకు పంపుతాడు అంటే వాడిని పవిత్రుడుని చేయడానికి. ఆ కష్టం వాడిచేత అనుభవింప చేయడం వలన వాడికి పవిత్రత వస్తుంది.
- ఒక్కోసారి కష్టం వచ్చినప్పుడు నీ దగ్గర మంచివారు ఉన్నా చూడరు. ఏమిటి మంచివారే కదా ఎందుకు చూడటం లేదు? అని నీకు అనుపించవచ్చు. వాళ్ళ వెనకాల ఈశ్వరుని హస్తం ఉంటుంది. అది నీకు తెలియదు.
- ముక్కులో తిరుగుతున్న గాలి, ఈ మనస్సు రెండూ కూడా చలనం. అవి చలనం లేకుండా అచలంగా ఉండాలి. అచలం అంటే ఏమీ కదలకుండా నిర్మలంగా ఉండాలి. అలాంటి మనస్సే అరుణాచలం.
- మనస్సు హృదయంలోకి వెళ్లి లయమైతే, ఏ జన్మలో ఎప్పుడూ చూడని శాంతి ఆనందం ఉబికి నీ సహస్రాన్ని నింపేస్తుంది.
- చేసే నామం మీద మీకు నమ్మకం ఉండాలి. నామం శ్రద్ధగా చేయడం వలన కూడా మనస్సు లోపలికి వెళ్తుంది. దానిని నామసిద్ధాంతం అని అంటారు. తుకారాం, జ్ఞానేశ్వర్ నామం ద్వారానే తరించారు.
- పేచీలకు పేరంటాలకు అహంకారమే కారణం.
- శరీరం ఎందుకు నిర్మింపబడిందో నీ తలంపు కూడా ఖర్చు అవ్వకుండా ఆ పని నీ శరీరం ద్వారా జరిగిపోతుంది. నీకు ఎంత ఇష్టమైన పనైనా నీ దేహప్రారబ్ధంలో లేకపోతే ఆ పని దొరకదు.

❖ దుఃఖస్పర్శ తెలియని వాడు, ఎక్కడా మసి అంటుకోని వాడు, ఏ దోషం లేనివాడు భగవంతుడు. వాడే సత్యం. వాడే ధర్మం. వాడే ఆనందం.

❖ పరీక్షితుడికి శుకుడు చెప్పింది ఏమిటంటే: 'భగవంతుడు పని చేస్తున్నాడని చెప్పలేదు. భగవంతుడు ఒక్కడే పని చేస్తున్నాడు అని చెప్పాడు. God alone is working'.

❖ మీరు ఏది అయినా భగవంతుడు మిమ్మలను అలా చేస్తేనే అయ్యారు. జీవకోటి మరచిపోతుంది. జీవకోటికి కృతజ్ఞత తక్కువ ఉంటుంది.

❖ ఆంజనేయస్వామి శివుని యొక్క అవతారం. ఆంజనేయుడు సేవాతత్పరుడు, పరిపూర్ణుడు. రాముని అనుగ్రహం ఉంటే ఆంజనేయస్వామి అనుగ్రహం ఉన్నట్లే.

❖ మనందరం జీవులం, తెలివితక్కువ వారము. ఈ గోడ అవతల ఏమి ఉందో మనకు తెలియదు. అయినా అన్నీ తెలుసు అనుకుని ఎగిరి ఎగిరి పడుతూ ఉంటాం. పరమాత్మ సర్వజ్ఞుడైనా మౌనంగానే ఉంటాడు.

❖ ఉన్నది బ్రహ్మమే. ఆ బ్రహ్మం లోనే జగత్తు జీవుడు కల్పించపడ్డారు.

❖ తులసీదాస్ అన్నాడు : 'రామాంజనేయుల అనుగ్రహం ఉంటే మన దోషాలన్నీ భూషణాలుగా మారిపోతాయి'.

❖ ఒక గుడ్డి రామభక్తుడన్నాడు: 'కళ్ళకు గుడ్డితనం రావచ్చు కాని కళ్ళు నేను కాదు కదా. ఈ కళ్ళు కనిపిస్తే ఏమిటి, కనిపించకపోతే ఏమిటి? ఏ రుగ్మతలు లేక అంతటా (నాలోనూ) ఉన్న చైతన్యం తాలూకు ఎరుక కలుగచేయి రామ'.

❖ జన్మలేని వాడు జన్మ తీసుకోవడం అవతారం అంటారు. మన హిందూ సంప్రదాయానికి ఈ రెండూ ముఖ్య అవతారములు: 1)కృష్ణావతారం 2)రామావతారం.కృష్ణావతారం లీలావతారం అయితే రామావతారం ధర్మావతారం.

❖ 'దేవునికి ప్రారబ్ధం ఉంటుందా?' అని అడిగితే భగవాన్ అన్నారు: 'దేవతల పుణ్యప్రారబ్ధం, రాక్షసుల పాపప్రారబ్ధం కలిసి దేవునికి ప్రారబ్ధంగా వస్తుంది. దుష్టశిక్షణ, శిష్టరక్షణార్థం భగవంతుడు అవతరిస్తాడు'.

❖ శివుడు నిర్గుణతత్త్వం, విష్ణువు సగుణతత్త్వం అని చెబుతారు.

❖ మనం చేసే సేవ ఏదైనా ఇష్టంగా చెయ్యాలి. హనుమంతుడు అంటాడు: 'రామా, నీకు సేవచేయాలని చాలా కాలం నుంచి అనుకుంటున్నాను. నేటికి నీకు సేవ చేసుకునే భాగ్యం నాకు కలిగింది'.

- ❖ మన దేహం, ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి, సంపదలు, స్నేహములు, బంధువులు- వీటన్నిటికన్నా అత్యంత సమీపంగా ఉన్నవాడు దేవుడే కాని దూరాన ఎక్కడో ఉన్నాడు అనుకోవటం మాయ.

- ❖ మానసిక సౌందర్యం ఉన్నవారితో సహవాసం చేయండి. మానసిక సౌందర్యం లేనివారు ఎప్పుడైనా కనిపిస్తే మీరు బాగున్నారా అంటే మీరు బాగున్నారా అనుకోవచ్చు కాని అంతకంటే హద్దులు దాటకూడదు.

- ❖ బృహదారణ్యకోపనిషత్తులో 'నిగ్రహం పెంచుకో కాని ఆగ్రహం కాదు. జీవకోటి పట్ల సాధ్యమైనంత వరకు దయ కలిగి ఉండు, కౄరత్వం పనికి రాదు' అని చెప్పారు.

- ❖ భగవాన్ అన్నారు: 'సాధకుడు ఆహారంలో, వ్యవహారంలో తగుమాత్రంగా ఉండాలి'. నీ పనేదో నీవు చేసుకో. ఊరిలో పనులన్నీ నొల్లుకోకు. నొల్లుకుంటే అహంకారం పెరిగిపోతుంది.

- ❖ ఒకడు 'నాకు ప్రపంచానికి సేవ చేయాలని ఉంది' అంటే 'అసలు ప్రపంచం అంటూ ఉందా లేదా చూసుకో; ఉంటే సేవచేద్దుగాని. అలాగే మనస్సనేది ఉందోలేదో చూసుకో, ఉంటే నిగ్రహించుకోవచ్చు' అన్నారు భగవాన్.

- ❖ సేవను, పనిని పూజకింద చేయాలి. విచారణ, సేవ ఏది చేసినా అహంకారం తగ్గటానికే అని గుర్తించి చేయాలి. అహంభావానను పెంచుకోవటానికి సేవ విచారణ ఎందుకు? అందుకే సేవను పూజలా నివేదనలా చేయాలి.

- ❖ కష్టాలు వస్తున్నాయంటే నీకు తెలిసే వస్తున్నాయి కదా. వాటిని అధిగమించు. అంతేకాని తప్పించుకొని పారిపోవాలి అనుకోకు. సమస్యని సమస్యగా తీసుకుని పరిష్కరించుకోవాలి కాని ఆ సమస్యే మనం కాకూడదు.

- ❖ సాధకులకు ప్రధానంగా రెండు అవరోధాలు ఉంటాయి: 1) సాధనకై కూర్చోగానే నిద్ర రావటం 2) మనస్సు ఎక్కడికో పారిపోవటం. ఆహారంలో జాగ్రత్తగా ఉండి, ఏకాగ్రత కలిగి ఉంటే ఈ రెండు అవరోధాలు పోతాయి.

- ❖ జరిగిపోయినవి తలపెట్టకుకోకు. జరగబోయేవి ఊహించుకోకు. ఆ రెండిటిని గొయ్యి తవ్వి పాతేయి. వర్తమాన కాలంలో జీవించు.

- ❖ తలకాయ ఉంది కాబట్టి ఆలోచించు. చేతులు ఉన్నాయి కాబట్టి కష్టపడి పనిచేయి. అప్పుడు నీకు ఇహం ఉంటుంది, పరం ఉంటుంది.

- ❖ దుఃఖం వచ్చినా తాత్కాలికమే. దానితో తాదాప్యం చెందక హృదయపు లోతుల్లోకి వెళ్ళండి. మీరు కానివాటితో కలిస్తే అందులోనుంచి బయట పడటానికి అనేక జన్మలు సాధనలు చేయాలి - ఇది రమణ బోధ.

- శరీరం మరణిస్తుంటే అహంకారం ఎందుకు ఎడుస్తుందంటే లోకాన్ని, దేహాన్ని కళ్ళు చూడటం లేదు, అహంకారమే చూస్తోంది. అవి ఇక కనపడవని వాటిని చూడటానికి అలవాటుపడిన అహంకారం ఏడుస్తుంది - ఇదే చావు గోల.
- ప్రతీసారి 5 సంవత్సరాలలో రాష్ట్రాన్ని బంగారం చేస్తామని చెప్పి politicians పదవిలోకి వస్తారు. కాని పని సున్నా. అంతలో వారో మనమో పోతాము. ఇదొక మాయ. చెప్పటం వాళ్ళ పొరపాటు కాదు. నమ్మటం మన పొరపాటు.
- వివేకం, వైరాగ్యం విడిచిపెట్టక పొతే గమ్యానికి క్షేమంగా వెళ్ళిపోతాం.
- తెలివి ఎందుకంటే ఇతరులను మాయ చేయటానికి కాదు. ఇతరుల మాయలో పడకుండా ఉండే తెలివి ఉంటే సరిపోతుంది.
- నువ్వు ఏదిగా ఉన్నావో దానితో ఏకం అయ్యేంతవరకు ఇది కాదు, ఇది కాదు అని వెళ్ళు. అంతలోపు ఎన్ని వచ్చినా వాటితో కలవకండి. దాన్ని పొందేవరకు ప్రయాణం ఆపుచేయవద్దు.
- అన్నిటికీ అతీతంగా ఉండాలి. సమస్యలకు అతీతంగా ఉండి వాటిని పరిష్కరించుకోవాలి గాని వాటిలో మునిగిపోతే ప్రకృతి ప్రవాహంలో నెట్టివేయబడతాం.
- నేర్చుకున్నదంతా మరచి పోవాల్సిందే. సంపాదించినదంతా పోవలసిందే. మనం కానిదాంట్లో నుండి ఏ నాటికైనా విడిపోవలసిందే. నేర్చుకునేది బుద్ధి, చలించేది మనస్సు, చనిపోయేది శరీరం. ఇవి మనం కాదు.
- technology పెరిగింది కాని మానవుడి మనస్సుకి వికాసం కలుగలేదు.
- చాలామంది సాధనలు చేసినా success అవ్వకపోవడానికి కారణం వైరాగ్యం లేకపోవడం. అభ్యాసం, వైరాగ్యం వల్ల మనస్సు అంతర్ముఖం అవుతుంది.
- కుండను చూసి మట్టిలేదనుకోవడం ఎటువంటిదో ప్రపంచాన్ని చూస్తూ దానికి ఆధారంగా ఉన్న భగవంతుడు లేడనుకోవడం అటువంటిదే. కుండ నిజం, మట్టి అబద్ధం అనుకుంటే మీకు అవగాహన లేదని అర్థం.
- భగవంతుడు తన శరీరం కంటే తన భక్తుని శరీరాన్ని బాగా చూసుకుంటాడు.
- పెద్దలు చెబుతారు: జీవలక్షణాలు దేవుడు కాదు కాని జీవుడు కూడా ఆత్మే.

- భక్తుడి చేతిలో భగవంతుడు ఓడిపోవాలి అనుకుంటాడు అందుకే ఆడిన మాట తప్పాడు పరమాత్మ. భగవంతుడికి గౌరవం పోయినా పర్వాలేదు కాని భక్తునికి అగౌరవం రాకూడదు.
- భగవంతుడు సర్వసాక్షే కాదు, అంతర్యామిగా తిష్టవేసుకున్న వాడు కూడా ఆయనే. భగవంతుడి కంటే మనలను ప్రేమించేవారు ఎవరూ లేరు. మనకూడా వచ్చేవాడు కూడా ఆయన ఒక్కడే.
- సబ్బు అరిగిపోయినట్లు ఈ లోకంలో అన్నీ కరిగిపోవలసిందే. ప్రపంచాన్ని నాకి నాకి సబ్బు అరిగిపోయినట్లు అరిగిపోతున్నాం. అంటే లోపల కుళ్ళిపోతున్నాం.
- ధనం సంపాదించటం కంటే జ్ఞానం సంపాదించటం కష్టం.
- మనము ఇంతవరకు ముక్తి సుఖం రుచి చూడలేదు. రుచి చూస్తే దిక్కులు చూడం. అదే ప్రయాణంలో ఉంటాం. అట్టిదా నిర్వాణసుఖం. అట్టిదా మోక్షసుఖం.
- సాధన అంటే ఏమీ లేదు. మనస్సును పెంచుకోకుండా దేహంతో తాదాప్యం పొందే తలంపును తగ్గించుకోవడమే సాధన.
- మన కూతురు కూడా మనలా సుఖపడాలి అనుకుంటాం. తనస్థాయి పొందింప చేయటానికే దేవుడి బోధ జీవుడికి. అదే భగవద్గీత.
- 'నీలో నాలో ఉన్న ఆత్మ  ఒక్కటే అయినా దేహబుద్ధి ఉన్నంతకాలం నీకు దాసుడిగానే ఉంటాను రామా' అన్నాడు ఆంజనేయస్వామి.
- పరమాత్మ అన్నాడు: 'అన్నీ పనులు నా కోసమే చేస్తుంటే మనస్సు దానంతట అదే కురుపు పెచ్చులా పోతుంది. ఎప్పుడో పోతుంది అనుకున్నది ఇప్పుడే పోతుంది'.
- వాసనారహితం, గుణరహితం అయిన మనస్సే ఆత్మాకారం చెందుతుంది.
- ఈశ్వరుడు సగుణమా, నిర్గుణమా అంటారు. రెండూ ఆయనే. అసలు ఉన్నదే ఆయన. అయితే మంచుగడ్డ సగుణం, నీరు నిర్గుణం అని చెప్పవచ్చు.




- అజ్ఞానానికి మందు అనారోగ్యం. రోగాలు కూడా దేవుడే. B.P, Sugar పెట్టి నోరు కట్టేస్తాడు. Cancer భయం పెట్టి సిగరెట్టు, సారా మాన్పిస్తాడు. ఎక్కడా లేని రోగాలు పెట్టి ఈశ్వరుడు మన చేత తపస్సు చేయిస్తాడు.
- Shakespeare అందాన్ని వర్ణించడానికి 'Heaven walks on the earth' అన్నాడు.
- మీ సాధనా, మీ భక్తి నిజమైతే మీ హృదయ వైశాల్యం పెరుగుతుంది. హృదయ లోతులు పెరిగి, మనస్సు నిర్మలం నిశ్చలం అయ్యి హృదయాకారం చెందుతుంది.
- సముద్రం అంత లోతు, ఆకాశం అంత విశాలంగా ఉన్నాను అన్నాడు పరమాత్మ.
- నిప్పు, వేడి, వేరుగా ఉండవు. అలాగే దయా కరుణా లేనివాడు ఎవడూ జ్ఞాని కాలేడు. ప్రతీ జ్ఞాని దయాస్వరూపుడే.
- దేవుడు మన జీతం చూడడు. జీతానికి తగిన పని చేస్తున్నామా లేదా అని చూస్తాడు. తరువాత పని వెనుక మన సంకల్పం ఎలా ఉందో చూస్తాడు. తన సంకల్పాన్ని కాదని భక్తుని సంకల్పాన్ని నెరవేర్చేవాడు దేవుడు.
- మనకు కృష్ణుడు అంటే మధురలో ఉంటాడు, కంసుడిని సంహరించాడు అనిపిస్తుంది కాని నిజమైన కృష్ణుడు అందరిలో అంతర్యామిగా ఉన్నాడు. ఆత్మబుద్ధి ఉన్నవాడికి కృష్ణా అంటే హృదయంలో ఉన్నాడని స్ఫురిస్తుంది.
- విషయాలు విషం కంటే ప్రమాదమైనవి. విషం చూస్తే చనిపోము. విషంను స్మరిస్తే చనిపోము కాని విషయాలను చూసినా స్మరించినా మరణానికి అత్యంత వేగంగా దగ్గరైపోతాము.
- నారాయణ అనేది అవ్వటానికి నాలుగు అక్షరాలే కాని ఈ నాలుగు అక్షరాలు ధర్మ, అర్థ, కామ, మొక్షాలను ప్రసాదిస్తుంది.
- నామం చిన్నది అనుకోకండి. నామం అనే విత్తనాన్ని జాగ్రత్తగా పోషించుకుంటే జ్ఞానం అనే మహావృక్షంగా తయారౌతుంది. ఇతరుల నీడలో మీరుండక్కర్లేదు. మీరే ఎంతోమందికి నీడ ఇవ్వవచ్చును.
- క్షణిక ఆవేశంలో పరీక్షితుడు తప్పు చేసినా, అతని వంశం మంచిది కాబట్టి శాపాన్ని అనుగ్రహంగా మార్చుకొని తరించాడు. దీన్ని ఆదర్శంగా పెట్టుకొని మిమ్మల్ని ఎవరైనా శపించినా కంగారుపడక దాన్ని వరంగా మార్చేసుకోండి.
- అన్ని మతాల సారమైన సత్యం మూలతలంపు మూలంలోనే ఉంది. అక్కడకు ప్రాణాన్ని, మనస్సుని నిరోధించి వెళ్ళాలి.

❖ 'దేవుడు ఉంటే కనిపించాలి కదా' అని ఒకడంటే తులసీదాస్ అతనిని దగ్గరికి పిలిచి లాగి లెంపకాయ కొట్టారు. కొట్టి అన్నాడు: 'నొప్పి కనిపించడం లేదు అయినా తెలుస్తుంది కదా, అలాగే జ్ఞానికి దేవుడు అనుభవంలో ఉంటాడు'.

❖ దేహ సౌందర్యం కంటే మానసిక సౌందర్యం ముఖ్యం. కొంతమంది రంగులో, రూపంలో బాగోలేకపోయినా మనస్సులో చాలా అందంగా ఉంటారు. దేవుడికి కావాల్సింది అదే.

❖ భగవంతుడు అనుగ్రహస్వరూపుడు. ఆయన దయ చాలు మనకు. పొందటం మాట వదిలేయండి. అసలు ఆయన దయ పొందాలి అనే గుర్తింపు కూడా లేదు మనకు.

❖ సీత లక్ష్మణులు వనవాసం చేయవలసిన అవసరం లేకపోయినా తన కూడా వనానికి వచ్చారని, రాముడు వారిని కూర్చోపెట్టి మంచి మంచి కథలు చెప్పి అయోధ్యలో ఎంత సంతోషంగా ఉండేవారో అంత సంతోషం కలిగించేవాడు.

❖ ఇప్పుడు మనందరం మొక్షంలోనే ఉన్నాము కాని లేము అనుకోవటం వల్ల దుఃఖం వస్తోంది. అది అర్థమైతే కాళ్ళుచేతులు కదపక్కర్లేకుండా జ్ఞానం వచ్చేస్తుంది.

❖ గుడిలోకి వెళ్ళటం తోనే కోరికలు అడుగుతూంటే ఇంక భక్తి ఏమిటి? జ్ఞానం అడిగేవారు ఎంతమంది ఉన్నారు? మనది భక్తి కాదు వ్యాపారం.

❖ కోరికలకు పరిమితం కాకపోతే అది భక్తి. కోరికలకు ఎందుకు పరిమితం అవుతున్నాం అంటే దేహంపట్ల మనస్సు పట్ల ఆత్మబుద్ధి- ఈ రెండే కారణం. వీటివల్ల హృదయంలోనే భగవంతుడు ఉన్నా అందటం లేదు.

❖ బంగారం విలువ ఎవరికి తెలుస్తుంది? కంసాలికి తెలుస్తుంది. అదేవిధంగా బుద్ధి పక్వానికి వచ్చిన వారికి ఈ జ్ఞానబోధ యొక్క విలువ తెలుస్తుంది. అంతవరకూ నాన్నగారు ఏదో చెప్పుకుపోతున్నారు అనిపిస్తుంది.

❖ దృశ్యవారితం చిత్తమాత్మనః- దృశ్యం కనిపిస్తున్నంత కాలం అశాంతి వస్తుంది. అందుకు వారించమంటున్నారు భగవాన్. దృశ్యం ఎవరికి కనిపిస్తుంది? అహంకారానికి. అది అణిగినప్పుడు (నిద్రలో) దృశ్యం కూడా లేదు.

❖ అసలు ముందు subject ను enjoy చేయండి. చేస్తే ఎన్నడూ అనుభవించని శాంతి వస్తుంది. విషయాల్లోంచి వచ్చే శాంతి నిలబడదు కారణం అది అస్వతంత్రమైనది. అస్వతంత్రమైన ఆనందం ఎంతకాలం నిలబడుతుంది?

❖ దేహంపట్ల ఆత్మబుద్ధి బంధం. ఆత్మపట్ల ఆత్మబుద్ధి మోక్షం.

- బ్రహ్మంలోంచి వేరుపడిపోవటం వల్ల దేహబుద్ధి వచ్చింది. ఏది వచ్చిన తరువాత అన్నీ వస్తున్నాయో, దాన్ని ఆపుచేస్తే, అది కల్పించినవన్నీ ఆగుతాయి.

- అసలు భగవంతుడు అనేవాడు ఉన్నాడనే విశ్వాసం మనకు లేదు. మనం విశ్వాసహీనులం కాని విశ్వాసం ఉన్నట్లు నటిస్తున్నాం. ఉన్నవాడు ఆయనే కాని కళ్ళకు కనపడటం లేదు కాబట్టి లేడు అనుకుంటున్నారు.

- మనం దేహం లేకుండా పరిపాలన చేయలేము కాని ఈశ్వరుడు అంటే ప్రభువు, యజమాని, నియంత. దేహం లేకుండా కూడా సృష్టినంతా పాలించగలడు. నీ బోడికళ్ళకు ఆయన కనబడక్కర్లేదు. నీ కళ్ళెంత నీ అహంకారమెంత?

- భగవాన్ కొండ మీదనుంచి క్రింద ఆశ్రమానికి వచ్చేసరికి ఆశ్రమంలోని కుక్క కొత్తగా వచ్చిన కుక్క మీదుకు మొరిగేస్తోందట. చాలా కాలం నుండి ఆశ్రమంలో ఉండటం చేత దాని అధికారం చూపిస్తుంది. అదే ragging అంటే.

- సూర్యుడు, అగ్ని, గురువు- ఈ మూడిట్లో భగవంతుని అంశ ఉంటుంది. వీరిలో ఎవరిని ఆరాధించినా శక్తి, శాంతి కలుగుతాయి.

- దేహము, మనస్సు, బుద్ధికి పరిమితం అయ్యే 'నేను' యొక్క సమస్య పరిష్కారం కానంతకాలం పూజ, జపం, ధ్యానం ఏది చేసినా తాత్కాలికంగా శాంతి రావచ్చు కానీ ఆ శాంతి స్థిరం అవ్వదు. దానికి అజ్ఞానం వేరుతోసహా నశించాలి.

- భగవంతుడు కంటే వేరుగా ఉన్నాం అనుకున్నంత కాలం ఈ జన్మలో ఎంత అశాంతి ఉందో అంతా మరుజన్మకు వస్తుంది. అంతకంటే ఎక్కువ వడ్డీతో సహా రావచ్చు.

- పొట్ట కూటికే పరిమితం మిథ్యాజ్ఞానం అంతా. దుఃఖసముద్రం లోంచి బయటపడాలంటే ఆత్మజ్ఞానం తప్పించి మరో మార్గం లేదని ఉపనిషత్తులు ఘోషించినవి, ఋషులు బోధించారు.

- అర్జునిడికి విషాదం వచ్చాక, వీళ్ళందరినీ ఎందుకు చంపాలి అనే విచారణ ప్రారంభం అయ్యింది. ఆయన శోకం యోగం అయ్యింది. అందుకే మొదటి అధ్యాయం విషాధయోగం. ఆ శోకమే యోగమై భగవద్గీతకు పునాది అయ్యింది.

- కానిదానితో తాదాప్యం వల్లే మనస్సుకు చాపల్యం వస్తుంది.

- ఈ జాలం చూసి మనస్సును ఏమీ కంగారు పెట్టుకోనక్కర్లేదు. ఒకోసారి ఆ ఒక్కడిని తెలుసుకోడానికి ఈ జాలం దారితీయవచ్చు. అందుకే భగవాన్ అనారు: నిన్ను తెలుసుకోడానికి పన్నిన పన్నాగం ఏమో ఇదంతా అరుణాచలా.

- ఒక డాక్టరు: 'డబ్బు లేనప్పుడు ఊరిలో అందరూ మిత్రులే కాని డబ్బు సంపాదించాక నూటికి యాభైమంది శత్రువులుగా తయారయ్యారు' అని అంటే నాన్నగారు అన్నారు: 'అదే ప్రపంచం అంటే. దాన్నే ప్రపంచం అంటారు'.
- మీరు చేసే సాధన చిరాగ్గా, విసుగ్గా కాక ప్రేమగా, ప్రీతిగా చేయాలి. ప్రేమలేని మాటలు, పనులు వృథా. ప్రేమలేకుండా ఎవరికైనా మామిడిపండ్లు ఇచ్చినా, మాట చెప్పినా వారు మీరు- ఇరువురూ సుఖపడరు.
- లోకంలో చాలామంది మూర్ఖులే. అందుకే Einstein అన్నాడు: 'భగవంతుడు ఉన్నాడో లేడో నాకు నమ్మకం లేదు కాని మనిషి మూర్ఖత్వం మీద నాకు పూర్తి నమ్మకం ఉంది'.
- ఒక భక్తుడు 'భగవాన్ నన్ను మర్చిపోయారా?' అని అడిగితే భగవాన్ అన్నారు: 'ఏ అనుగ్రహం అయితే నిన్ను నా పాదాల దగరకు తీసుకువచ్చిందో ఆ అనుగ్రహమే నువ్వు తరించేవరకు నిన్ను విడిచిపెట్టదు అని అభయమిచ్చారు'.
- మీ శరణాగతి నిజమైతే ప్రారబ్ధం మీ మనస్సును ముట్టుకోదు.
- కొందరు వెయ్యి ఎకరాలుండి ఏడుస్తూ ఉంటారు, మరికొందరు కూలి పని చేసుకుంటూ తల్లిదండ్రులను చూస్తూ సంతోషంగా ఉంటారు. బుద్ధిని balance చేసుకోవడం అనేది ఒక మానసిక అంతస్థు.
- హృదయం లో ఉన్న ఆనందగంగ అందితే తాటాకు పాకలో ఉన్నా శాంతిగా ఉంటాం. మనకు ఒక సామాజిక స్పృహ లేదు, ఈశ్వరుని యందు విశ్వాసం లేదు, అహంకారం తలకెక్కిపోయున్నాం, ఇక మనకు ఆనందగంగ ఎక్కడిది?
- మన కూడా స్మశానానికి పదిమంది రావాలా లేక వందమంది రావాలా అనేది కూడా ఈశ్వర సంకల్పమే. పరమహంస దేహం విడిచినప్పుడు స్మశానానికి పదిమందే వచ్చారు, అదే శారదామాతకు పదివేలమంది వచ్చారు.
- ఈ రోజు మనం ఇక్కడ సమావేశం అవ్వాల్సింది కూడా నిర్ణయించబడిపోయింది లేకపోతే ఈ గోడ పక్క వారు కూడా ఇక్కడకు రాలేరు. తల్లికడుపులోంచి మొదలు స్మశానం వెళ్ళేవరకు ఈశ్వర సంకల్పం ప్రకారమే నడుస్తుంది.
- శారదా మాత అనేవారు: 'రామకృష్ణులు నాకు దేవుడు. నేను ఆయనకు దేవిని'.
- గురువు మనలను లాక్కోకపోతే ఆయన్ను స్మరించాలన్నా స్మరించలేము. అందుకే భగవాన్ అన్నారు: 'గురు అనుగ్రహం మూడునాళ్ళ ముచ్చట కాదు. మొదట, చివర, మధ్యలోనూ ఉన్నది గురు అనుగ్రహమే'.

❖ మనస్సు కూడా కర్పూరం వంటిదే. జ్ఞానాగ్ని రగిల్చిన వెంటనే ఆ మనస్సు మచ్చుకు కూడా మిగలకుండా కాలిపోతుంది. జ్ఞానాగ్నిలో ఆ మనస్సు బ్రహ్మాకారం చెందుతుంది.

❖ సూర్యప్రకాశం ముందు చంద్రుని ప్రభావం ఏమి ఉండదు. అలాగే ఒకసారి జ్ఞానం ఉదయించాక మనస్సు యొక్క ప్రభావం మీ మీద పడదు. మనస్సు నిర్మలమౌతూంటే గాలిలేని చోట దీపంలా చాపల్యం లేకుండా స్థిరంగా ఉంటుంది

❖ ఆత్మ సముద్రమైతే, మనస్సు బుడగ వంటిది. బుడగపోతే ఏమి అవ్వదు, సముద్రం అవుతుంది. అదేవిధంగా మనస్సుపోతే మనం పోము. అంతటా, అనంతంగా, ఆత్మగా ఉంటాం. అప్పుడు ఇక శవాలు మోయక్కర్లేదు.

❖ నీవు గొప్పల కోసం, అహంకారం కోసం పని చేయవచ్చు. అయితే అహంకారంతో కలిసి చేసే నీకా ఆత్మజ్ఞానం? భగవంతుడు అంటే వెర్రివాడనుకుంటున్నావా? ఆ సర్వాంతర్యామి దగ్గరా నీ కుప్పిగంతులు?

❖ బాహ్యా చేష్టల వల్ల బాహ్యంగా భగవంతుడు కనిపించవచ్చు కాని హృదయంలో ఉన్న అంతర్యామి సాక్షాత్కారం అవ్వదు.

❖ అహంకారంతో పనిచేస్తే భజంత్రీలు పెట్టి సన్మానిస్తారు. నువ్వు పొంగి పోతూంటావు. అదికూడా సర్వసాక్షి అయిన ఈశ్వరుడు చూస్తూ ఉంటాడు. ఆ సన్మానంతో సరి అంటాడు కాని జ్ఞానం ఇవ్వడు.

❖ దేహం పట్ల మనస్సు పట్ల ఎంతకాలమైతే అహంబుద్ధి ఉందో అంతకాలం భగవంతుని పాదాలను విడిచిపెట్ట కూడదు.

❖ మనకు ధనం, అధికారం, గౌరవాల మీద ఉన్న ఆసక్తి ముల్లంతైనా భగవంతుని మీద లేదు. ఇతరులను అనుకరించటం తప్పించి మనకు ఎంతవరకు తపన ఉంది అని మనం చూసుకోవటం లేదు.

❖ మనస్సు ఒక మహా అడవి. అది ఉన్నంత కాలం పుణ్యం పాపం రెండూ ఉంటాయి. మనస్సు అణగటం వేరు, నశించటం వేరు. మనస్సు ఉన్నంతకాలం నటిస్తుంది కాని నశించదు.

❖ కారు కొనుక్కుంటే శాంతి రావచ్చు- అది దొంగ శాంతి. ఆత్మశాంతి పొందేవరకు శాంతి శాశ్వతం కాదు. The Kingdom of Heaven is within you. శాంతి నీ హృదయంలోనే ఉంది. బయటకాదు లోపలకు చూసుకోవాలి.

❖ జపం, ధ్యానం maintenance దోసులు. నిజమైన జబ్బు అహంకారం. అదే పెద్ద జబ్బు. అంత తేలిగ్గా పోదు. కర్తృత్వం, దేహభావం, బేధభావం- అన్నీ మనస్సులో ఉన్నాయి. అది ఆత్మజ్ఞానంలో నశించే వరకు రోగం తగ్గదు.

❖ భగవాన్ అన్నారు: నీ తపన నిజమైతే ఆత్మజ్ఞానం వద్దన్నా వచ్చేస్తుంది. మనం ఎటుగాలి వీస్తే అటువెళ్లిపోయే ఎండుటాకుల్లా ఉండకూడదు. దృఢత్వం, స్థిరత్వం కావాలి. ఇవన్నీ ఉన్నప్పుడు ఆ తపనలో నీ మనస్సు కరిగిపోతుంది.

❖ ఈ అశాంతి ఎవరికి? అని మనస్సుని మనస్సుతో విచారణ చేయండి. అప్పుడు ఆ అశాంతి నీ మనస్సును లోపలకు తిప్పటానికి సహకరిస్తుంది.

❖ స్వప్నంలో ధనవంతుడిలా కలవచ్చినా మెలకువ వచ్చాక ధనవంతుడిని అనుకోడు. కారణం స్వప్నం అని తెలిసిపోయింది. దేహమే ఆత్మ అని అనుకునే సర్పభ్రాంతి పోయేంతవరకు పుస్తకాలు చదివినా ఆత్మజ్ఞానం రాదు.

❖ హృదయంలో ఆనందం ఉంది. నువ్వు ఎవరో నీకు తెలిసేవరకు లౌకిక విషయాలే కాదు, జపతపాలు, ధ్యానాలు ఏదో ఒకటి నిన్ను ఆకర్షిస్తూనే ఉంటాయి.

❖ నిజం అనుభవంలోకి వచ్చేవరకు నిజంకానిది నిజం అనుకోకుండా ఉండలేము.

❖ మనం మంచి వంకాయలు ఏరుకుంటాం. పుచ్చువంకాయలను పట్టుకు తిట్టం వదిలేస్తాం. అదేవిధంగా మహాత్ములు ఆత్మను గ్రహించి అనాత్మను వదిలేస్తారు. వారే జ్ఞానులు, పరమహంసలు.

❖ షిరిడి బాబా అన్నారు: 'మంచి గుణాలు అలవరచుకోవచ్చు కాని భగవంతుడి పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండటం చాలా కష్టం'. భగవంతుని పట్ల కృతజ్ఞతా భావం లేకుండా ఆయన అనుగ్రహం రాదు. మనమెంత? మన తెలివెంత?

❖ ధైర్యం, పౌరుషం, శక్తియుక్తులు, ధనం, అధికారం- ఇవి అన్నీ ఉన్నా గురువనుగ్రహం లేదనుకోండి, జ్ఞానం కలుగదు. కారణం ఇవన్నీ మనస్సుకు సంబంధించినవి.

❖ ఇవాళ ఉన్న శరీరం రేపు ఉండక పోవచ్చు; ఇవాళ ఉన్న ఆలోచన మరికాసేపటికి మారిపోవచ్చు. ఏదైతే ఎప్పుడూ ఉందో అదే సత్యం. దాని తాలూకా అనుగ్రహం లేకుండా జ్ఞానం రాదు.

❖ మరో గంటలో ఏమి జరుగుతుందో తెలియదు. ఇంక మన తెలివెంత? అందుకే మనకు వచ్చే ఆలోచనలు ఈశ్వరుని వైపు మరలించే లా ఉండాలి. నిరంతరం ఆయన్ని స్మరిస్తే అటువంటి ఆలోచనలు ప్రసాదిస్తాడు.

❖ కృష్ణుడు అన్నాడు: 'Neither this body, nor this mind, అంతర్యామిగా ఉన్నాను. అంతేకాదు నీవై ఉన్నాను'.

❖ అంతర్యామిగా ఉన్న భగవంతుడు 'వీళ్ళు కాలక్షేపానికి భక్తులా? లేక లాంఛన భక్తులా? లేక హృదయపూర్వకంగా మనస్సు అర్పించి ఆరాధించే భక్తులా?' అని చూస్తా ఉంటాడు.

❖ మహాత్ములకు నేచరే teacher. వాళ్ళు ప్రకృతిని చూసే అనేక పాఠాలు నేర్చుకొని ఉత్తమోత్తములైనారు. మనం రివర్స్, ఉత్తమస్థితిని ఎలా అందుకుంటాం? మన పని ఏనుగుని గుడిసలోకి తోలినట్లే ఉంటుంది.

❖ అర్హత, యోగ్యత ఉండాలి. you only get what you deserve. ఒక జ్ఞాని, గురువు దయలేకుండా పుట్టెడు తెలివితేటలు ఉన్నా ఆత్మజ్ఞానం రాదు- అది సిద్ధాంతం.

❖ నేను అనేది రెండు అక్షరాలే అయితే పాము నోట్లో ఎంత విషం ఉందో అంతకంటే ఎక్కువ విషం దానిలో ఉంది. కారణం పుణ్యం, పాపం, జన్మలు, కర్మలు అన్నీ ఇందులోంచే వస్తున్నాయి. ద్వంద్వమంతా ఇందులోనే ఉంది.

❖ సత్యం ఎప్పుడూ మన హృదయంలోనే ఉంది. పైగా ఆనందంగా ఉంది. అది మనమై ఉన్నాము. బయట ఆనందం కోసం ఈ ప్రపంచమంతా వెతుకుతూ ఉంటే ఈ జననమరణ చక్రాన్ని ఛేధించలేరు.

❖ విద్యలన్నీ మనస్సుతో నేర్చుకుంటాం. ఆ అంతిమసత్యాన్ని తెలుసుకోటానికి ఇవన్నీ useless and worthless.

❖ భగవాన్ అన్నారు: 'ఓ అరుణాచలా, మేము నిన్ను తలపెట్టుకోవచ్చు. అందులో పెద్ద విశేషం ఏమీ లేదు. నువ్వు ఎప్పుడైనా నన్ను తలపెట్టుకో, పక్కానికి తీసుకురా, deserve కాలేదని వదిలేయకు'.

❖ ఒక్కసారైనా గురువనుగ్రహం లో పడితే మనం ఆయన్ని విడిచిపెట్టినా ఆయన మనలను విడిచి పెట్టడు. గురువు బురద పాము కాదు, మింగేస్తాడు.

❖ అందరికంటే గొప్పగా బ్రతకాలి, నాకున్న కారు ఇల్లు ఎవరికీ ఉండకూడదు. ఇలా అనుకోవడం ego sense చేసే అల్లరి చేష్టలు. ఇలా ఉంటే జ్ఞానం ఎలా ఇస్తాడు? చంటిపిల్లల చేతుల్లోంచే బలవంతంగా biscuit తీసుకోలేము కదా.

❖ నేను అనే తలంపు వచ్చాకే 'ఓం ఓం' అని జపిస్తాం. సైతాన్ (నేను) వచ్చేసాక ఇక 'ఓం ఓం' ఏమిటి? ఆ సైతాన్ ఏమో మీరు ఓంకారం బాగాచేసుకోండి కాని నా జోలికి రాకండి అని చెబుతుంది.

❖ కోటినదుల్లో స్నానం చేసినా, కోటివ్రతాలు చేసినా 'నేను'పోదు. చెట్టును కొట్టేసినా ఒక వానపడితే చిగురించేస్తుంది. కనుక వేరుతో సహా దాన్ని లాగేయాలి. ఆ వేరు ఎంత లోతుల్లో ఉందో అంత లోతుల్లోకి వెళ్లి లాగేయాలి.

❖ ఏసుప్రభు కూడా ‘ఓ తండ్రీ నన్ను మరచిపోయావా?’ అని అంటాడు కాని లోపల పరమపవిత్రుడు, అగ్నిహోత్రుడు గనుక మేకులతో కొట్టి హింసిస్తున్నా: ‘నేను నా తండ్రీ వేరుకాదు’ అని అద్వైతపరాకాష్టను అందుకున్నాడు.

❖ పరిస్థితులు ఎలా ఉన్నా ఆత్మనిష్ఠ విడిచిపెట్టక పోవడమే సాధన.

❖ లౌకికులు ‘కష్టాలను భరించలేకపోతున్నాం’ అంటారు; అదే భక్తులు వాటిని pleasure గా భావిస్తారు. వాడూ భరిస్తాడు, వీడూ భరిస్తాడు అయితే వాడు ఏడుస్తూ అనుభవిస్తాడు, వీడు నవ్వుతూ అనుభవిస్తాడు. అంతే తేడ.

❖ కష్టాలను ఏడుస్తూ భరిస్తే రాబోయే జన్మల్లో మళ్ళీ అవ్వే సిద్ధం అవుతాయి.

❖ లోపలున్న వాడు ఆకర్షించుకుంటే అరచేతిలో వస్తువంత స్పష్టంగా గుహేశుడు గోచరిస్తాడు.

❖ ఎక్కడికి వెళ్ళినా అహంకారం కూడా వేసుకుని తిరుగుతూంటే చెడ్డ వాసనలు రాక ఏమివస్తాయి? మనం పెంటమీద కూర్చుని పెంట వాసన వస్తుంది అని జీవితాంతం ఏడవటం నేర్చుకున్నాము. ముందు ఆ పెంట మీదనుంచి లేవాలి.

❖ మనకు కళ్ళు కనపడటం లేవని చెవులను చూసిపెట్టమంటే చూసి పెట్టవు. అలాగే నిజమైన జ్ఞానం నిజం దగ్గరకు తీసుకువెళ్తుంది కాని నిజం కానిది నిజం దగ్గరకు తీసుకువెళ్ళదు.

❖ గాలిప్రవాహంలో గడ్డిపరక ఎంత వేగంగా కొట్టుకు పోతుందో, అంతే వేగంగా గురువు తన సమక్షంలో మనస్సును హృదయంలోకి నెట్టేస్తాడు.

❖ కళ్యాణ గుణాలు మంచివే కాని జ్ఞాన సముపార్జనకు అవి సరిపోవు.

❖ భగవాన్ అన్నారు:‘అరుణాచలా నేను ఏమి చేశానని నా హృదయంలో స్ఫురించావు? నమకం చదివానా? చమకం చదివానా? సహజంగా స్ఫురించావు’. అలా సహజంగా రావాలి తెచ్చిపెట్టుకున్నది కాదు.

❖ విద్యాగర్వం, ధనగర్వం- ఈ రెండూ నిగ్రహించుకోవడం చాలా కష్టం అని చెప్పారు శ్రీ రామకృష్ణులు.

❖ ఉన్నది ఒక్కటంటే ఒక్కటే. అదే అనేకంగా కనిపిస్తుంది. అదే మాయ. కుండ మట్టిగా నిజం కాని కుండగా కాదు. అలాగే ప్రపంచం ప్రపంచంగా నిజం కాదు, బ్రహ్మంగా నిజం.

❖ మట్టిలో మట్టిని, అలాగే కుండలో కూడా మట్టినే చూస్తుంటే- అది perfection. నామరూపాలు కనిపిస్తున్నా బ్రహ్మంగా చూస్తే-అప్పుడు ఇదీ సత్యమే, అదీ సత్యమే. కారణం నామరూపాలుగా ఉన్నప్పుడు కూడా ఉన్నది బ్రహ్మమే.

- అష్టసిద్ధులు ఉన్నా గురువనుగ్రహం లేకుండా జ్ఞానం రాదు. మామిడి పండు ఒకటే కాని అడిగి తీసుకోవడం వేరు, వారు దయతో మీకు ఇవ్వటం వేరు. గురువు తనంత తానుగా ఇవ్వటంలో వైభవం ఉంది.

- వెలుతురు లేకపోతే మనందరం ఒకరికి ఒకరం కనపడం. సూర్యుడు లైట్స్, petromox lantern లేకపోయినా తనంత తానుగా ప్రకాశించేవాడు. అలాగే ఉండటంవల్లే తెలియబడేది ఈ సృష్టిలో కేవలం బ్రహ్మం మాత్రమే.

- చావుగాని, పుట్టుకగాని, దుఃఖస్పర్శగాని, అశాంతిస్పర్శగాని బ్రహ్మంకు తెలియదు. దాన్ని ఏమీ ముట్టుకోవు. అది స్వతంత్రమైనది. జగత్తును రంజింపచేయగల శక్తివంతమైనది, శాంతివంతమైనది. అది కాలానికి దాస్యమైనది కాదు.

- తల్లి పిల్లవాడిని ఎత్తుకున్నప్పుడు మలవిసర్జన చేశాడని కింద పడేయదు. జాగ్రత్తగా దింపి శుభ్రం చేస్తుంది. గురువు కూడా అంతే.

- భగవాన్ అన్నారు: 'ఓ అరుణాచలా, నీవు రాళ్ళగుట్టలుగా కనిపిస్తున్నావు కాని దయాసముద్రుడవని మాకు అర్థం అవ్వటంలేదు'. రాళ్ళగిరి కాదు, దయాసముద్రం, జ్ఞానగిరి, శాంతమలై- అదే అరుణాచలం.

- వినటం, వ్రాయటం, సద్గుణాలు కలిగి ఉండటం మంచిదే. అంతే కాదు- హృదయంలోకి వెళ్ళే ధైర్యం మీకు ఉన్నా ఈశ్వరానుగ్రహం లేకుండా మీకు జ్ఞానం రాదు.

- గురువు సమక్షంలో తాత్కాలికంగా శాంతి లభించినా, ఆ శాంతి వెంటాడి ముముక్షత్వాన్ని ప్రసాదిస్తుంది. అదంతా సద్గురు అనుగ్రహము, సద్గురు వైభవము. అది లభిస్తే ఈ భూమి మీద ఇంక సంపాదించవలసినదంటూ ఏమీ లేదు.

- వినాయకుడికి పెద్ద పెద్ద చెవులుంటాయి. దాని అంతరార్థం ఏమిటంటే: భగవంతుడి గురించి బాగా శ్రవణం చేయి.

- కోరిక, కోపం, లోభం, స్వార్థం, రాగం, ద్వేషం- వీటన్నిటినీ అజ్ఞానపు సంతానం అని అంటారు. అజ్ఞానం ఉన్నంతకాలం ఈ సంతానం మనలను విడిచిపెట్టదు.

- ధనాన్ని సంపాదించడం కాదు, గుణాన్ని సంపాదించు. గుణం సంపాదించడం కష్టం. ఈశ్వరానుగ్రహం సంపాదిస్తే గుణాలు కూడా వచ్చేస్తాయి.

- గీతలో పరమాత్మ అన్నాడు: 'నీవు సాధన చేస్తుండగా మరణం వచ్చినా కంగారు పడకు. నీవు మళ్ళీ ఎక్కడ పుట్టాలో, నీకు ఎటువంటి జన్మ ఇవ్వాలో నిర్ణయించేది నేను. నీకు మోక్షం ఇచ్చేది నేను. కనుక నీ పని నీవు శ్రద్ధగా చేసుకో'.

❖ 'చెప్పిందే repeated గా ఎందుకు చెబుతారు?' అని రామకృష్ణుడిని అడిగితే ఆయన అన్నారు: 'వాళ్ళు నా భక్తులు. వాళ్ళ గుండెకు పట్టేవరకు, వాళ్లకు రుచి అందేవరకు, వాళ్లకు ఆచరించాలనే బుద్ధి కలిగేవరకు చెప్పుకుంటాను'.

❖ బుడబుక్కల మాటలతో అహంకారం అనే సమస్య పరిష్కారం అవ్వదు. కర్త భగవంతుడు; మనం కాదు. అది అనుభవంలోకి రావాలి. అప్పుడే దుఃఖం నశిస్తుంది.

❖ అశాంతికి బయట కారణాలు ఏమీ లేవు. ఊరికే ఉన్నాయి అనిపిస్తుంది. మనిషిని కతృత్వమే పీడిస్తుంది. బయట ఏమీ లేదు. నేను కర్తని అనుకోవటమే మాయ.

❖ లోకంలో అనేకమంది బాధపడేవారున్నారు. మనకు వాళ్ళ తాలూకా తలంపు రాదు. కాని మనకు లేక మనవారికి నష్టం కలిగితే దుఃఖం వస్తుంది. ఈ తేడా ఉన్నంతకాలం పునర్జన్మ ఆగదు.

❖ 11వ అధ్యాయంలో అర్జునుడు కృష్ణునితో అన్నాడు: 'నిన్ను నా బావ, నా స్నేహితుడు, నా బంధువు అనుకున్నాను. విశ్వరూపం చూపించేవరకు నా దైవానివి, గురువువి అని అర్థంకాలేదు. ఏదైనా పొరపాటుగా మాట్లాడితే క్షమించు'.

❖ విష్ణుపురాణం లో ఉంది: 'లక్ష్మీదేవి ఎక్కడో లేదు. నీ నాలుక మీదే ఉంది. నీ నాలుక సరిగ్గా మాట్లాడితే నిన్ను లక్ష్మీదేవి వరిస్తుంది. మన మాట ప్రవర్తన సరిగ్గా లేకపోతే మన ఇంట్లో ఉన్న లక్ష్మీదేవి కూడా వెళ్ళిపోతుంది'.

❖ వేదాల్లో కోరికలకు తగ్గట్టుగా ఎన్నో కర్మకాండలు చెప్పారు. కాని కృష్ణుడు గీతలో అన్నాడు: 'అర్జునా, నీవు వాటిజోలికి వెళ్ళకు. మూడు (సత్త్వరజస్తమో) గుణాల్లోంచి బయటకు రా. అప్పుడు 'నేను' లేదన్న సంగతి తెలుస్తుంది'.

❖ చెప్పిన బుద్ధి (పిల్లలను చదువుకోండి అంటే వారికి కొంత బుద్ధి వస్తుంది) బయటనుంచి వచ్చినది; వచ్చిన బుద్ధి లోపల నుంచి వస్తుంది. చెప్పిన బుద్ధి తాత్కాలికం. వచ్చిన బుద్ధి శాశ్వతం- వల్లకాటికి వెళ్ళేవరకు అలాగే ఉంటుంది.

❖ 'అంతా మింగేసేదాన్ని హృదయం అంటారు. అది నీ ఇంద్రియాలకు, బుద్ధికి అందకపోవచ్చు. కాని నూటికి నూరుపాళ్ళు చైతన్యంగా అక్కడ ఉన్నాను అర్జునా' అన్నాడు పరమాత్మ.

❖ హృదయంలోని చైతన్యం పైన విశ్వాసం ఏర్పడితే నీకు 99% సాధన అయిపోయినట్లే. అక్కడ నీకు వ్యవసాయాత్మక బుద్ధి అంటే నిశ్చయ బుద్ధి రావాలి. ఆ చైతన్యం అనుభవంలో లేకపోవడానికి కారణం అవ్యవసాయాత్మక బుద్ధి.

❖ మీ అబ్బాయి కోట్లు సంపాదించాలనుకుంటారే గాని, వాడికి ఆత్మజ్ఞానం కలగాలని, వాడు బుద్ధిమంతుడు అవ్వాలని ఎవరూ కోరుకోరు. అదే మాయ.







- యోగం అంటే సంపాదించుకోవడం. క్షేమం అంటే సంపాదించుకున్న దానిని ఎక్కడా జారకుండా కాపాడుకోవడం. 'నిరంతరం నీ యోగక్షేమాల గురించి ఆలోచిస్తూంటే ఆత్మజ్ఞానాన్ని ఆశించవద్దు అర్జునా' అన్నాడు పరమాత్మ.
- ఆత్మజ్ఞానసముపార్జన పట్ల మొత్తం నీ దేహం, ఇంద్రియాలు, మనస్సు పనిచేయాలి. 'నీ సొంత పనులు ఎలా చేసుకుంటావో నీ దేహం నాదేనని నా పని నీవు చేసిపెట్టు అర్జునా' అన్నాడు పరమాత్మ.
- Do or die. నువ్వు సాధన చేయి లేక ఆ ప్రయత్నంలో చనిపో. కానీ కనీసం ప్రయత్నం చేయి.
- మనం హృదయంలోకి వెళ్ళాలి అంటే దేహముండగా దేహంలేని స్థితికి రావాలి, మనస్సుండగా మనస్సులేని స్థితికి రావాలి. ఆ రెండూ లెస్ అయితేగాని సద్వస్తువు ఎరుకలోకి రాదు.
- మనం ఆలోచించేది ఒకటి, చెప్పేది ఒకటి, నటించేది ఒకటి. మనం మహాత్ములం అవ్వలేము, దురాత్ములుగానే ఉంటాం. ఇంక మనకు జ్ఞానమేమిటి?
- జీవితంలో అనేక సంఘటనలు జరుగుతాయి. ఆ సంఘటనల్లోంచి పాఠాలు నేర్చుకోవాలి. పాఠాలు నేర్చుకుంటే మనస్సుకు లోచూపు వస్తుంది.
- కష్టపడి మీరు సంవత్సరంలో నేర్చుకునేది గురువు దగ్గర ఒక నెలలో వచ్చేస్తుంది. మనకి time కలసివస్తుంది.
- గురువు తాను చెప్పేది నీ గుండెకు పట్టటం కోసం, నీకు తెలియకుండా లోపల నుంచే దయను పంపిస్తాడు. అర్థం అవ్వకపోతే ఇంకా దిగి వచ్చి చిన్న చిన్న మాటలతో చెబుతాడు. అర్థమవ్వకపోతే అర్థంచేసుకునే బుద్ధిని ప్రసాదిస్తాడు.
- సత్బుద్ధిలేకుండా ఎవరూ శుద్ధి అవ్వరు. ఆ సత్బుద్ధిని ప్రసాదించేవాడు గురువు.
- జ్ఞాని మాటలకు కొండలు, నదులు, సముద్రాలు అడ్డురావు. జ్ఞాని ఒక మాట చెబితే- అది నదులు దాటుతుంది, సముద్రాలు దాటుతుంది; సూర్యుడు ఎంతదూరం ప్రసరిస్తున్నాడో అవి అంతదూరం ధ్వనిస్తాయి, ప్రతిధ్వనిస్తాయి.
- గురువంటే దేహమాత్రుడు కాదు కాబట్టి గురువుకు చావులేదు. తాను ఏ సత్యస్థితి, ఆనందస్థితిలో ఉన్నాడో, నీ పిలకపట్టుకొని ఆ స్థితికి చేర్చేవరకు, నువ్వు మంచి లోకాల్లో ఉన్నా, చెడ్డ లోకాల్లో ఉన్నా, నిన్ను విడిచిపెట్టడు.
- దేవుడిని మనం తలపెట్టుకోవడం వేరు. ఆయన మనల్ని తలపెట్టుకోవడం వేరు. ఆయన్ని మనం స్మరిస్తే పవిత్రులం అవుతాం. ఆయన మనలను స్మరిస్తే మనకు పవిత్రత ఇస్తాడు, తగిన అర్హత ఇస్తాడు, తుదికి మోక్షం కూడా ఇస్తాడు.

- మీ ఇంట్లో పిల్లలు ఉన్నట్లు, గురువు కూడా మీతో అతిపరిచయంగా ఉంటే నెమ్మదిగా మీకు లోకువ అయిపోతాడు. గురువు ఎంతటి వాడైనా అతిపరిచయం వలన మీరు చులకన చేస్తారు.
- ఆత్మజ్ఞానాన్నే గమ్యంగా పెట్టుకో. గమ్యం కోసమే జీవించు. గమ్యం కోసమే పనిచెయ్యి. గమ్యాన్ని మరచిపోవద్దు.
- నీ ఇంట్లో వాళ్లకి నీకు ఎంతవరకు సంబంధం? నువ్వు ఎవరి వాడివి? ఎవరు నీవాళ్ళు? నీ తాలూకా ఎవరు? ఎవరి తాలూకా నువ్వు? ఇవన్నీ కుండసంబంధాలు, శవసంబంధాలు. అలాగని duty ని విడిచిపెట్టవద్దు.
- ఓం సు మేధసే నమః - ఇది విష్ణుసహస్ర నామాలలో ఒక నామం. 'చదువు బాగా రావాలనుకునే వారు ఈ నామం చేసుకోవటం మంచిది'అని వ్యాసుడు చెప్పాడు. మన తెలివితేటలను, వివేకాన్ని ఈ మంత్రం పెంచుతుంది అని అర్థం.
- ఏదైనా మంత్రం ఫలించాలంటే తలకాయ, హృదయం, కంఠం - ఈ మూడూ ఏకంగా ఉండాలి. అలా పటిస్తేనే ఆ మంత్రం మీకు ఫలిస్తుంది.
- నీకు సుఖం వచ్చినప్పుడే దుఃఖం యొక్క విత్తనం పడిపోతుంది. కనుక దేనినుండీ pleasure తీసుకోకు.
- రామకృష్ణుడు అన్నాడు: నేను నేను కాదని తెలుసుకోవటమే జ్ఞానం. నేను అంటే దేహం లేక మనస్సు అనుకుంటున్నావు. అవి నీవు కాదని తెలుసుకోవటమే జ్ఞానం. ఈ వాక్యం గుడిలో ఉన్న శివుని కన్నా గొప్పది.
- నిష్కామ కర్మ, జపం, ధ్యానం వలన మనస్సు నశిస్తుంది. విన్న వాక్యాన్ని మననం చేయటం వలన కూడా మనస్సు నశిస్తుంది.
- ముందు మనకు పేకాట ఆడటం రాకపోయినా ఆడేవారి పక్కన కూర్చుంటే మెల్లిగా ఆడటం వచ్చేస్తుంది. అలాగే సత్పురుషుని మీద మమకారం వల్ల జిజ్ఞాస కలుగుతుంది.
- నామం, రూపం- ఈ రెండూ మనస్సుకు మేత. అవి గుర్తుకువస్తూంటే అహంకారానికి పచ్చగడ్డి పెట్టినట్లే. అప్పుడు మీ దేహబుద్ధి పెరిగిపోతుంది. రూపచింతన నామచింతన నశించనంత కాలం అద్వైతానుభావం రాదు.
- మీ అమ్మంటే ఎందుకు ఇష్టం? నీ దేహమంటే నీకు ఇష్టం కాబట్టి నీ అమ్మ దేహం అంటే ఇష్టం. మొత్తం చెడ్డంతా దేహంలోంచే వస్తుంది. దేహమే మన శత్రువు- దీనిని రామనామం చేసినట్లు చేసుకోండి.

- దేవుని గుడికి వెళ్ళినప్పుడు మంచిబుద్ధి ప్రసాదించమని కోరాలి. మంచిబుద్ధి స్మశానంలో కాలదు. ఒకవేళ సంపద ఉన్నా చనిపోయాక అది మన కూడా రాదు. చనిపోయాక ఏదైతే మన కూడా వస్తుందో దేవుడిని అదే అడగాలి.

- శరీరం చచ్చిపోక ముందే మీరంతా ఆత్మసుఖాన్ని పొందాలి. మిగితా సుఖాలన్నీ సుఖం కింద కనిపించే దుఃఖాలు. లోకంలో ఉన్న భోగాలన్నీ తేనెపూసిన విషం. నాలుక మీద పెట్టుకుంటే తేనె తగులుతుంది, లోపల విషం ఉంటుంది.

- మనం సాధన చేసినా మనస్సు లోపలికి వెళ్ళనివ్వదు. సాధన నిజంగా చేస్తే ఒప్పుకోదు. 'గుడిలో దేవుడు ఉన్నాడు. అభిషేకం చేసుకొని వచ్చేయి కాని నా గొడవలోకి రావద్దు, నన్ను బోను ఎక్కించద్దు' అంటుంది మనస్సు.

- ఐంస్టీన్ అన్నాడు: 'ప్రపంచంలో ఏమి జరుగుతుందో తెలుసుకోవచ్చు కానీ నీ హృదయంలో ఏమి జరుగుతుందో తెలుసుకోవటం చాలా కష్టం. దానికి deep మెడిటేషన్ ఉండాలి'.

- ప్రతీ అడుగు ఈశ్వర సంకల్పానికి భిన్నంగా జరగదు. ఆయనే ఉన్నాడు. మనం లేము. ఇక మన ఇష్టప్రకారం ఏమి చేయగలము?

- కాశీ అంటే ప్రకాశం. కాశీలో గంగానది, అరుణాచలంలో కొండ ఉన్నాయి. అవి మనల్ని పవిత్రం చేస్తాయి. తీర్థయాత్రలు, మహాత్ముల దర్శనం మనం శుద్ధి అవ్వటానికే.

- ఆత్మ తాలూక ఎరుక లేకపోతే మనమంతా ఆత్మహంతకులం.

- ఏ స్థానాన్ని పొందాక చావు పుట్టుక తో సంబంధం తెగిపోతుందో, ఆ స్థానాన్ని పొందితే అదే నిజమైన పుట్టినరోజు.

- జీవితం నేర్పిన పాఠాలను అనుకూలంగా త్రిప్పుకోవాలి. అలాగ జరగాలి కాబట్టి జరిగింది అనుకో. అలాగా, ఇలాగా ఎందుకు జరిగింది? అని అనుకోకు.

- ప్రారబ్ధం వరదలాగ వచ్చి మిమ్మల్ని కొట్టేస్తుంది. ఆపడానికి ప్రయత్నాలు చేసినా ఆగదు. దేహప్రారబ్ధం తాలూకు వచ్చినవన్నీ దేహానికి వదిలేసి మనస్సును ఈశ్వరపాదాల దగ్గర ఉంచితే ప్రారబ్ధం కొట్టే దెబ్బలు మీకు తగలవు.

- రైట్ mind ఉన్నవాడికి దుఃఖం ఏమిటి? 1000 కోట్ల డబ్బున్నా wrong mind ఉంటే దుఃఖం వచ్చితీరుతుంది. రైట్ mind ఉన్నవాడు పొంగడు క్రుంగడు. వాడు ఎల్లప్పుడూ ఈశ్వరుని direction లో ఉంటాడు.

❖ రెండు ఉంటే గలాట. ఒక్కటి ఎక్కడ ఉందో జ్ఞాని అక్కడ ఉంటాడు. జ్ఞాని చూచినా చూడకపోయినా, మాట్లాడినా మాట్లాడకపోయినా మిమ్మల్ని ఆ స్థాయికి తీసుకువెళ్లడానికే.

❖ జ్ఞాని నీకు అజ్ఞానం ఇద్దామన్నా ఆయన దుకాణంలో అదిలేదు. ఆయన దగ్గర కేవలం ముక్తిసుఖం ఆనందం ఉంటాయి.

❖ నీ భక్తి శరణాగతి నిజమైతే నీకు ఇష్టమైనది జరిగినా, ఇష్టం లేనిది జరిగినా ఒకేలాగ ఉంటావు. ఎప్పుడైనా ఇష్టంలేని సంఘటన జరిగితే మనస్సు అంతర్ముఖం అవ్వచ్చు. ఏది జరిగినా అది ఈశ్వర ప్రసాదంగా స్వీకరించు.

❖ దేవి అంటే శక్తి. నవరాత్రులలో శక్తిని ఆరాధిస్తారు. మనస్సులో ఉన్న దుష్టసంస్కారాలను సంహరించడానికి శక్తినివ్వాలంటూ దుర్గను ఆరాధిస్తారు. ఆ శక్తిని దుర్గ ప్రసాదిస్తుంది.

❖ ఇష్టా అఇష్టాలు ఉన్నచోట మనస్సు బాహ్యముఖం వచ్చేస్తుంది. ద్వేషం కన్నా రాగంలోంచి బయటపడటం కష్టం. ఎదుటివాడు ఎంతటి చెడ్డవాడైనా వాడిని ద్వేషించకండి. ద్వేషం మీ మనస్సును లోపలికి వెళ్ళనివ్వదు.

❖ అజ్ఞానం ఉందని చూపించేవాడు గురువు, దాన్ని ఎలా పోగొట్టుకోవాలో చెప్పేవాడు గురువు, పోగొట్టుకోవడానికి శక్తినిచ్చేవాడు గురువు. ఇంక మీరెక్కడ ఉన్నారు? ఆయనది ఆయనకే ఇచ్చేసి మనం ఇచ్చాం అనుకుంటున్నాం.

❖ భగవంతుడిని తెలుసుకోవడానికి ప్రేమ, శక్తి, తెలివి గురువే ఇస్తాడు. ఇక మీరు లేరు కాని మీ పొగరు వల్ల ఉన్నాము అనుకుంటున్నారు.

❖ ఆశా కోరిక ఉన్నా లేనట్టు నటించేవాడిని మిథ్యాచారి అని అంటారు.

❖ శరీరం కూడా నీడ వచ్చినట్టు, రాగం కూడా దుఃఖం, భయం కూడా అశాంతి వచ్చేస్తాయి. అందుచేత కృష్ణుడు వీటిని విడిచిపెట్టమని చెబుతున్నాడు. అలా విడిచిపెట్టటం కూడా యజ్ఞమే. అలా విడవకపోతే నీ కూడా దుఃఖం వస్తుంది.

❖ ఈ పని తక్కువ, ఆ పని ఎక్కువ అని జీవుడు అనుకుంటాడు కాని దేవుడు అలా అనుకోడు.

❖ ఏ మార్గం ద్వారా అయినా సరే మనస్సును హృదయంలోకి తీసుకువెళ్ళి బ్రాహ్మీస్థితిని పొందు. బ్రహ్మం మనమై ఉన్నాం. ఆ ఎరుక రావటానికే మనస్సును మచ్చిక చేసుకొని జీవితాన్ని మళ్ళించుకో.

❖ హృదయస్థానం ఎటువంటిదంటే ప్రపంచంలో ఉన్న రెండువందల కోట్ల జనం వ్యతిరేకించినా నీకేమి అనిపించదు.

❖ మన దేశం పాడవ్వటానికి కారణం బాధ్యతారాహిత్యం.

- దుఃఖం, అశాంతి వస్తున్నాయంటే కారణం ఏమిటో పరిశీలించి ఆ కారణాన్ని తొలగించుకో. అశాంతి కారణం పైపైన కన్పించక పోతే లోపలికి వెళ్ళు. ఈశ్వరుని దయవల్ల అది ఎరుకలోకి వస్తుంది.
- బ్రాహ్మీస్థితి కలిగినా యజ్ఞ, దాన, తపస్సులు విడిచిపెట్టకు. నీకోసం కాదు, లోకం కోసం. నీకు అవసరం లేకపోయినా ఇతరులకు ideal గా ఉండటం కోసం.
- నీవు శాంతి సముద్రంలో ఊగిసలాడుతున్నప్పుడు సృష్టికర్త వచ్చి మీ ఎదుట నిలబడినా తలెత్తి మీకు చూడాలనిపించదు. ఆ స్థితికి తీసుకెళ్ళేవాడే ఈ స్వామి (నాన్నగారు).
- భగవంతుడు మాయనంతా మనస్సులో పెట్టాడు. అది చిరిగి పోతే ఏమీలేదు. దేవుడు నీకు కష్టాలు పెడదామన్నా అనుభవించేవాడు లేకపోతే వాడేమి చేస్తాడు? కట్రాడు నుండి పారిపోయిన దూడకు దెబ్బలు తగలవు కదా.
- హృదయంలో చైతన్యం కొంచెం కొంచెం మేల్కొంటే మనస్సు wandering తగ్గిపోతుంది. చైతన్యం అతిశక్తివంతంగా ఉంటుంది. చైతన్యం లోపల మేల్కొన్నప్పుడు మనస్సును శక్తివంతంగా లోపలికి లాగేస్తుంది. ఇక ఎటుచూసినా శాంతే
- వరాలు అడిగితే కష్టాలను కొని తెచ్చుకున్నట్లే. భగవంతుడు వరాలు ఇచ్చి కష్టాలను తోలేస్తాడు. వాడు మాయావి.
- 'అహంకారంలో బ్రతుకుతున్నాం. మాకు ఏది మంచిదో, ఏది చెడ్డదో తెలీదు. మాకు మంచి బుద్ధి ప్రసాదించి, మంచి మార్గం చూపించి నీలో కలుపుకో' అని ఆ సర్వేశ్వరుడిని ప్రార్థించాలి.
- అనుకున్నది జరుగదు. వంటి మీద ఉన్నది తప్పదు. అవ్వవలసింది ఉంటె నీ తలంపు ఖర్చు లేకుండా అయిపోతుంది.
- 'ఇంకా కష్టాలు వస్తున్నాయి' అని భగవాన్ దగ్గర అంటే భగవాన్ అనేవారు: 'రానివ్వండి. అవి పేలిపోవాలి కదా'.
- గౌరవం వస్తే గర్వం వస్తుంది. ఆ గర్వం మనస్సులో వస్తుంది. మనస్సు వదిలేస్తే ఆ గర్వం, గౌరవం రెండూ పోతాయి. వాసనలు మనస్సులో ఉన్నాయి. మనస్సు వదిలేస్తే ఏదీ లేదు.
- దేవుడు వచ్చి నీకు మోక్షం రాదంటే కంగారు పడకండి. ఆయన సత్యసంకల్పుడు. 'అదే నీ సంకల్పమైతే అలాగే కానివ్వండి' అని చెప్పేస్తే దేవుడు అప్పటికప్పుడే మోక్షం ఇచ్చేసి వెళ్ళిపోతాడు. అడగకపోతే ఇవ్వడేమో అనుకోకు.
- భ్రాంతులు, వాసనలు ఊడిపోతే బ్రహ్మం బట్టబయలు అవుతుంది. లోపల హృదయం ఖాళీ అవ్వకుండా ఎవ్వరికీ జ్ఞానం రాదు. హృదయం ఖాళీ అయితే శాంతి సామ్రాజ్యానికి అధిపతి చెయ్యకుండా క్షణం కూడా ఆగడు ఈశ్వరుడు.

- ఈ మాటల వల్ల మీకు జ్ఞానగంగ అందాలి. అందితే ఆత్మసుఖం తెలుస్తుంది.
- సాధన చేసుకోండి కాని దానికన్నా అవగాహన ఉండటం ముఖ్యం.
- ఈ దేవుడు పన్నిన నాటకంలోంచి బయటకు రావాలంటే కానిదానిపట్ల అభిమానం వదిలెయ్యాలి. అప్పుడు దేవుడు కూడా నిన్నేమీ చేయలేడు. ఎక్కడ దేవుడులేడో, ఎక్కడ సృష్టిలేదో, అక్కడికి తీసుకుపోవడం భగవాన్ ఉద్దేశ్యం.
- గొడవలు వస్తే రానివ్వండి. రక్షకుడు ఉన్నాడు కదా.
- గీతా, గంగా, గాయత్రీ, గోవింద- ఈ నాలుగు మాటలు ఆచార్యులవారు కాశీలో చెప్పారు. ఇవి మనలను పవిత్రం చేస్తాయి.
- నోటినిండా నామం అనుకోండి. మనస్సు ఉంది కాబట్టి గోవిందుని ధ్యానం చేయండి. గోవిందుని స్మరించకపోతే ఆ నోట్లో పాములు కాపురం ఉంటాయి.
- మట్టి రాయి రూపంలో ఉన్న శివునికంటే జీవుని రూపంలో ఉన్నశివునికి సేవ చేయటం మంచిది. సేవకంటే పూజ అనడం ఉత్తమం. సేవ అంటే చేయించుకున్న వారి మనస్సుకు బాధ కలుగుతుంది.
- 'వినకూడనివి వినటం, చూడకూడనివి చూడటం, అనకూడనివి అనటం- ఇవన్నీ ఇంద్రియాలలోని దోషాలు. వీటిని అరికట్టడం కోసమే సాధన' అన్నాడు కృష్ణుడు.
- వ్యక్తి మీదగాని, place మీదగాని, వస్తువు మీదగాని మమకారం ఉంటే పరిణామంలో దుఃఖం తప్పదు. నీకున్న మమకారం భగవంతుని మీద పెట్టడం వల్ల మొదట్లో దుఃఖమైనా తర్వాత సుఖంగా మారిపోతుంది.
- ఆడంబరాలు, ఖర్చులవల్ల కూడా మనస్సు పెరిగిపోతుంది.
- కష్టాల్లో కూడా నువ్వు శాంతిగా ఉండగలిగితే భగవంతుడు అనుగ్రహం అనే వర్షం తొందరగా కురిపిస్తాడు.
- 'గతి అల్లా శరణాగతే' అన్నారు వైష్ణవులు. భగవాన్ కూడా: 'భగవంతుడు అనేవాడు ఒకడున్నాడని పూర్ణ విశ్వాసం ఉంటే చాలు. విచారణా మార్గం అక్కర్లేదు, శరణాగతి చాలు', అన్నారు.
- ఆచార్యుల వారికి అన్ని శాస్త్రాలు కంఠంలోనే ఉన్నాయి. ఆయన సమర్థుడు. భజగోవిందం స్తోత్రం లో కొన్ని శ్లోకాలు ఆచార్యులవారు తిట్టి మిగితావి శిష్యులను తిట్టమన్నారు. తిట్టినా దయతోటే తిట్టటం.

- నీకు నచ్చిన పని నీవు చెయ్యి. అది మంచి పని అయినప్పటికీ చాలామందికి నచ్చలేదని వదిలేయడం పిరికివారి లక్షణం.
- మనం ఎప్పుడూ constructive work చేయాలి. positive గా ఉండాలి. destructive work చేస్తే చీకటి లోకాలకు వెళ్తాం. Negative thinking ఉంటే ఆత్మజ్ఞానం రాదు.
- ఒక్క భగవంతుడు తప్పించి ఎవరూ సర్వజ్ఞులు కాదు. ఒక మనిషికి ఎంత తెలుస్తుంది? మనకు తెలియనివి ఎన్నో ఉంటాయి. తెలియనివి తెలియవు అని చెబితే కనీసం వీడు మంచివాడు అని అంటారు.
- మొన్న ఒకడు 'పరీక్షలో first వచ్చాను' అన్నాడు. 'పరీక్ష ఎంతమంది రాశారు?' అని అడిగితే, 'నేను ఒక్కడినే' అన్నాడు. అంత గొప్పవాళ్ళం మనం కూడా.
- నీవు పదిమందిలో ఉన్నప్పుడు నీ మనస్సు బాగానే ఉంటుంది. నీవు ఒంటరిగా కూర్చున్నప్పుడు నీ భావాల్ని చూడు — that is your religion.
- అహంకారం పోగొట్టుకోవాలని అస్తమానం దాన్ని తలపెట్టుకుంటే దానికి foodsupply ఎక్కువ అవుతుంది. ఇంక అదెలా పోతుంది? పోదు.
- నిజమైన సాధకునికి సన్మానాలు కూడా విషం. ఏదైనా మంచి పని చేసి గౌరవం కోరుకుంటే అది ఆధ్యాత్మికం కాదు, భౌతికమే. గౌరవం ఎవరికి? అహంకారానికి. అది భౌతికమే.
- రాముడు పైకి సామాన్యంగా కనిపిస్తాడు. కాని ఎత్తినబాణాన్ని దించకుండా 14000 మంది రాక్షసులను ఒక గంటలో చంపేసాడు.
- ఈ building ఇలా కట్టాలి అని భగవాన్ తమ్ముడు అంటే, 'ఇలా కాదు అలా ఉండాలి' అని అన్నామలై స్వామి అనేవారు. ప్రపంచంలో ఎటువంటి పేచీలు లేనివారు రాముని అన్నదమ్ములే.
- భగవంతుడు మనకిచ్చిన గిఫ్ట్ ని సమాజం కోసం ఎంతోకొంత ఉపయోగించాలి. సమాజ రూపంలో ఉన్నవాడు కూడా విష్ణువే. విష్ణుసహస్ర నామాలలో 'విశ్వం' అంటే సమాజం అని అర్థం.
- నీలో జ్ఞానాన్ని ఇతరులతో share చేసుకుంటున్నావనుకో, అది పెరుగుతుంది, తరిగిపోదు.
- భక్తిలో మనం ఏమీ కలపకుండా ఉంటే తొందరగా realization వచ్చేస్తుంది.

❖ మనం చేసే పనులు ఎలా ఉంటాయంటే పాతవాసనలు అలాగే ఉంటాయి, కొత్తవి చేరుతాయి. పాత అప్పు అలాగే ఉండటం. కొత్తవి చేరడం.

❖ భగవంతుడు ఇక్యం చేసుకుంటాను అన్నా కొందరు భక్తులు ఒప్పుకోరు. మీరు సుఖంగా ఉండండి సరిపోతుంది అంటారు. మనకు భక్తి, యోగ్యత లేకపోయినా భగవంతుడిని ఇక్యం చేసుకోమంటాము.

❖ తొందరగా ముగ్గిపోవాలని బుట్ట కడితే ముగ్గదు సరికదా కుళ్లిపోతుంది.

❖ 'సాయి' అంటే సర్వానికి అతీతుడు అని అర్థం. అంటే ద్వంద్వాలు, ద్వైతం ఉండవు.

❖ యాజ్ఞవాల్కుడు మైత్రేయుని అడుగుతాడు: 'నీకేమి కావాలి?' అంటే మైత్రేయుడు: 'నాకు జ్ఞానం కావాలి. నాకు ఏది ఇష్టమో అదే అడుగుతున్నావు. ప్రశ్న అడిగికూడా సుఖపెడుతున్నావు' అంటాడు.

❖ నది ఎన్ని రౌండులు తిరిగినా సముద్రాన్ని చేరేవరకు ప్రయాణం ఎలా ఆగదో అలాగే హృదయగుహలో చేరేవరకు ఏదో చేస్తూఉంటాం, తిరుగుతూ ఉంటాం, ప్రయాణం ఆగదు.

❖ మీరు చేసే పనులన్నీ చనిపోయాక ఏదో ఒక లోకానికి వెళ్ళటం కోసం. కాని గీత 3 వ అధ్యాయంలో కృష్ణుడు అన్నాడు: 'ఈశ్వరుని ప్రీత్యర్థం కాక ఏది ఆశించి చేసినా పునర్జన్మ రాకుండా ఆపలేము'.

❖ భగవాన్ అన్నారు: 'మీరు నన్ను మహర్షి అంటున్నారు కాని నేనే కాదు మీరూ మహర్షులే. మీరు ఏదైతే అయిఉన్నారో అదే చూస్తున్నాను. నాకు మీరూ మహర్షులే'.

❖ సుబ్రహ్మణ్యుడిని కృత్తికలు పెంచారు కాబట్టి కార్తికేయుడు అని పిలుస్తారు.

❖ Effort is bondage. భక్తులు కలుసుకున్నప్పుడు 'మీరు సాధన బాగా చేస్తున్నారా?' అని అడుగుతారు. అంటే బాగా బాధ పడుతున్నారా? అని అర్థం.

❖ Duty is divine. బుద్దుడు చేస్తే మంచి చేస్తాడు లేక ఊరక ఉంటాడు. అందుచేత బుధవారం అంటే ఎక్కువ ఇష్టం.

❖ Astronomy లో మనకు తెలియని విషయాలు చాలా ఉన్నాయి. మనిషి జీవితం, దేశ జీవితం, భూమి జీవితం అన్నీ కూడా గ్రహాలు బట్టి జరుగుతాయి.

- ఈ విశాలమైన సృష్టిలో భూమి, సూర్యుడు, ఖగోళ నక్షత్రాలతో పోల్చుకుంటే మనం ఎంత, మన జీవితం ఎంత? ఇప్పుడు ఇలా ఉన్నాము, ఇంకో గంటలో ఎలా ఉంటామో తెలీదు.

- పూర్వం jamshedpur tata కి సన్మానం చేసినప్పుడు ఆయన అన్నారు: 'ప్రపంచంలో ధనవంతులతో పోల్చుకుంటే నేనెంత? నా వద్ద ఉన్న డబ్బెంత? ఏదో మీ వత్తిడివల్ల కూర్చున్నాను ఈ కుర్చీలో'.

- గాంధీగారిని, యేసుని, socrates ని ప్రపంచం చంపించింది. ఆ మంచితనాన్ని లోకం భరించలేకపోయింది.

- భగవాన్ దగ్గరికి వచ్చి ఎవరన్నా చనిపోయారు అని చెబితే, భగవాన్ అనేవారు: 'నీ దేహమే నీవు కానపుడు చనిపోయిన వాడి దేహం వాడెలా అవుతాడు?'

- కృష్ణుడు భగవద్గీతలో లోకక్షేమం కోసం ఎంతోకొంత పని చేయమంటాడు. మనకి మనోనాశనం అవ్వడానికి ఆ పని సహకరిస్తుంది.

- భగవంతుడు మీకిచ్చిన అవకాశాలను సమాజానికి ఉపయోగించక పోతే మిమ్మల్ని రోడ్డు రోల్ కి కట్టి సముద్రంలో ముంచేయమన్నారంట ఒక తమిళ రచయిత. ఎందుకంటే ఈత వస్తే మళ్ళీ లేచి వచ్చేస్తారని.

- సర్వవిధాల ప్రయత్నం చేసి అంతర్యామిగా ఉన్న ఈశ్వరునికి శరణాగతి చెయ్యి. నీకు ఎరుకలోకి వస్తాడు.

- డబ్బుంటే ప్రమాదం లేదు. కాని లోపల మనకి డబ్బుంది అని pleasure తీసుకోవడం వల్ల, ఆ డబ్బుతో తాదాప్యం పొందడం వల్ల ప్రమాదం ఉంది. దానివలన భగవంతునితో తాదాప్యం పోయి చివరకు చస్తావు.

- భగవంతుడిని తెలుసుకోవడం ఎలా అని త్రైలింగ స్వామిని అడిగితే ఆయన అన్నారు: 'నీ మనస్సు నీకెలా తెలుస్తుందో అలా భగవంతుడిని తెలుసుకో. భగవదనుభవం కలిగినప్పుడు ఆయన ఉన్నాడని అంత స్పష్టంగా తెలుస్తుంది'.

- 'భగవంతుడు నిజంగా ఉంటే ఎందుకు గౌరవించాలి?' అంటే త్రైలింగ స్వామి అన్నారు: 'నీ తల్లినీ తండ్రినీ ఎందుకు గౌరవిస్తున్నావో, అందుకే ఈశ్వరుడిని, గురువుని గౌరవించాలి'.

- మన ego ని satisfy చేసుకోవడానికి మాట్లాడుతున్నామా లేక అవసరం ఉండి మాట్లాడుతున్నామా చూసుకోవాలి.

- జ్ఞానం వచ్చాక effort చేయడానికి ఏమీ ఉండదు. ఆ time కి ఆ తలంపు వస్తుంది, పనిచేస్తారు, అయిపోతుంది. ఆ తలంపు వాడిని బంధించదు. తాను దేహమాత్రుడను కాను అన్న అనుభవం వారికి ఉంటుంది.

- నేను అనగానే దేహం, మనస్సు ఎలా స్ఫురిస్తుందో మనోనాశనం అయినప్పుడు బ్రహ్మం అంత స్పష్టంగా స్ఫురిస్తుంది.

- భగవాన్ అన్నారు: 'పుట్టడం, చనిపోవడం అన్నీ అజ్ఞానమే. చనిపోవడం నిజం కాదు. అది నిజం వలె కనిపిస్తుంది'.

- 1000 కోట్ల డబ్బుంటే జ్ఞానం రాదు. ఎవరికైతే 100% మనస్సు అణిగిందో వాడికే ఈశ్వరుడు ఎరుకలోకి వస్తాడు.

- గురువంటే చీకటిని పోగొట్టేవాడు. మనం ఈశ్వరుడిని ఆరాధించగా ఆరాధించగా ఈశ్వరుడే గురురూపంలో వస్తాడు.

- ఆత్మవిద్యను శ్రద్ధగా నేర్చుకున్నా ఆత్మజ్ఞానం వచ్చేస్తుంది.

- మనకు ఉండవలసినంత సజీవమైన విశ్వాసం భగవంతుని మీద లేదు. గీతలో ప్రతీవాక్యం భగవంతుడై ఉన్నాడు. మన మనస్సు చెప్పింది ప్రమాణంగా జీవిస్తున్నాం కాని భగవంతుడు చెప్పిన వాక్యం మీద మనకు ప్రమాణబుద్ధి లేదు.

- మీకు ఏ కారణం వలనైనా భయం వస్తుందంటే ఇతరుల రూపాలు గుర్తుకు వస్తేనే భయం. గాఢనిద్రలో ఉన్నవాడికి భయం ఏమిటి?

- మన మనస్సులోని గొడవలన్నీ పక్కకు పెట్టి భగవంతుడు ఎలా చెప్పాడో అలా జీవిస్తే దేహబుద్ధి నశిస్తుంది.

- World History లో ఇంతవరకు మనస్సు పరిశుద్ధం అవ్వకుండా ఎవ్వరికీ ఆత్మజ్ఞానం రాలేదు. మనస్సు పవిత్రం అవ్వడానికి, మనస్సుకు ఏకాగ్రత కలగటానికే ఉపాసన.

- సాధకుడికి సన్మానాలు విషంతో సమానం, అవమానాలు అమృతంతో సమానం. పరాభవాలు, బాధలు, అవమానాలు పడితేగాని జీవుడికి లోచూపు రాదు.

- శరీరం చనిపోతే ఆశ్చర్యపడక్కర్లేదు. అది చనిపోవడానికే పుట్టింది. మనింట్లో అందరం ఒకేరోజు చనిపోము. ఒకరు ముందు, ఒకరు వెనుక. Parting కి మనం mind లో ప్రిపేర్ అవ్వాలి. అప్పుడు mind upset అవ్వదు.

- subject మీరు proper గా అర్థం చేసుకుంటే, భరించలేని శాంతి ఆనందం ఈ జన్మలోనే కలుగుతాయి.

- భగవంతుడు చెప్పిన వాక్యంలో కాపురం ఉంటే మనస్సు నశిస్తుంది.





- భగవంతుడిని enjoy చేయడానికి మనం వేరుగా ఉండాలి కదా అంటారు ద్వైతులు. కాని భగవంతుడు పంచదార లాగ జడ పదార్ధం కాదు. భగవంతుడు అంటే పరబ్రహ్మం. తనను తానే enjoy చేస్తుంది.
- మాకు ఎన్నో కష్టాలు వస్తున్నాయి అంటారు. కానీ అన్నిటికన్నా ఈ నేనే పెద్ద కష్టం. ఈ కష్టానికే ఇంకో కష్టం వస్తుంది. ఈ పెద్దకష్టం నేనుగాడే. వీడిని వదిలించుకోండి. అప్పడు బాధే కనపడదు.
- అహంబ్రహ్మాస్మి — 'నేను బ్రహ్మంను, నేను బ్రహ్మంను' అని అనుకునేవాడు ఎవరు? ఆ నేనును తోలెయ్యి. బ్రహ్మం 'నేను బ్రహ్మంను' అని అనుకోదు. 'బ్రహ్మం నేను' అనుకునే వీడెవడు?
- అనుభవం అన్నది హృదయంలో పొందాలి. 'ఏదైతే ఉందో' దాని తాలూక సత్యజ్ఞానం కలిగే వరకు మీకు peace లేదు, happiness లేదు, freedom లేదు.
- మాకు రోజులు బాగా వెళ్ళిపోతున్నాయి అంటారు. ఎవరికి? అది అహంకారానికే. ఆ తలంపు పోవాలి.
- మంచి పని చేసిన వాడికి 'నేను మంచి పని చేసాను' అనే తలంపు ఉంది కాబట్టి ఆ చేసిన మంచిపని వాడికి గుర్తుకు వస్తుంది. ఈశ్వర భావనతో చేస్తే అది గుర్తుకు రాదు.
- విషయ చింతన చేస్తుంటే మనస్సు పెరిగి పోతుంది, పునర్జన్మ కారణాలు పెరిగిపోతాయి. దైవచింతన చేస్తే మనోనాశనం అవుతుంది.
- కాలాన్ని దేహాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఆచార్యుల వారు అన్నట్లు కనీసం ముసలితనంలోనైనా భగవంతుని వదిలి పెట్టకు, భగవంతుని స్మరించుకో, శాంతచిత్తాన్ని సంపాదించుకో.
- కుచేలుడు పరమపవిత్రుడు. కటిక దరిద్రం అనుభవించాడు కాని దాన్ని పోగొట్టమని భగవంతుడిని ప్రార్థించలేదు. భార్య ఐశ్వర్యం కోసం కృష్ణుడు దగ్గరికి వెళ్ళమంటే, కృష్ణుని దర్శనం అవుతుంది కదా అని వెళ్ళాడు.
- మొత్తం లోకాలన్నీ ఏ సత్పదార్థంలో ప్రతిష్టించబడి ఉన్నాయో అక్కడే సుఖం ఉంది. బాహ్యంగా నీవు ఎక్కడ సుఖాన్ని పొందినా పరిణామంలో రెట్టింపు దుఃఖం వచ్చేస్తుంది.
- 100% positive thinking leads towards God.
- అక్కడేదో చెడ్డ జరిగింది అనుకుంటాం కాని ఆ చెడ్డ వల్ల ఏదో మంచి జరుగుతుంది.

- భగవాన్ తో 'మా కోడలు మంచిది కాదు' అంటే, 'మీ కోడళ్ళి భగవంతుడు భరిస్తున్నాడు కదా. మీలోని foreign matter తీసేయడానికి అలా ఉంచి ఉండవచ్చు' అనేవారు భగవాన్.
- భగవంతుడు చెరుకు గడ్డ అయితే, గురువు చెరుకు గడ్డలోని రసం తో సమానం.
- పూర్వజన్మల వృత్తాంతం చెప్పమని అడిగితే భగవాన్ అనేవారు: 'ఈ జన్మలోని దుఃఖమే మీరు భరించలేకపోతున్నారు. భగవంతుడు మీ యందు దయతో ఆ జన్మలు మరుపు పెట్టాడు'.
- మనింట్లో ఎవరైనా చనిపోతే జ్ఞాపకాలు వస్తాయి. జ్ఞాపకం తలంపు రూపాన వస్తుంది. తలంపే దుఃఖం.
- అమృతానుభావం పొందితేనే మీకు ఆనందం. మృతం కానిది అమృతం. అదే సత్యం. ఆ సత్యానుభవం రావాలి. అది అనుభవైకవైద్యం. దాన్ని లోకంలో వెదికే బదులు హృదయంలో వెదకండి.
- మీ మనస్సుకు రూపం లేదు కనుక కళ్ళకు కనపడదు. మీ మనస్సు లేదంటే మీరు అంగీకరిస్తారా? దైవానుభావం కూడా అంతే.
- ఉపవాసం ఇష్టంగా చేసిన వాడికి అది వ్రతం- ఇష్టం లేకుండా చేసిన వాడికి అది శిక్ష.
- మన కళ్ళతో చూడబడే దానికి ఏదో ఆధారంగా ఉంది. కనబడేది కల్పితం. దీనికి ఆధారంగా ఉన్నది సత్యం. సత్యాన్ని చూసాక తెలుస్తుంది కల్పితం లేనేలేదని. World is ignorance. Truth is Knowledge.
- మనస్సు స్వచ్ఛముగా ఉంటే ఆలోచన స్పష్టంగా ఉంటుంది.
- కర్మఫలం వచ్చినంత త్వరగా మోక్షఫలం రాదు.
- మనకు ఉన్నదానిని ఇతరులతో share చేసుకోకపోతే రాళ్ళుకట్టి వాటిని సముద్రంలో పడేయమన్నారు. అంటే అక్కడ యజ్ఞభావన లేదని అర్థం. యజ్ఞభావన వలన దేహగతమైన నేను slow గా reduce అవుతుంది.
- మనకు తెలిసినా తెలియక పోయినా మనలను మోక్షమార్గంలోకి మళ్ళిస్తాడు గురువు. అసలు మోక్షమార్గంలో ఉంటే ఏదో రోజున పొందుతాము. ఆ మార్గంలో ఉన్నామో లేదో చూసుకోవాలి. Practical గా చూస్తూంటే తెలుస్తుంది.
- 'నీవు చేసే పనే నీ పునర్జన్మకు కారణం అవుతుంది. ఇదే కర్మసముద్రం. దీనికి నాకు ఏ సంబంధం లేదు' అన్నాడు పరమాత్మ.

- భగవాన్ వైభవం చూడండి. ఇది fiction కాదు. పురాణాలలో చదివి చెప్పింది కాదు. మీ దొంగ నేను మీకు ఎంతో ఇష్టంగా ఉంది కదా. మరి ఆ నిజమైన నేను ఎంత ఇష్టంగా ఎంత గొప్పగా ఉండాలి?

- కర్త లేని కర్మ చేయాలి. అలా చేస్తే అది ఈశ్వరభావన. ఈ తుండుని వళ్ళో పెట్టుకుంటే గౌరవించారు అని అనుకోదు, క్రిందపెడితే నన్ను క్రిందపడేశారు అని అనుకోదు. మనలో కర్తలేనప్పుడు ఈశ్వరుని పనిముట్టుగా అవుతాము.

- B.M.I (Body, Mind, Intellect) ఈశ్వరుని చేతిలో పనిముట్లుగా ఉండాలి. అప్పుడు ఈశ్వరుని పనిచేస్తాము. కృష్ణుని చేతిలో పిల్లనగ్రోవిలా అయిపోతే ఆయన మన్నీ తీసుకుంటాడు.

- వ్యక్తిభావన లేకపోతే B.M.I ని ఆయన వాడుకుంటాడు. వ్యక్తిభావన ఉంటే మనం చేసింది మనకే తిరిగి వస్తుంది.

- ఈశ్వరుడే ఉన్నాడు, మనంలేము. కానీ మనమున్నాం ఆయనలేడనుకుంటున్నాం. భక్తులు మేమున్నాం భగవంతుడూ ఉన్నాడు అనుకుంటున్నారు; కానీ భక్తి ఎందుకంటే ఈశ్వరుడే ఉన్నాడు, మనం లేము అని తెలుసుకోడానికి.

- రాజకీయనాయకులు నుయ్యి తవ్వించి ఎవ్వరూ votes వేయలేదు అంటున్నారు. అంటే వారు అక్కడ ఈశ్వరభావనతో చేయలేదు అని అర్థం. మనం ఎవరికైనా పండు ఇచ్చినా వారివద్ద కృతజ్ఞత కూడా ఆశించవద్దు.

- భావన అనేది ప్రధానం. రాముని చేతిలో పళ్ళుపెట్టినప్పుడు శబరి హృదయంలో ఎలా ఉందో అలా మనం practice చేయాలి.

- మనకు ఏదైనా చెవి నొప్పిగా ఉంటే తెలుస్తుంది. అలాగే ఏదైనా పని చేసినప్పుడు అహంభావన తో చేస్తున్నామా లేక ఈశ్వరభావనతో చేస్తున్నామా అనేది తెలుస్తుంది. మనం బొత్తిగా అమాయకులం కాదు.

- జీవితంలో జరిగే సంఘటనలు, చావు, పాపం, పుణ్యం, మనం చర్చించుకునే విషయాలకు అసలు వస్తువుకు ఎటువంటి సంబంధం లేదు. లేదని ఇప్పుడు తెలీదు. వస్తువు తెలిసాక తెలుస్తుంది.

- భగవాన్ ది కేవల జ్ఞానం. అది శుద్ధ జ్ఞానం. 'రెండుంటే ఐక్యం అవుదురు. ఉన్నది ఒకటే కదా. జీవుడే లేనప్పుడు ఐక్యం అవ్వటం ఏమిటి?' అంటారు భగవాన్.

- దత్తాత్రేయులవారు అన్నారు: 'ఏకాంతవాస విషయంలో పాము కూడా నాకు గురువే'. పాములు ఒంటరిగా వాటి పద్ధతిలో అవి ఉంటాయి. పది పాములు కలిసి ఉండవు.

❖ రోజుకో గంట ఏకాంతంగా ఉంటే మనలో ఏమి జరుగుతుంది, ఏమి పోగొట్టుకోవాలో, ఏమి cultivate చేసుకోవాలో తెలుస్తుంది. ఏకాంతంగా కూర్చున్నప్పుడు మనస్సులో ఏ తలంపులు వస్తున్నాయో అదే మన మతం.

❖ వేరుగా ఉన్నాను అనుకునేవాడివీ నీవే, సాధన చేసేవాడివీ నీవే, మళ్ళా ఐక్యం అవ్వాలి అనుకునేవాడివి నీవే. భగవంతుడిలో ఐక్యం అవుతాను అనేవాడు అసలు ఉన్నాడా ముందు చూసుకోండి. ఉంటే ఐక్యం అవుదురుగాని.

❖ 'మీరు ఎవరినీ సాధన ఎందుకు చేసుకోమనరు?' అంటే భగవాన్ అన్నారు: 'మీకు దినచర్యే తెమలడంలేదు. ఒక బస్తా బరువు మోస్తూంటే నాకు చేతనైతే అది తొలగించాలి గాని ఇంకో బస్తాబరువు అదనంగా మోయమంటే ఎలా?'

❖ భక్తులు 'మాకు శివుడు కనిపించాడు' అంటే 'మీరు చెప్పింది అబద్ధం' అనేవారు కాదు భగవాన్. 'మీ మనస్సు ఎంత నిజమో మీకు కనపడే శివుడు కూడా అంతే నిజం' అనేవారు.

❖ మందు వాడితే రోగం తగ్గాలి. అలాగే మీరు చేసే సాధన నిజమైతే కళ్ళలో మెరుపు, మనస్సులో స్వచ్ఛత కనపడాలి కదా. సాధన ఫలిస్తే మీరు బాగా ముగ్గిపోయిన mango colour వచ్చేస్తారు. Face is the index of mind.

❖ మన గమ్యం ఎంత శుద్ధంగా ఉందో దానిని పొందడానికి చేసే ప్రయత్నం కూడా శుద్ధంగా ఉండాలి. Right speech, Right action, Right behaviour- అన్నీ correct గా ఉంటే ఈశ్వరుడు అనుగ్రహిస్తాడు.

❖ మొదటి తలంపు దేహాన్ని, మనస్సుని పనిముట్టుగా use చేసుకుంటుంది. అయితే దాని ఇష్టా అయిష్టాలను పక్కకు పెట్టి భగవంతుడు చెప్పిన వాక్యానికి అనుగుణంగా జీవిస్తే అది నశిస్తుంది.

❖ మనకు అశాంతి రావటానికి కారణం- ఉండవలసినంత వైరాగ్యం లేకపోవడం.

❖ అజ్ఞాని effort చేయకుండా ఉండలేడు. జ్ఞానికి effort చేయడానికి ఏమీలేదు.

❖ భగవాన్ అన్నారు: 'మీ మనస్సును ఆగమంటే ఆగటంలేదు. నా మనస్సును కదలమంటే కదలటంలేదు'. ఎందుచేతనంటే ఆ మనస్సు బ్రహ్మమై ఉంది. శుద్ధమైన మనస్సు బ్రహ్మాకారం చెందుతుంది.

❖ ప్రారబ్ధం లేకుండా దేహం రాదు. ఏ రోజు ఎక్కడ ఉండాలి, ఏ రోజు చనిపోవాలి- ఆ ప్రారబ్ధం కోర్సును బట్టి ఆ దేహం ఆడి చనిపోతుంది.

❖ బ్రహ్మమే జ్ఞానం. మిగతాదంతా అజ్ఞానం. అజ్ఞానాన్ని అజ్ఞానంగా గుర్తించాక బ్రహ్మం వ్యక్తం అవుతుంది.

- పాముల దగ్గర ఎంత జాగ్రత్తగా ఉంటామో, స్వాముల దగ్గర అంత జాగ్రత్తగా ఉండండి.

- ఎంత సాధన చేసినా రాగద్వేషాలు అనే కన్నాలు ఉంటే ఆ సాధన నిలబడదు.

- కాలహస్తి స్వామి అడిగారు: 'ఆ కొండ దేవుడా?' అంటే ఒక రమణభక్తులు అన్నారు: 'అది నేను కల్పించానా? స్కాంద పురాణంలోఉంది. మీరు పురాణాలను అంగీకరించక పోతే రాముడిని కృష్ణుడిని కూడా అంగీకరించవద్దు'.

- హృదయం విశాలం చేసుకోవాలి. దానికి అభ్యాసం అవసరం. అభ్యాసం చేయాలంటే శ్రద్ధ కలగాలి. దానికి సత్పురుషుల సహవాసం అవసరం. శ్రద్ధ లేకుండా జ్ఞానం అనేది సాధ్యం కాదు.

- అరుణాచలేశ్వరుని wish fulfilling God అని అంటారు. అరుణాచలేశ్వరుని ఏమైనా కోరుకుంటే, ఆ కోరిక మాత్రమే తీరుస్తాడు. కోరుకోక పోతే అన్నీ ఇచ్చి, మోక్షం కూడా ఇస్తాడు.

- 'మీకు effortless గా బ్రాహ్మీ స్థితి వచ్చింది. మేము ప్రయత్నం చేసినా రావటం లేదంటే' భగవాన్ అన్నారు: 'మీరు ఏదైతే effort అంటున్నారో అది పూర్వజన్మలోనే నేను చేసి ఉండవచ్చు కదా'.

- బ్రాహ్మీ స్థితి కలిగాక సృష్టిలో నీకు వినడానికి, చూడడానికి ఏమీ లేదు. పూర్వం మీరు విన్న విషయాల మీద కూడా రోత పుడుతుంది.

- 'కృష్ణం వందే జగద్గురుం'. spiritual side ఎవరు ఏ ప్రశ్న అడిగినా చెప్పగలిగే శక్తి ఉన్నవాడినే జగద్గురు అంటారు.

- 'The Sage is Myself' అన్నారు వాసుదేవస్వామి. అంతర్యామిని దర్శనం చేసకున్నవాడే అంటే 'జ్ఞాని' మాత్రమే నా స్వరూపాన్ని పొందుతాడు. వాడు మాత్రమే teaching చేయడానికి అర్హుడు.

- భగవాన్ అన్నారు: 'గిరి రూపంలో ఉన్నవాడే నా హృదయంలో చైతన్య రూపంలో ఉన్నాడని ప్రత్యక్షంగా దర్శించాను. వాడే వీడు. వీడే వాడు. ఇక్కడున్న వాడే అక్కడ ఉన్నాడు; అక్కడ ఉన్నవాడే ఇక్కడ ఉన్నాడు'.

- Always read Gita. Read more and more Gita. అలా అధ్యయనం చేస్తుంటే కొంతైనా practice చేయాలనిపిస్తుంది. Practice makes Perfection.

- 'అరుణాచలేశ్వరా నువ్వు కామాన్ని జయించావు అని పురాణాల్లో ఉంది. మా చేత కూడా కామాన్ని జయింపచేయాలి కదా. అలా దాటించలేక పోతే, నీవు దాన్ని దాటావా లేదా అని సందేహంగా ఉంది' అన్నారు భగవాన్.

- నాకే పనుంది అనుకుంటాం- అది జీవలక్షణం. జ్ఞాని ఈ పని చేయాలని సంకల్పించడు. ఈశ్వరుడు వాడి శరీరాన్ని స్వాధీనం చేసుకొని ఆ శరీరం ద్వారా ఏ పని చేయించాలో ఆ పని చేసుకుంటాడు.

- ప్రశాంతంగా కూర్చున్న బుద్ధుడిని చూసి 150 మందికి జ్ఞానం వచ్చింది. కేవలం చూసినంత మాత్రం చేతనే జ్ఞానం వచ్చేసింది. బుద్ధుని నవ్వుని మనం వర్ణించలేము. మనవి రాక్షస నవ్వులు.

- 'వాక్కుతో వర్ణించలేని ఆత్మానుభూతిని పొందింప చేయడానికే నువ్వు quietగా, calmగా, coolగా, silentగా పని చేస్తున్నావు. నన్ను ఒక్కడినే కాదు రాబోయే తరాలను కూడా అనుగ్రహిస్తూనే ఉండు అరుణాచలా' అన్నారు భగవాన్.

- మనం లేచి నిలబడాలి అంటే శక్తి ఉండాలి. ఆ శక్తినే సరస్వతి, లక్ష్మి, పార్వతి అంటారు.

- మౌనం బంగారం, మాట వెండి. మీరు బంగారం కంటే వెండినే ఇష్ట పడుతున్నారు. మీరు శ్రవణం చేయడానికి ఇష్టపడతారు గాని మననం చేయడానికి ఇష్టపడటం లేదు.

- మనం చెప్పే నేను, భగవాన్ కి లోపలికి వెళ్లి బయటకు రాలేదు. ఇది పోగానే, ఒక నేను ( True I ) utmost స్పీడ్ గా వచ్చి సహస్రారాన్ని పట్టుకుంది. మిథ్యా నేను పోయిన చోటునుండే real I వచ్చి దర్శనమిచ్చింది.

- అరుణాచలేశ్వరుని  భగవాన్ని వేరుగా చూడకండి. అరుణాచలేశ్వరుడే తిరుచ్చుళి లో పుట్టి అరుణాచలం వచ్చేశారు.

- భగవాన్ ని 'Prince of Peace' అనేవారు. అనేకమంది అశాంతి తో వచ్చి శాంతి పొంది వెళ్ళేవారు. శాంతి ఉన్నవాడే శాంతిని ఇవ్వగలడు. మనకు ఉన్నది ఇతరులకు ఇవ్వగలం కాని లేనిది ఎలా ఇవ్వగలం?

- వాసుదేవుడంటే అంతటా వ్యాపించినవాడు. అదే బ్రహ్మం. 'నన్ను తెలుసుకోకుండా ఎవరికైనా శాంతి కలుగుతుందా?' అన్నారు వాసుదేవస్వామి.

- సద్బుద్ధి, సూక్ష్మబుద్ధి గనుక మీకుంటే అది భగవంతుడి ప్రసాదమేకాని మీ తెలివి వల్ల వచ్చింది కాదు.

- kerosene oil పూర్తిగా అయిపోతేనే దీపం ఆరిపోయినట్టు అతిసూక్ష్మంగా ఉన్న వాసనలు నశిస్తేగాని పునర్జన్మలోంచి విడుదల పొందలేవు.

- 2500 సంవత్సరాల పూర్వం వాడు బుద్ధుడు. చైతన్యానికి, జ్ఞానానికి కాలం, దూరం ఏమిటి? కౌంటింగ్ అంతా mind కే.

- ❖ బుద్ధుడిని ఆరాధించకపోయినా, గౌరవించకపోయినా, నమస్కరించకపోయినా ఆయన మొదట teach చేసిన చోట కూర్చోగానే ఆయన దయ వర్షంలా వచ్చి మిమ్మల్ని తడిపేస్తుంది.
- ❖ మనం తరచుగా పెళ్లిళ్లకు వెళితే నెమ్మదిగా మన brain pollute అయిపోతుంది. ఒక పెళ్ళికి వెళితే 6 నెలలు చేసిన సాధన చెడిపోతుంది.
- ❖ రామకృష్ణులు అడిగారు: 'నరేన్ మన గురించి టౌన్లో ఏమనుకుంటున్నారు?' అంటే నరేన్ అన్నాడు: 'మిమ్మల్ని bad man అనడం లేదుకానీ mad man అంటున్నారు'.
- ❖ రామకృష్ణులు అన్నారు: 'మీరు 10000 Rs చీర కట్టుకొని చూడండి. అందరికంటే నాలో ఏదో ప్రత్యేకత ఉంది అని మీకు అనిపిస్తుంది. మీ brain pollute అవుతుంది'.
- ❖ భగవాన్ చెప్పిన ప్రతీవాక్యం విడదీసి చదువుకోండి. That is final word. That is ultimate in metaphysics. అవి మనకు జీర్ణంకాక పోవచ్చు.
- ❖ గౌడపాదులు అన్నారు: 'Nothing ever happened అంటే ఎక్కడా ఏమీ జరుగడంలేదు. ఎవరూ పుట్టడంలేదు, ఎవరూ చావడంలేదు'. అద్వైతం అంటే రెండు లేనిది. ఉన్నది ఒక్కటే, అదే బ్రహ్మం.
- ❖ మనం సద్వస్తువును బ్రహ్మం బ్రహ్మం అంటాము కాని బుద్ధుడు దాన్ని శూన్యం అంటాడు. తేడా ఏమీలేదు.
- ❖ బుద్ధుడి గురించి చెప్పమని రామకృష్ణులను అడిగితే వారన్నారు: 'అబ్బో వారు చాలా పెద్దవారు. పెద్దవారి మాటలు పెద్దరికంగానే ఉంటాయి కానీ మనం మాట్లాడుకున్నట్టు ఉంటాయా?'
- ❖ భగవాన్ అన్నారు: 'నువ్వు పొందవలసిందేదో నువ్వు పొందు. అది ఒకటా రెండా తెలుస్తుంది కదా. తినేముందు బాగుందా బాగోలేదా అని ప్రక్కవాడిని అడగటం ఎందుకు?'
- ❖ రామకృష్ణులు, భగవాన్ ఉద్రేకంగా మాట్లాడుతారు- పిల్లల్ని మందలించినట్లు. అదీ అనుగ్రహమే. కాని బుద్ధుడు voice పెంచడు. బుద్ధుడు మాట్లాడితే గోడ మాట్లాడినంత ఆశ్చర్యంగా ఉంటుంది. బుద్ధుడంత సౌమ్యుడు ఎక్కడా ఉండడు.
- ❖ మనస్సు అణిగి ఉండటమే నిజమైన నమస్కారం.
- ❖ వాదనలు, తర్కాలు చదువుల వల్ల తెలిసేది కాదు ఆ సద్వస్తువు. పరమపవిత్రుడు అయితేనే ఎరుకలోకి వస్తుంది.

- రామకృష్ణులు అన్నారు: 'లోకంలో అందరూ పిచ్చివాళ్ళే. నేనూ పిచ్చివాడినే. వారికి లోకానికి సంబంధించిన పిచ్చి ఉంటే నాకు భగవంతుడిని తెలుసుకోవాలనే పిచ్చి ఉంది'.

- భగవాన్ అన్నారు: 'నాకు ప్రాపంచిక పిచ్చి తగ్గించి నీ పట్ల పిచ్చి కలిగించు అరుణాచలా. నీ పట్ల నాకు పిచ్చి వచ్చేసినా అది final కాదు. దానిలో నుంచి కూడా నువ్వే విడుదల చేసి oneness ని తీసుకురా'.

- గీతలో పరమాత్మ అన్నాడు: 'మీరు అనేక విషయాలను ఆనందిస్తున్నారు కదా. అలాగే నా గురించి, నా వైభవం గురించి, నా లీలలు గురించి మాట్లాడుకొని ఆనందించండి. సందేహాలుంటే పెద్దవారిని అడగండి'.

- ఏసు అన్నాడు: 'ఇవ్వడం అలవాటు చేసుకోండి. 10 రూపాయలు సంపాదిస్తే ఒక్క రూపాయి అయినా ఇతరుల కొరకు వినియోగించండి. దశమభాగం దానం చేయండి'.

- బుద్ధుడు teach చేసిన చెట్టుక్రింద ఎంతో శాంతి అనుభవించాము. 2600 సంవత్సరాల తర్వాత కూడా ఆయన అనుగ్రహం ఎంత వేగంగా తడుతుందో చూడండి. They are Masters. వారికి కాలం దూరం అడ్డురావు.

- బుద్ధుడు మహిమలేమీ చేయడు. మహిమలు చేసేవారను కూడా రావద్దు అంటాడు. మిమ్మల్ని నిర్వాణస్థితికి తీసుకువెళ్ళడానికి ప్రయత్నిస్తాడు. మహిమల జోలికి వెళితే పొందవలసింది పొందలేరు అని ఆయన ఉద్దేశ్యం.

- రామకృష్ణమఠం వారు చెబుతారు: 'జీవుడు ఏ స్టేజిలో ఉన్నాడో అర్థం చేసుకోవాలి కదా. అద్వైతం గమ్యం అయినా ముందు ద్వైతంలో జీవుడిని ప్రిపేర్ చేసి అద్వైతంలోకి నెమ్మదిగా తీసుకురావాలి'.

- గౌడపాదుడు అన్నాడు: 'బ్రహ్మం యందు 'లేని భగవంతుడు' లేని ప్రపంచం' ఉన్నదానివలె కనిపిస్తున్నాయి'.

- ఆరోగ్యం ఉన్నప్పుడు ఆరోగ్యం విలువ తెలీదు. డబ్బు ఉన్నప్పుడు డబ్బు విలువ తెలీదు. భార్య ఉన్నప్పుడు భార్య విలువ తెలీదు. అవి పోయాకే వాటి విలువ తెలుస్తుంది. అవి పోగొట్టుకోక ముందే వాటిని జాగ్రత్తగా చూసుకో.

- విషం శరీరాన్ని చంపుతుంది కాని విషయచింతన వందలాది జన్మలకు కారణం అవుతుంది. దైవాన్ని చింతించడం ద్వారా విషయచింతనను eliminate చేయాలి.

- 'శరీరం శవం అయ్యాక doctor వచ్చిచేసేది ఏముంది? అలాగే నా brain అంతా విషయచింతనతో పాడవ్వకముందే, నీ అనుగ్రహం ప్రసాదించి నన్ను రక్షించే బాధ్యత నీకు ఉంది ఓ అరుణాచలా' అన్నారు భగవాన్.

- మధ్వాచార్యులు అన్నారు: 'విషయాలను మనస్సులో చింతించినా చాలు. నీ మనస్సంతా విషపూరితం అవుతుంది'.
- 'ఓ అరుణాచలా! నిన్ను నమ్ముకొని ధైర్యంగా నీ దగ్గరికి వచ్చేసాను. నన్ను కాపాడటానికి నీకు భయం ఎందుకు? ఆ భయాన్ని విడిచిపెట్టి నన్ను రక్షించు. ఈ మాయలోంచి బయటకు వచ్చే శక్తిని ప్రసాదించు' అన్నారు భగవాన్.
- ఇంట్లోవారి పట్ల attachment తగుమాత్రంగా ఉండాలి. పిల్లాడు బడినుంచి రావటం late అయితే accident అయ్యిందేమో అని భయపడతారు. Attachment ఉండొచ్చు కాని అది detached గా ఉండాలి.
- పవిత్రత, వివేకము, వైరాగ్యము- ఈ మూడూ practice చేయండి.
- నీ దేహప్రారబ్ధమే నీకు అన్నం పెడుతుంది. ప్రారబ్ధంలో అధికారం, ధనం రావలసి ఉంటేనే వస్తాయి. Elections లో ఓడినా, నెగ్గినా దానికి పూర్వజన్మలకి సంబంధం ఉంది.
- ఎక్కడైతే మనస్సు అణిగిందో అక్కడ నుంచే మౌనం వస్తుంది. ఆ మౌనం నుంచి శాంతితరంగాలు కాంతితరంగాలు వచ్చి ముంచేస్తాయి. అది తలంపుకు బుద్ధికి అతీతమైనది. It is beyond written and spoken expression.
- భగవాన్ అన్నారు: 'ఓ అరుణాచలా; నువ్వు అణిగిపొతే నేనూ అణిగిపోతాను. ఉన్నది ఒక్కటే. ఇంక మాయలో పడం. శాంతిప్రవాహంలో కొట్టుకు పోతాం'.
- బుద్ధుడి తండ్రి 'యశోధరను రప్పించమంటావా?' అని అంటే 'యశోధరను రప్పించటం ఎందుకు? నేనే వెళ్లి ఆవిడను చూస్తాను' అన్నాడు బుద్ధుడు.
- బుద్ధుడు రోజూ మధ్యానం ఒక్క పూటే భోజనం చేసేవాడు. ఒక్క పూట తినేది రెండు పూటలు తింటే వేడి చేయదు.
- పరమహంస, రమణులు పుస్తకంలోవి కావు మస్తకంలోవి బోధించారు. ప్రేమతో హృదయంలోంచి తీసిచెప్పిన అమృతవాక్కులవి. రాత్రనక పగలనక బోధించారు. They lived for us. They sacrificed for us.
- RK అన్నారు: 'శారీరిక రోగం తగ్గినా తగ్గకపోయినా రోజూ మందుబిళ్ళలు మింగడం, డాక్టర్ దగ్గరికి వెళ్ళటం మానరు. దీనికే ఇంత కష్టపడుతూంటే అనేక జన్మలనుంచి వస్తున్న వాసనలు ఒకేసారి నీ సాధనలవల్ల పోతాయా?'
- కొబ్బరి నుంచి పెంకును విడదీయలేము. కొబ్బరికాయను బాగా ఎండబెట్టి, ఎండబెట్టి అది కురిడి అయ్యాకనే రెండూ విడిపోతాయి. అలాగే దేహవాసన పోడానికి స్వప్రయత్నం, కాలపరిపక్వం, ఈశ్వరకటాక్షం కలిసిరావాలి.

- స్వార్థంతో ఉన్నప్పుడు మంచి పనులు చేద్దామన్నా చేయలేము; స్వార్థం లేనప్పుడు చెడు చేయాలనుకున్నా చేయలేము. కొంత స్వార్థం విడిచిపెట్టి చూడండి, మీ ద్వారా ఎన్నో అపూర్వమైన పనులు జరుగుతాయి.

- ధనం ఉన్నవాడు ధనవంతుడు కాదు. ఇతరులకు ఇచ్చేవాడే ధనవంతుడు. ఇనపపెట్టిలో ధనం ఉన్నంతమాత్రాన అది ధనవంతురాలా? ఇతరుల కష్టాలు పాలుపంచుకొని వారికి సహాయసహకారాలు అందించేవాడే ధనవంతుడు.

- మహేంద్రనాథ్ గురించి రామకృష్ణులు అన్నారు:'ఈయన నల్లమందుకు (తనను దర్శించడం) అలవాటు పడిపోయారు. కొంత మంది నాలుగు రోజులకు సరిపడా తినేస్తారు. ఈయన అలాకాదు. దర్శించుకోడానికి రోజూ వస్తాడు'.

- చర్చిల్ 'మీకు స్వరాజ్యం ఇవ్వనంటే ఇవ్వను' అన్నాడు. 'ఇది నిజంకాదు. వాడి అహంకారం వాడిచేత అలా మాట్లాడిస్తుంది' అని గాంధీగారు అన్నారు. అలాగే చర్చిల్ పదవి పోయింది. ఆరునెలల్లో స్వాతంత్ర్యం వచ్చింది.

- చేతులు సత్కర్మ మీద, మనస్సు ఆత్మమీద ఉండాలి.

- బడిపిల్లలు మాష్టారు వంక చూడరు, గంట వంక చూస్తారు. మన ధ్యానాలు కూడా అలాగే ఉన్నాయి. కొంతమంది ధ్యానం చేసినా వారి ధ్యాస గడియారం మీదే ఉంటుంది. అది ధ్యానమాండి? భక్తి ఉన్నవాడికి కాలం తెలీదు.

- శబ్దానికి అర్థం తెలిస్తే అది అర్థం అయినట్లు కాదు. ఆ మాట మనస్సును హృదయంలోకి తీసుకువెళ్ళాలి కదా!

- ఆత్మజ్ఞానం సంపాదిస్తాం అని ఇంట్లోపని వదిలేసి సోమరితనానికి అలవాటుపడి దారిద్ర్యంతో చనిపోయిన వారున్నారు. అందుచేత మీరు పని దొంగలు అవ్వకండి అని పరమాత్మ గీతలో అన్నాడు.

- భగవద్గీతను పరమాత్మ సమాజాన్ని విడిచి పారిపోయి చెప్పలేదు. సమాజంలో ఉండి యుద్ధం మధ్యలో చెప్పాడు.

- గౌరవం, అగౌరవం అంతా ఆయన అనుగ్రహం అనుకో. నీదంటూ ఏమీలేదు. నీవు లేవు. ఉన్నదంతా ఆయనే. చేసేది, నడిపించేది అంతా ఆయనే. మనం కేవలం బొమ్మలం.

- ఇలా జరిగిందేంటి? అలా జరిగిందేంటి? అనుకుంటారు. ఆ చెడు ఒక మంచి జరగటానికే పంపిస్తాడు. The greatest thing is to stop worrying.

- 13 వ అధ్యాయంలో పరమాత్మ అంటాడు: 'సర్వత్రా ఈశ్వరుని చూడవనుకో; శరీరం మనస్సునే చైతన్యం అనుకుంటావనుకో నిన్ను నీవు హింస పెట్టుకోకుండా ఆగగలవా?'

❖ భక్తి పేరు చెప్పి ప్రేమను, జ్ఞానాన్ని ప్రచారం చేయాలి అంతేకాని అజ్ఞానాన్ని, ద్వేషాన్ని కాదు. మీరు నేర్పేది ప్రేమనా ద్వేషాన్నా భగవంతుడు చూస్తూ ఉంటాడు. భగవంతుడు కళ్ళులేకున్నా చూడగలడు.

❖ తిన్న అన్నం పడక కడుపునొప్పి రావటానికి కొంత సమయం పడుతుంది. అలాగే చేసిన కర్మ వెంటాడడానికి కొంత సమయం పడుతుంది. వెంటనే వెంటాడదు.

❖ అప్పు చేసేటప్పుడు నవ్వుతూ చేస్తారు. తీర్చేటప్పుడు ఏడుస్తూ తీరుస్తారట. ఇది ఆంగ్లంలో ఒక సామెత. అలాగే పొరపాట్లు సంతోషంగా చేస్తారు, అనుభవించేటప్పుడు ఏడుస్తూ అనుభవిస్తారు.

❖ ఈశ్వరుడు సర్వజ్ఞుడు. పూర్తిగా భారంవేస్తే ఒడ్డున పడేస్తాడు. కాని మనం అహంకారం మీద భారంవేసి బ్రతుకుతాం. మనం అహంకారాన్ని సంతృప్తి పరచుకోటానికే బ్రతుకుతాం కాని ఈశ్వరుని సంతృప్తి పరచటానికికాదు.

❖ ఆచార్యులవారు అన్నారు: 'మొసలిని నమ్మి నదిని దాటడం ఎటువంటిదో అహంకారం కోసం బతకటం అటువంటిదే. ఎందుచేతంటే అహంకారం నిన్ను పీల్చి, పిప్పిచేసి, గుల్లచేసి వదులుతుంది'.

❖ పరమాత్మ అన్నాడు: 'అర్జునా నువ్వు పనిచేయి. పనిచేసి మరచిపో. నేను చేసాను, నేను చేసాను అనటం కాదు. నీవు చేసేది కర్మయోగం అవ్వాలి. అది నిన్ను విముక్తుడిని చేస్తుంది. అప్పుడు చావుకు పుట్టుకకు బేధం నశిస్తుంది'.

❖ కస్తూరిభాకు వ్రాసిన ఉత్తరంలో గాంధీగారు అన్నారు: 'మంచంలో ఉన్న నిన్ను చూడటానికి రాలేదని బెంగపెట్టుకోకు. జీవితానికి మరణానికి బేధంలేని స్థితి ఒకటి ఉంది. దాన్ని పొందటానికి ప్రయత్నం చెయ్యి'.

❖ భగవాన్ అన్నారు: 'మన శరీరాన్ని కట్టెలు ఎలా కాల్చి బూడిద చేస్తాయో, నేనెవడను అనే విచారణ దేహం నేను అనే భావనను కాల్చి బూడిద చేసి, శవబుద్ధిలోంచి బయటకు తీసుకువచ్చి ఆత్మబుద్ధిని ప్రసాదిస్తుంది'.

❖ మందు పేరు వినటం మంచిదే. వినకపోతే ఆ మందు కొనుక్కోవు కదా. వింటే సరిపోదు. ఆ మందు తెచ్చుకొని మింగాలి. అలాగే ఈ మాటలు వినాలి. వింటే సరిపోదు. విన్నది practice చేయాలి.

❖ 'ఇవాళ చచ్చి రేపు పుట్టేవాడి చావులన్నీ నిజమైన చావులా?' అన్నారు ఆచార్యులవారు. అహంకార మరణమే నిజమైన చావు. అదే జ్ఞానం.

❖ జీవితానికి మరణానికి బేధంలేదని నోటితో అనుకోవటం కాదు, అనుభవంలోకి తెచ్చుకోవటమే జ్ఞానం. చనిపోయిన తర్వాత కూడా జీవితం ఉంది. లేదనుకోవటం వలన దుఃఖం వస్తుంది. ఇది తెలియడం కూడా జ్ఞానంలో భాగమే.

❖ ఆనందం కోసం బజారులో వెతుక్కునేంత వరకు ఈ శవాలు వస్తా ఉంటాయి, చస్తా ఉంటాయి. ఇదే సంసారం.

❖ పరమాత్మ అన్నాడు: 'ఓ అర్జునా, గురువును ఆశ్రయించి, శాస్త్రాన్ని ఆధారంగా పెట్టుకుని జీవిస్తూ సందేహ నివృత్తి చేసుకో. అంతేకానీ అహంకారం ప్రమాణం కాదు'.

❖ జీవితంలో ఒక్క గంట స్వార్థం విడిచి ఉన్నావనుకో ఆ ఒక్క గంటలో నీ ద్వారా లోకానికి అనేక మంచి పనులు జరుగుతాయి.

❖ అంకితభావం ముఖ్యం. సర్వస్వం లెక్కలకు ఇచ్చేసి రామానుజం లెక్కల్లో మేధావి అయ్యాడు. అదే విధంగా దేనినైతే పొందాలనుకుంటున్నావో దానికోసమే జీవించు, మాట్లాడు, విను, పనిచెయ్యి.

❖ స్వార్థంతో నిండిపోయిన వాడికి కాదే జ్ఞానం. ఒకవేళ భౌతికంగా ఏ సహాయం చేయలేకపోయినా కనీసం మనస్సులో అయినా అయ్యో అనుకున్నా మనస్సుకు పుణ్యం వస్తుంది. అది పవిత్రతకు, చిత్తశుద్ధికి దారితీస్తుంది.

❖ నీ మనోదేహాలను మరచి ఒక్క పనైనా చేశావా? మనం చేసే పనులు పుష్పాలుగా మారి భగవంతుని పాదాల యందు పడాలి.

❖ నిందాస్తుతుల వలన పోయేది వచ్చేది లేదు. ఎవరైనా నిందిస్తే సంపాదించుకున్నది పోదు, పొగిడితే అధనంగా జ్ఞానం రాదు. ఎవరైనా నిందిస్తే మంచిదే. మీ బుద్ధిలో ఉన్న దోషాలు వాళ్లకు transfer పెడతారు.

❖ జీవితమంటే పారిపోవటం కాదు. జీవితాన్ని ఎదురుకోవాలంటే భగవద్గీతను ప్రమాణంగా పెట్టుకొని జీవించండి. భగవద్గీతను మీ ఇంట్లో బల్లమీద ఉంచుకొని ఆరాధించండి. మెట్లన్నీ ఎక్కకపోయినా ఒక్క మెట్టెక్కినా పైకి వెళ్ళినట్టే.

❖ మీ గురువు దగ్గరికి వెళ్లివస్తే ఆనందంగా బయటికి రావాలిగాని ఏడుస్తూ బయటికి రాకూడదు. అలా వస్తే వాడికి గురువు లక్షణం లేదని అర్థం.

❖ కొండమీద ఉన్న దీపాన్ని చూడకుండా ఇక్కడున్న పదిమంది కళ్ళు మూయవచ్చు కాని కొండ చుట్టూ ఉన్న పదిలక్షల కళ్ళు మూయగలమా? అలాగే గురువు అనుగ్రహం లో పడినవారిని ఎవరూ పాడుచేయలేరు.

❖ ఈశ్వరుడిని బుద్ధితో గ్రహించి ధ్యానం చేయటం వలన వచ్చే ఆనందాన్ని తట్టుకోలేము.

❖ మనం ఏ రూపాన్నైతే ఆరాధిస్తున్నామో ఆ రూపం మనల్ని అరూపానికి తీసుకుపోతుంది. అరూపమే మన రూపం.

- Bible లాగా గీతను ప్రచారం చేసేవాళ్ళు తక్కువ అయిపోయారు. అక్కడ గుడి కడుతున్నాం అంటే కోటి రూపాయలు ఇచ్చేవారు ఉన్నారు కాని భగవద్గీత బోధించేవాడికి కాఫీ ఇచ్చేవారు లేరు.

- భగవంతుడు మీ బాహ్యజీవితం చూడడు; అంతర్జీవితమే చూస్తాడు. అంతర్యామిగా ఉన్నాడు కదా. మీ తలంపు చూసి మార్కులు వేస్తాడు. వాడే నారాయణుడు.

- వస్తువు natural గా ఉంది. మనం unnatural గా ఉన్నాం. మాట, పని unnatural గా ఉంటుంది. Life అంతా unnatural గా ఉంటే జ్ఞానం ఎలా పొందుతారు?

- మన day to day life normal గా ఉండాలి. Maturity లోపల రావాలి. జపం, ధ్యానం మంచివే కాని day to day life లో నీ behaviour ప్రధానం.

- Divine peace కి ఇంద్రియాలతో గాని, మనస్సుతో గాని, శరీరంతో గాని, బుద్ధితో గాని సంబంధం లేదు. శరీరం తో సంబంధం లేదు కాబట్టి శరీరం లేక పోయినా ఆ peace కంటిన్యూ అయిపోతుంది.

- 'గిరిప్రదక్షిణ చేసేవారికి జ్ఞానం వస్తుందా?' అంటే భగవాన్ అన్నారు: 'రావచ్చు రాకపోవచ్చు. Physical exertion వల్ల వెంటనే ఆకలి వస్తుంది. పుణ్యం ఎప్పుడో రావచ్చు'.

- డబ్బు భోగాన్ని ఇస్తుంది కాని శాంతిని ఇవ్వలేదు. ఇంజనీర్ గారి దగ్గరికి వెళ్లి వైద్యం చేయమని అడగకూడదు. అది మన పొరపాటు.

- నీకు ఎంత excellence ఉన్నా, human touch divine touch ఉంటేకానీ రాణించలేవు.

- I am the depth of your consciousness. Learn to look within. Withdraw your mind into source. ఎంతవరకు withdraw చేయాలంటే ఈ individual soul ఆ divine source ని touch చేయాలి.

- Brain లో clarity లేకుండా చెబితే వారి మాటలు వినకండి. confusion వారి brain లో ఉంటే మనలను కూడా confuse చేసేస్తారు. path కూడా కనపడదు. clarity లేకుండా purity రాదు.

- Spiritual path లో సహనం లేకుండా వెళ్ళలేము. మిల్టన్ గుడ్డివాడు. సహనాన్ని పెంచుకోవటానికి మిల్టన్ 'స్టాండ్ and వెయిట్' అన్నాడు.

- మన శరీరానికి మూలం పాదం. మన పాదాల మీద శరీరం నిలబడుతుంది. తలంపుకు మూలం హృదయంలో ఉంది. అక్కడికి reach అయితే సరిపోతుంది.

- కొంతమంది భగవాన్ని గాండ్రించని మెత్తని పులి అంటారు. పులి మనను చంపడానికి వచ్చినప్పుడు గాండ్రిస్తుంది. కాని భగవాన్ గాండ్రించరు. Separateness ని తీసేస్తారు. separteness వల్లే birth, death వచ్చేస్తాయి.

- Brain లో analysis ఉండాలి, అనుకరణ ఉండకూడదు. imitation పనికి రాదు. మీ గోల్ oneness. మీ destination oneness. కాని అది demand చేస్తే వచ్చేది కాదు.

- ఎవరి పద్ధతి వారిదే. ఇంతవరకూ సృష్టిలో ఏ ఇద్దరూ ఒకే పద్ధతిలో మోక్షం పొందలేదు. పక్షి ఆకాశంలో ఎగురుతుంది కాని ఏ దారిన ఎగిరిందో చెప్పలేము. Realization కూడా అంతే.

- Teaching వల్ల మీకు లాభమేటిటంటే experience చేసి చెబుతున్నావా, లేకుండా చెబుతున్నావా తెలుస్తుంది.

- అన్నిటికంటే topmost speed గా వెళ్ళిపోయేది కాలం. ఏదన్నా కోరిక ఉంటే నెరవేరినా అది కాలప్రవాహంలో కొట్టుకుపోతుంది. కాల ప్రవాహంలో సామ్రాజ్యాలు కూడా కొట్టుకుపోతాయి.

- గుర్తింపులు ఎప్పుడు కోరుతున్నావు? మనకంటే వారిని భిన్నంగా చూసినప్పుడు. otherness లోంచే గుర్తింపులు కోరుతావు. otherness లోంచే మాయ ప్రారంభమౌతుంది.

- పులి నోట్లో పడ్డ మాంసపు ముక్క- దీని అర్థం ఏమిటంటే: గురువుని మనం ఎన్నుకుంటే మనం గురువుని వదిలేయచ్చు. గురువే మనని ఎన్నుకుంటే escape అయ్యే అవకాశం లేదు.

- భగవాన్ దగ్గరికి ఎవరైనా పండితులు వచ్చి నామం చేసుకోండి, యాత్రలు చేయండి, ముక్కులో గాలి చూసుకోండి అంటే భగవాన్ అనేవారు: 'వీటిమీద నాకు ఆకర్షణ కలగదు. పట్టుకునేది లేదు, విడిచిపెట్టేది లేదు. ఉన్నది ఒక్కటే'.

- మీకు భగవాన్ మార్గం అర్థం అయితే, లోపల spirit పట్టుకుంటే, journey (సాధన) లో కూడా suffering ఉండదు.

- మీరు సాధన చేస్తున్నారు; చేస్తున్నట్టు మీకు తెలియడంలేదు కాబట్టి pain రావటంలేదు. తెలిస్తే pain వస్తుంది. మీరంతా ఎర్రబట్టలు వేసుకోకుండానే జ్ఞానం పొందుతారు.

